సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 283

ఆదివారం | 3 ఆగస్టు 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ నవమి ఉ.7.52 వరకు, విశాఖ ఉ.6.00 వరకు వర్జ్యం ఉ.10.26 నుంచి 12.12 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

## ఈసీపై రాహుల్ ఆగ్రహం



6లో

- మరో 15 సీట్లు రాకపోయుంటే మోడీ ప్రధాని కాకపోయేవారు
- 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగిందని పునరుద్ఘాటన

## ఎలక్షన్లలో నేనెలా పోటీ చేయాలి?



6లో

- ఓటర్ లిస్టులో నా పేరు లేదు
- ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక వ్యాఖ్యలు!
- ఈసీ వెబ్‌సైట్‌లో పేరు కనిపించడంలేదని ఆరోపణ!
- బిహార్ వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్లు తొలగించారన్న ఆర్జేడీ నేత

## పాతాళ లోకంలో దాగినా
# వదలం

### పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేసిన ప్రధాని

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి
- మళ్లీ దాడి చేస్తే మాత్రం మీరు మిగలరు
- మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలతో సమాధానం ఇస్తాం
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ




6లో

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ తన రుద్ర రూపాన్ని ప్రదర్శించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. భారత్‌పై దాడి చేసే వారిని పాతాళంలో ఉన్నా వదిలే ప్రసక్తి లేదనే సంకేతం ఇచ్చిందని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీర్వాదంతో పహల్గాం ఉగ్రదాడిలో జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకున్నామని పేర్కొన్నారు.

## పాక్-బంగ్లా వైమానిక దళ రహస్య ఒప్పందం..?

- ఇస్లామాబాద్, ఢాకాల మధ్య సైనిక భాగస్వామ్యం వేగవంతం
- బంగ్లాదేశ్ ఎలైట్ 1 పారా కమాండో బెటాలియన్‌కు ప్రత్యేక ఆయుధాల బదిలీ
- బంగ్లా దళాలకు పాక్ సైనిక శిక్షణ ఇవ్వడానికి చర్యలు,
- అప్రమత్తమైన భారత్ అధికార గణం



6లో

## సూపర్ సిక్స్
# సూపర్ సక్సెస్

- 'అన్నదాత సుఖీభవ పథకం' నిధులు విడుదల
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ -1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు
- దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య 'అన్నదాత సుఖీభవ'- 'పీఎం కిసాన్' పథకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు నాయుడు



2లో

## అణు జలాంతర్గాములను మోహరించండి

- సైన్యానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు
- రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ వ్యాఖ్యలపై స్పందన
- రెచ్చగొట్టే లా మెద్వెదేవ్ మూర్ఖపు వ్యాఖ్యలంటూ ఆగ్రహం

## మా దగ్గర అణు జలాంతర్గాములున్నాయి
అమెరికాను హెచ్చరించిన రష్యా

## బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపు

- ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం
- సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటిస్తాం




6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## దేశం సుసంపన్నంగా ఉండాలి



- శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

వివరాలు-2లో

## బాబు, పవన్‌ల సారధ్యంలో
# అభివృద్ధిలో ఏపీ

- పోర్టు ఉన్న రాష్ట్రాలలో అభివృద్ధి వేగవంతం
- సీఎంగా దేశానికి విజన్ చూపిన నేత చంద్రబాబు
- భవిష్యత్తుపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం
- బాబు, పవన్‌లపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు
- రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



3లో

ఈ సభకు వచ్చిన అందరికీ తెలుగులో నమస్కారం చెప్పారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

## సామాజిక సమగ్రతకు
# కమ్యూనిటీ హాల్స్

- మతం, ప్రాంతం, కులాలకు అతీతంగా హాల్స్ అభివృద్ధి
- రాఘవేంద్ర ప్రసాద్ ఔదార్యంతో రూ. 4 కోట్ల నిధులు విడుదల
- కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో డా. పెమ్మసాని చంద్రశేఖర్



2లో

పొన్నూరు నియోజకవర్గంలోని మామిళ్ళపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రతో కలిసి శుక్రవారం నిర్వహించారు.

## అంతా ఇంతే!



హేపీ ఫ్రెండ్‌షిప్ డే!

## ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



- ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంలో శిక్ష ఖరారు
- బాధితురాలికి రూ.7 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం

వివరాలు-6లో

## దేశ ప్రగతికి, పురోగతికి
# ఏపీ వేదిక

- స్వర్ణచతుర్భుజి రహదారులతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టాం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్‌పేయీ ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.

వివరాలు-3లో

## రైతుల సంక్షేమానికి
# ప్రభుత్వం కృషి

- భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన మంత్రి రామానాయుడు
- స్వయంగా ట్రాక్టర్ నడిపిన మంత్రి

వేలాదిమంది రైతులతో కలిసి శనివారం భారీ ట్రాక్టర్ల ర్యాలీ ని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలుకు పెంచి అమలు చేసినందుకు రైతులు హర్ష వ్యక్తం చేస్తూ ర్యాలీ జరిపి ధన్యవాదాలు వ్యక్తం చేశారు.



2లో

## అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్



- ఎఫ్ 35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్
- కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు విముఖత
- ట్రంప్ రివెంజ్ టారిఫ్లకు ప్రతీకారంగానే ఈ చర్యలు?



# మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఆర్టీసీ రైట్.. రైట్

అమరావతి : మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఈ నెల 15 నుంచి ప్రారంభించనుండటంతో దీనికి ఏపీఎస్ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. ఎక్కువ బస్సులు అందుబాటులో ఉండేలా చూడటం, అదనపు డ్రైవర్లను సమకూర్చుకోవడం, కండక్టర్లకు శిక్షణపై అధికారులు దృష్టిపెట్టారు. సంస్థలో 11,449 బస్సులు ఉండగా, అందులో పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ కలిపి 8,548 (74 శాతం) ఉన్నాయి. పథకం అమలులో ఇవే కీలకం కానున్నాయి. సాధారణంగా ప్రతి డిపోలో కొన్ని బస్సులు స్పేర్ కింద ఉన్నప్పటికీ వాటిని కూడా ఆగస్టు 15 నుంచి ఈ బస్సులనూ రోడ్డెక్కించనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఆర్టీసీ 371 స్కూల్ బస్సులు నడుపుతోంది. ఇవి ఆయా గ్రామాలు, పట్టణాలకు సమీపంలోని గ్రామాలకు ఉదయం వెళ్లి విద్యార్థులను బడులకు తీసుకొస్తాయి. మళ్లీ సాయంత్రం బడుల నుంచి ఇళ్లకు తీసుకెళ్తాయి. మిగిలిన సమయమంతా డిపోలోనే ఉంటాయి. ఇకపై మిగిలిన సమయంలో ఈ బస్సులను కూడా ఇతర రూట్లలో నడపనున్నారు. ప్రయాణికులతో సహనంగా వ్యవహరించండి: పథకం మొదలయ్యాక తొలి మూడు నెలలు అధిక రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తారని, దీనివల్ల అన్ని బస్సుల్లో రద్దీ పెరగనుందని భావిస్తున్నారు. దీంతో డ్రైవర్లు, కండక్టర్లకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు. రద్దీ సమయంలో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసినా సహనంగా వ్యవహరించాలని పేర్కొంటున్నారు. మహిళలకు వేరుగా టికెట్లు: ఉచిత ప్రయాణం అమలు ఉన్న బస్సుల్లో మహిళలకు వేరుగా జీరో టికెట్లు ఇవ్వనున్నారు. మగవారికి సాధారణ టికెట్, మహిళలకు జీరో టికెట్లు ఇస్తారు. భర్త, భార్య ప్రయాణిస్తే భర్తకు ఛార్జీ ఉండే టికెట్, భార్యకు జీరో టికెట్ రెండూ కలిపి వేర్వేరుగా జారీ చేస్తారు. జీరో టికెట్ల జారీపై కండక్టర్లకు అవగాహన కల్పిస్తున్నారు.



# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్

● 'అన్నదాత సుఖీభవ పథకం' నిధులు విడుదల ● రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ ● 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి ● రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం ● టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు ● వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ -1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు ● రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ● దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య 'అన్నదాత సుఖీభవ'- 'పీఎం కిసాన్' పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు



దర్శి, మేజర్‌న్యూస్ : రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం దర్శి మండలంలోని వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

**రైతుల కళ్లలో ఆనందం చూశా...**

అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశారు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేదే నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంసం, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషానిస్తోంది. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్..**

పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. "అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**సూపర్ సిక్స్ అమలు సంతోషానిస్తోంది...**

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు వెళ్లాం. ప్రజలు ప్రభంజనమైన విజయాన్ని కట్టబెట్టారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలు నిలబెట్టుకోవాలని సూపర్ సిక్స్ అమలు చేస్తున్నాను. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ. 4000 పింఛను గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ. 32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్ధిదారులు రెండు నెలలు పింఛను తీసుకోక పోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకేసారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.



**15వ తేదీ నుంచి ఉచిత బస్సు..**

తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికీ ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగస్టు 15న స్త్రీ శక్తి కింద ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలోని 2 కోట్ల 60 లక్షలమంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5 కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**డ్రిప్ ఇరిగేషన్‌తో దేశంలో ఏపీ టాప్..**

వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు, రైతుల జీవితాలను బాగు చేసేందుకు ఈ ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోంది. ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి ఉన్నంతలో ప్రకృతి సేద్యం వైపు రైతులు వెళ్లాలి. ఈ ఏడాది పొలం పిలుస్తోంది కార్యక్రమం కింద 15,424 గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాం. ఈ ఏడాది బడ్జెట్‌లో మరో వెయ్యి కిసాన్ డ్రోన్లు సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా డెల్టాకు నీరిచ్చాను. రైతులు ఏ వాతావరణంలో ఏ పంట వేయాలో, నీరు ఎప్పుడు ఇస్తామో ముందే చెబుతాం. దాని ప్రకారం పంట వేయమని కోరుతున్నాను. ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా 20 మిలియన్ కేజీల పొగాకు కొనుగోళ్లు చేపట్టి రైతులు నష్టపోకుండా చూశాం. మొత్తం 4,29,521 మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోళ్లు పూర్తిచేశాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం.

**పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి...**

సబ్సిడీ విత్తనాల నుంచి గిట్టుబాటు ధర వరకు అండగా నిలిచాం. 2014-2019 మధ్య మా హయాంలోనే వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ తీసుకువచ్చాం. రూ.15,279 కోట్ల రుణ మాఫీ చేశాం. ఉచితంగా భూసార పరీక్షలు జరిపి 1.33 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు వేశాం. 6 లక్షల పంట కుంటలు తవ్వించాం. రూ.1,488 కోట్లతో4.99 లక్షల మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు అందించాం. రైతు రథం పేరుతో 23,500 ట్రాక్టర్లు సబ్సిడీపైన పంపిణీ చేశామని సీఎం తెలిపారు. రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. ముందు చూపుతో అన్ని రిజర్వా యర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికీ తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ. 68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత బీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్ధరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో జాగ్రత్త...**

రాజకీయ ముసుగు వేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. 47 ఏళ్ల రాజకీయ జీవితంలో 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాను.

గతంలో ఎన్నడూ చూడని కొత్త రాజకీయాలు చూస్తున్నాను. మన రాష్ట్రంలో ఉన్న ఒక పార్టీ ...అమరావతి ఆడబిడ్డలను వేశ్యలుగా చిత్రీకరించింది. ఆ పార్టీ అధినేత ప్రకాశం జిల్లా పొదిలి వచ్చినప్పుడు ఆడబిడ్డలు క్షమాపణ చెప్పమని కోరగా వారిపై దౌర్జన్యం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని వైసీపీ నేత నల్లపురెడ్డి పశువులా దూషించాడు. నెల్లూరులో జనం వచ్చినట్టు ఫేక్ వీడియో ప్రదర్శించాడు.

**జగన్‌ను చూసి బూతులు నేర్చుకోవాలా...**

రాజకీయ పార్టీలు ప్రజల కోసం పని చేయాలి. వారి అంతిమ లక్ష్యం అధికారమైనప్పటికీ నైతిక విలువలు, పద్ధతులు, నిబంధనలు, కట్టుబాట్లు తప్పనిసరిగా పాటించాలి. జగన్ ను చూసి రప్పా రప్పా, బూతుల పంచాంగం, గొడ్డలి వేట్లు నేర్చుకోవాలా? పేదల ప్రాణాలు, ఆస్తులు కాపాడేందుకు నేను పనిచేస్తున్నాను. నేను అభివృద్ధి చేసిన తెలంగాణ ఎలా ఉందో చూశారుగా. అంతకు మిన్నగా ఏపీని 2047 నాటికి దేశంలోనే నెంబర్ వన్ గా తయారు చేస్తానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కే. అచ్చం నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, నియోజకవర్గంలో అన్ని మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశం సుసంపన్నంగా ఉండాలి



తిరుమల, మేజర్ న్యూస్, ఆగస్టు 02 : కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ శనివారం కుటుంబ సమేతంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశం సుసంపన్నంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ముందుగా ఆలయం వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి, టీటీడీ ఈవో జె. శ్యామల రావు, జేఈవో వి. వీర్రబ్రహ్మం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి స్వాగతం పలికారు. ఆలయంలోకి చేరుకున్నాక ధ్వజస్తంభానికి మొక్కులు చెల్లించారు. అనంతరం ఆయన దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి వేద పండితులు వేద ఆశీర్వచనాలతో మంత్రి దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో కేంద్ర మంత్రికి టిటిడి ఈవో జె. శ్యామలరావు అమ్మవారి ప్రసాదాలు, వస్త్రాలను కేంద్ర మంత్రికి అందచేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ శ్రీ జి. భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, అర్చకులు శ్రీ బాబు స్వామి, ఏఈవో శ్రీ దేవరాజులు ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగానికి ఏపీ ప్రోత్సాహం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజస్థాన్,ఉదయ్ పూర్: పర్యాటక, ఆతిథ్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ ఫెయిర్ మౌంట్ ప్యాలెస్ లో ఆగస్ట్ 1-3 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈవెంట్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ( -2025) వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో పలువురు ఈవెంట్ మేనేజర్లతో వారు చర్చించారు. స్వర్ణాంధ్ర టూరిజం విజన్ 2029ను, ఏపీలో పర్యాటక వృద్ధికి గల అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల పెంచడానికి కృషి చేస్తోందని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాల ద్వారా పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని ఇన్వెస్టర్లకు చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధివిధానాలు, రాష్ట్ర వనరుల గురించి, పర్యాటకాభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్ మెంట్ భాగస్వామ్య ఆవశ్యకతను వివరించారు. ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాదని ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు వారు వివరించారు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నా ఈవెంట్ మేనేజ్ మెంట్ పరిశ్రమ భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో ప్రకృతి సౌందర్యంతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని, ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఏపీ టూరిజం అథారిటీ 21 ఈవెంట్ మేనేజ్ మెంట్ ఏజెన్సీలను 2 కేటగిరీల క్రింద ఎంప్యానెల్ మెంట్ చేసిందన్నారు. కేటగిరి ఏలో మెగా, జిల్లా స్థాయి ఈవెంట్స్, కేటగిరి బీలో జిల్లా స్థాయి ఈవెంట్స్ ఉంటాయన్నారు.110కి పైగా టూరిజం ఆపరేట్లను ఎంప్యానెల్ చేసిన విషయం వెల్లడించారు.ఈ నేపథ్యంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్, ఎగ్జిబిషన్స్(ఎంఐసీఈ), వైజాగ్ బీచ్, కాకినాడ, అమరావతిలలో మ్యూజిక్ మరియు ఎంటర్ టైన్ మెంట్ ఈవెంట్స్,లేపాక్షి, తిరుపతి, అమరావతిలో పండుగలు, ఫెయిర్స్, విజయవాడ, తిరుపతిలో స్పోర్ట్స్ ఈవెంట్స్, కూచిపూడి గ్రామం,అమరావతి, వైజాగ్ లో ఆర్ట్ అండ్ కల్చరల్ ఈవెంట్స్, దిండి, అరకు వ్యాలీ, హార్సిలీ హిల్స్ లో డెస్టినేషన్ వెడ్డింగ్స్, తిరుపతి, అమరావతిలో ఎడ్యుకేషనల్ ఈవెంట్స్ నిర్వహించి తద్వారా పర్యాటకులను ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు.

# సామాజిక సమగ్రతకు నిదర్శనంగా కమ్యూనిటీ హాల్స్

● మతం, ప్రాంతం, కులాలకు అతీతంగా హాల్స్ అభివృద్ధి ● రాఘవేంద్ర ప్రసాద్ ఔదార్యంతో రూ. 4 కోట్ల నిధులు విడుదల ● కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనలో డా. పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కమ్యూనిటీ హాల్స్ కేవలం భవనాలు కాదు, సామాజిక సమగ్రతకు, ప్రజల అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనాలు. కమ్యూనిటీ హాల్స్ కు రూ. 4 కోట్లు డొనేషన్ ను సోదంగుంట రాఘవేంద్ర ప్రసాద్ ధర్మపత్ని కళ్యాణి దానంగా అందించారని గ్రామీణాభివృద్ధి, కమ్యూని కేషన్స్ శాఖ కేంద్ర సహాయమంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గంలోని మామిళ్ళపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టుకు సూదన గుంట రాఘవేంద్ర ప్రసాద్ సతీమణి కళ్యాణి ఆర్థిక సహకారం అందించారు. గుంటూరు ప్రాంతానికి ఆ ఇరువురికి ఎలాంటి సంబంధం లేకపోయినా రూ. 4 కోట్లను కేవలం నన్ను నమ్మి అందించారనీ మంత్రి చెప్పారు. ఈ నిధులతోనే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్క కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కేటాయించామని చెప్పారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర అభ్యర్థన మేరకు మామిళ్లపల్లి గ్రామానికి ఈ కమ్యూనిటీ హాల్ మంజూరు చేసామని చెప్పారు. ఈ కమ్యూనిటీ హాల్ 2200 చదరవు అడుగుల అద్భుతమైన డిజైన్‌తో నిర్మిస్తామన్నారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఉండే గ్రామాలకు ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడించారు.. ఇది ఓ అభివృద్ధి వేదిక. పేదవాళ్లు కూడా ఫంక్షన్లు, సమావేశాలు, విద్యా కార్యక్రమాలు నిర్వహించగలిగేలా ఉంటుంది. మంచి కమ్యూనిటీ వాడకానికి ఇది ఉపయోగపడుతుంది. డిజైన్ నగర స్థాయిలో ఉంటుంది. ఒకే కాంట్రాక్టర్ ద్వారా అన్ని హాల్స్ నిర్మిస్తున్నాం ఐదు నుండి ఆరు నెలల్లో పూర్తి చేస్తాం, అని తెలిపారు. దయచేసి కులం కన్నా గుణం చూడండి. మంచివాళ్లను ఎన్నుకుంటే మంచి జరుగుతుంది. అభివృద్ధికి అడ్డం నిలబడే వారు ప్రాంతం పేరుతో, కులం పేరుతో చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటివారి వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. ఇంతకుముందు నరేంద్ర గ్రామ అభివృద్ధికి హాస్పిటల్స్, సంఘ డైరీలు నిర్మించడం ద్వారా ఆదాయం, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.ఇలాంటి నాయకులు మళ్లీ గెలవకపోతే నష్టపోయేది ప్రజలే. మేము కాదు. మేము ఓడిపోతే విశ్రాంతి తీసుకుంటాం. కానీ మీరు అవకాశాలను కోల్పోతారు,అని స్పష్టం చేశారు. వైశాల్యంలో, సంకల్పంలో, సంక్షేమంలో నాయకత్వం చూపుతున్న నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంపై డా. పెమ్మసాని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణకు 2000 పెన్షన్ ఇస్తే, చంద్రబాబు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా రూ. 4000 ఇస్తున్నారు. రూ. 10 వేల కోట్లను తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కరోజే అందించారు. నేడు మొదలయ్యే అన్నదాత సుఖీభవలో రూ. 2 వేల కోట్లు పంపిణీ అవుతాయి. ఈ మూడు పథకాలకే దాదావు రూ. 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని చెప్పారు. పింఛన్‌లు, జీతాలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కూల్ బుక్స్, బ్యాగ్స్ అన్నీ సమయానుసారంగా అందుతున్నాయి,అని వివరించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విదేశాలలో తిరిగి కంపెనీలు తెచ్చి



ఉద్యోగావకాశాలు పెంచే దిశగా పని చేస్తున్నారు. ఇది మీరు ఈసారి భవిష్యత్తును చూసి ఓటు వేయాల్సిన సమయం, అని డా. పెమ్మసాని గారు ఉదహరించారు.

# 44.75 లక్షల మంది రైతుల ఖాతాలోకి అన్నదాత సుఖీభవ నిధులు జమ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అన్నదాత సుఖీభవ నిధుల నగదు బదిలీ లో 99.98 శాతం తో 44.75 లక్షల రైతుల ఖాతాలలో జమ –చేసినట్లు ఆర్ టి జి ఎస్ వెల్లడి చేసిందని వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు శనివారం తెలిపారు. ఖచ్చితమైన రైతుల సమాచార ,డేటా ను అందించినందుకు వ్యవసాయ శాఖ ను ముఖ్యమంత్రి కార్యాలయం . అభినందించింది. అన్నదాత సుఖీభవ పథకం లో తిరస్కరణకు గురైన లబ్ధిదారులకు సరైన సమాచారం అందించి వారిలో అవగాహన కల్పించాలని క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారుల ను వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు ఆదేశించారు శనివారం విడుదల చేసిన అన్నదాత సుఖీభవ నగదు బదిలీ సర్దుబాటులో 99.98 శాతం రైతుల ఖాతాలలోకి నగదు జమ అయ్యి విజయవంతంగా బదిలీ అయ్యిందని ఢిల్లీ రావు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి – మోడల్ కోడ్ అమలులో ఉన్న ప్రాంతాలలోని సుమారు ఒక లక్ష మంది రైతులకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తాత్కారికంగా నిలిపివేశామన్నారు. సుమారు ఒక లక్ష ఖాతాలు , యన్ పి సి ఐ లో చురుకుగాలేని ,మ్యాపింగ్ కానీ సుమారు ఒక లక్ష మంది రైతుల ఖాతాలను మినహాయించి సుమారు 44.75 లక్షల ఖాతాలలోనికి డబ్బులు జమ అయ్యాయని ఆర్ టి జి ఎస్ తెలిపిందన్నారు. .అందించిన డేటా లో కేవలం 1067 ఖాతాలకు మాత్రమే నగదు బదిలీ కాలేదన్నారు. ప్రభుత్వానికి రైతుల డేటా అందించిన తరువాత 99.98 శాతం నిధులు రైతు ల ఖాతాలో బదిలీ అయ్యాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం పై జరిగిన కార్యక్రమం జయప్రదం చేసినందుకు రైతులకు ,వివిధ ప్రజాప్రతినిధులకు ,జిల్లా కలెక్టర్లు ,ఇతర అధికారులకు ఢిల్లీ రావు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ రైతుసేవ కేంద్రాలస్థాయిలో ,అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో , చురుగ్గా ఈ కార్యక్రమం జరిగిందన్నారు. నేటి నుండి (ఆగస్టు 3 ) గ్రీవెన్స్ మాడ్యులు లో తిరస్కరణ లోనైన లబ్ధిదారులు నమోదుకు అవకాశం కల్పించామన్నారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

● భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన మంత్రి రామానాయుడు ● స్వయంగా ట్రాక్టర్ నడిపిన మంత్రి




పాలకొల్లు, మేజర్ న్యూస్ : వేలాదిమంది రైతులతో కలిసి శనివారం భారీ ట్రాక్టర్ల ర్యాలీ ని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద 20వేలుకు పెంచి అమలు చేసినందుకు రైతులు హర్ష వ్యక్తం చేస్తూ ర్యాలీ జరిపి ధన్యవాదాలు వ్యక్తం చేశారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల పొడవునా సాగిన ర్యాలీలో మంత్రి రామానాయుడు స్వయంగా ట్రాక్టర్ నడిపారు. ర్యాలీలో పాలకొల్లు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వేలాది మంది రైతులు ట్రాక్టర్ల పై తరలివచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం 14వేలు కలిపి మొత్తంగా 20వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరవున మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, అచ్చం నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవసాయాన్ని గాలికి వదిలేయ డంతో రైతులు కష్టాలు అనుభవించారన్నారు. నాడు వ్యవసాయ శాఖను మూత వేసి నేడు రైతులపై జగన్ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో రైతులకు ఆక్సిజన్ లాంటి ఇన్సూరెన్స్ ను మర్చిపోయి చెల్లించలేదన్నారు. రైతులను మర్చిపోయిన జగన్కు పాలించే హక్కు లేదనే గత ఎన్నికల్లో రైతులు బుద్ధి చెప్పారన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాడు రైతులు పండించిన ధాన్యమును అమ్ముకోవాలంటే రైస్ మిల్లుల వద్ద వారం రోజులు పడుగావులు పడాల్సి వచ్చేదని, రైతుల ఇబ్బంది పడ్డారన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతోపాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు రామరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు,పి. రాంబద్ర రాజు, కడలి గోపాలరావు, పీతల శ్రీనివాస్,బోనం నాని, ఆరిమిల్లి చిన్ని, రుద్రరాజు సత్యనారాయణ రాజు, బోనం చినబాబు, తులా రామలింగేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు, ఇంటి శ్రీరాములు, , పొట్లూరి శ్రీనివాస్ పాలవలస తులసి రావు, వులఖండం వీర రాఘవులు, ఆర్డీవో దాస్ రాజు, వ్యవసాయ శాఖ మురళి కృష్ణ తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# కలుషిత ఆహార నగరంగా విశాఖ

**తనిఖీల్లో విస్తుపోయే నిజాలు..**

విశాఖపట్నం : విశాఖ కలుషిత ఆహార నగరంగా మారింది.. చిన్నపిల్లలు తినే తిండి దగ్గర నుంచి, మహిళలు, గర్భిణీలు తినే ఆహారాన్ని కల్తీ చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. వారం రోజుల నిల్వ ఉంచిన ఫుడ్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు, కుళ్ళిపోయిన మాంసపు పదార్థాలతో వంటకాలు ప్రిపేర్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారుల జాయింట్ ఆపరేషన్లో భాగంగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాల విక్రయాన్ని గుర్తించారు. నగరంలోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లో మహా దారుణాన్ని చూశారు. ఆహార భద్రత, ప్రమాణాల శాఖ దాడుల్లో అనేక అంశాలను గుర్తించారు. మూడు నుంచి ఐదు రోజులు ఫ్రిజ్లో నిల్వ ఉంచిన పదార్థాలు చూసి అధికారులు షాక్ అయ్యారు. చికెన్, మటన్, చేపలు, రొయ్యలు అన్నీ నిల్వ ఉంచినవేనని గుర్తించారు.. 42 నమూనాలు సేకరించారు.. పలు హోటల్స్ రెస్టారెంట్స్ దాబాలు లో సుమారు 150 కేజీల కుళ్ళిన చికెన్ గుర్తించారు. ప్రముఖ హోటల్స్ హైజెనిక్ ఫుడ్ పేరుతో విషపూరిత ఆహారం అందిస్తున్నాయి. వంటల్లో వాడే అల్లం వెల్లుల్లి పేస్టులు, గ్రేవీలు, కర్రీలు కలుషితంగా ఉన్నాయి. హానికారక రంగులు వినియోగిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమడుతున్నారు.. 20 బృందాలతో 40 చోట్ల తనిఖీలు చేపట్టిన అధికారులు వీటిని గుర్తించారు. 24 కేసులు నమోదు చేశారు. నేడు బేకరీ స్వీట్ షాపులపై దాడులు నిర్వహిస్తున్నారు%ొ% నిల్వ ఉంచిన బ్రెడ్లు కాలం చెల్లిన బన్స్, పిల్లలు తినే ఆహార పదార్థాలలో కాలం చెల్లిన రంగులు వినియోగాన్ని గుర్తించారు. ఐస్ క్రీమ్ లలో స్లో పాయిజన్ ఎక్కించే రసాయనాలు కలుపుతున్నట్లు తేల్చారు.. ఫుడ్ సేఫ్టీ జాయింట్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా తనిఖీలు చేసారు.



# దేశ భవిష్యత్తు నిర్ణయించే నిర్మాతలు యువతే

**● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ● వేడుకగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ 13వ స్నాతకోత్సవం ● ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లు ● ఏఐ టూల్స్‌పై విద్యార్థులు పట్టు సాధించాలి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : యువతే భారతావని నిర్మాణానికి ఆధార స్తంభాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 13వ స్నాతకోత్సవాన్ని శనివారం వర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ విజ్ఞాన్లో విద్యార్థులు ఇంజినీరింగ్తో పాటు హ్యూమానిటీస్, వ్యవసాయంతో పాటు ఏఐ, డిజైన్తో పాటు చట్టాన్ని కలిపి చదువుతున్నారు. ఇక్కడ గ్రాడ్యుయేట్లను తయారు చేయడం కాదు భవిష్యత్తు నిర్మాణ శిల్పులను తయారు చేయడమే విజ్ఞాన్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాలకు కీలక పాత్ర ఉందన్నారు. ఇవి కేవలం విద్యా కేంద్రాలు కాదని, ఇవి పరిశోధన, ఆవిష్కరణ, స్టార్టప్ప మరియు సమగ్ర అభివృద్ధికి కేంద్రాలుగా మారాయన్నారు. ఇంజినీరింగ్ వల్ల వ్యవసాయ రంగానికి డ్రోన్లు, సెన్సర్లు, డేటా ఆధారిత ఫార్మింగ్ సాధ్యమైందన్నారు. ఆరోగ్యరంగంలో డయగ్నొస్టిక్స్, డ్రగ్ డెలివరీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పాలసీ, విద్య, మానసిక శాస్త్రంలో డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతున్నాయన్నారు. ఇంజినీరింగ్ ఒక శాస్త్ర విభాగం కాదు ఇది మార్పు యొక్క భాషగా మారిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా, ఒక టెక్ నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందన్నారు. స్మార్ట్ శ్రేణి మౌలిక వసతులు, సుస్థిరత, డిజిటల్ పాలన, ప్రజా కేంద్ర సేవలతో ఆవిష్కరణ కేంద్రంగా మారుతోందన్నారు. అదే సమయంలో, 'క్వాంటం వ్యాలీ' అనే ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రపంచ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా మారాలన్న దిశగా సాగుతోందన్నారు. ఇది భారత జాతీయ క్వాంటం మిషన్ (ఎన్క్యూఎం)కి అనుగుణంగా అమలవుతుందన్నారు. అమరావతిని సిలికాన్ వ్యాలీ తరహాలో అభివృద్ధి చేసే దిశగా ఈ ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఈ కొత్త అమరావతిని నిర్మించేవారు ఎవరు? కేవలం అధికారులు కాదు, కేవలం ఇంజినీర్లు కాదు మీలాంటి విద్యార్థులు, యువతే ఆ నిర్మాణానికి ఆధార స్తంభాలని వెల్లడించారు. నేడు డిగ్రీలు అందుకుంటున్న విద్యార్థులందరూ బాధ్యతలతో నిండిన వారిగా ముందుకు వెళ్లాలన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం మీకు ఇచ్చిన విజన్, విలువలు, నీతి, సహనాన్ని ప్రపంచానికి చూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వాస్తవానికి విజయం అంటే ఏమిటి? "విజయం అనేది పదం కాదు అది ప్రయాణం. అది మన ప్రయత్నాల్లో, మన కృషిలో ఉంది. విజయం సంపదలో కాదు, ప్రజ్ఞలో ఉంది. విజయం పేరు కోసం కాదు, పరమార్థం కోసం ఉండాలి" అని తెలిపారు. ఎవరైతే తమ స్వంత లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుంటారో వారే నిజంగా విజేతలుగా నిలుస్తారన్నారు. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోకండి. ప్రతి ఒక్కరి ప్రయాణం ప్రత్యేకం. మీరు మీ గతాన్ని చూడండి మీ లక్ష్యానికి ఎంత చేరువయ్యారో చూడండి. అదే నిజమైన కొలమానమని వెల్లడించారు. అత్యున్నత విజయాలు, ఎన్నో అపజయాల నుంచే వస్తాయని, ఉదాహరణకు, అబ్రహాం లింకన్ జీవితాన్ని పరిశీలిస్తే.. రాష్ట్ర శాసనసభకు ఓడిపోయారు, హౌస్ స్పీకర్ పదవికి ఓడిపోయారు, కాంగ్రెస్ నామినేషన్ కోల్పోయారు, అమెరికా సెనేట్కు రెండు సార్లు ఓడిపోయారు. కానీ ఆయన ఆశలను వదలలేదు. ఆత్మవిశ్వాసం సాక్షిగా ఆయన అమెరికా ప్రెసిడెంట్గా ఎదిగారు తెలియజేసారు. మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలామ్ చెప్పిన మాటలు "ఫెయిల్ అంటే ఫస్ట్ అటెంప్ట్ ఇన్ లెర్నింగ్. ఎండ్ అంట్ ఎఫర్ట్ నెవర్ డైస్. నో అంటే నెక్స్ట్ ఆపర్చునిటీ" అని విద్యార్థులతో పంచుకున్నారు. విజయం అనేది ఒక గమ్యం కాదు.అది ప్రయాణం. ఆ ప్రయాణం మొదలెట్టడమే మొదటి విజయం. ప్రతిజ్ఞ, పట్టుదల, కృషి ఉంటే ప్రతి ఒక్కరూ విజేతలవ్వగలరని తెలియజేసారు.

**ముగ్గురు ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు**

13వ స్నాతకోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేసిన హైదరాబాద్లోని ఐల్యాబ్స్ గ్రూప్ ఫౌండర్ చింతలపాటి శ్రీనివాసరాజు, హైదరాబాద్లోని జెన్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ అట్లూరి, మ్యూజిక్ గురు, ఇండియన్ ప్లేబాక్ సింగర్ కంపోజర్, లిటిల్ మ్యూజిసియన్స్ అకాడమీ ఫౌండర్ డాక్టర్ కొమండూరి రామాచారిలకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసింది.

# అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నాలు

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



మంగళగిరి: అభివృద్ధికి, నాగరికతకు రహదారులు చిహ్నమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవ వల్ల దేశవ్యాప్తంగా రోజుకు 37 కి.మీ పొడవైన హైవే నిర్మాణం జరుగుతోందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని రూ.5,233 కోట్ల విలువైన జాతీయ రహదారులకు నితిన్ గడ్కరీ, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ అని అన్నారు. ఆయన హయాంలో అనేక జాతీయ రహదారులు పూర్తయ్యాయని చెప్పారు. తొలి పీపీపీ మోడల్ రోడ్డును ముంబయి-పుణె మధ్య నిర్మించినట్లు గుర్తు చేశారు."తలపెట్టిన ప్రతి ప్రాజెక్టును సమర్థంగా పూర్తి చేసిన వ్యక్తి గడ్కరీ. పోలవరానికి ఆయన ఇచ్చిన అండదండలు ఎప్పటికీ మర్చిపోలేను. గడ్కరీకి అంకితభావం, చిత్తశుద్ధి ఎక్కువ. ప్రజా చైతన్యం విషయంలోనూ చొరవ చూపే వ్యక్తి. పొలంలోనే గ్రీన్ హైడ్రోజన్ తయారు చేయాలని చెబుతుంటారు. ఆయన హయాంలోనే సాగర్ మాలా, భారత్ మాలా వచ్చాయి. ప్రపంచంలోనే మెరుగైన రోడ్ల వ్యవస్థ మనదే అవుతుంది.రాష్ట్రానికి మరో 20 పోర్టులు రాబోతున్నాయి. ఏపీలో నదులు, కాలువలు పుష్కలంగా ఉన్నాయి. ప్రపంచస్థాయి లాజిస్టిక్ హబ్లు తేవడమే మా లక్ష్యం. మన రాష్ట్రంలో డ్రై పోర్టులు మరిన్ని వస్తాయి. అమరావతిలో 189 కి.మీ ఓఆర్ఆర్ నిర్మించమని అడిగాను. విశాఖ, విజయవాడకు మెట్రో ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. బయో ఇంధనం ఉత్పత్తిలోనూ వేగంగా చర్యలు తీసుకుంటున్నాం. అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు మీదుగా బుల్లెట్ రైళ్లు కావాలి. వీటి ద్వారా 4 కోట్ల మంది ప్రయాణికులకు లబ్ధి జరుగుతుంది" అని చంద్రబాబు అన్నారు.

# బాబు, పవన్‌ల సారధ్యంలో అభివృద్ధిలో ఏపి

**● పోర్టు ఉన్న రాష్ట్రాలలో అభివృద్ధి వేగవంతం ● సీఎంగా దేశానికి విజన్ చూపిన నేత చంద్రబాబు ● భవిష్యత్తుపై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరం ● బాబు , పవన్లపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రసంశలు ● రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

అమరావతి : ఈ సభకు వచ్చిన అందరికీ తెలుగులో నమస్కారం చెప్పారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అమెరికాలో ఉన్న రోడ్ల వల్లే అమెరికా రిచ్ అయిందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు వెళ్తోందన్నారు.. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. ఎప్పటికీ ఆదర్శంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ లో షిప్పింగ్ వల్ల ఎంతో అభివృద్ధి చెందుతోంది.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఏపీని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని కేంద్ర మంత్రి వెల్లడించారు. చంద్రబాబు తను సీఎంగా దేశానికి విజన్ చూపారని.. భవిష్యత్తు పై అవగాహన ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. నాలెడ్జిని వెల్త్ గా మార్చేదే విజన్ అని.. చంద్రబాబు డెవలెప్మెంట్ విజన్ పట్ల ఆయనను అభినందించాలన్నారు.నేను షిప్పింగ్ మంత్రిగా ఉన్నప్పుడు తన వద్ద రూ. 9వేల కోట్లు బడ్జెట్ ఉంటే రూ.12 లక్షల కోట్లు పనులు చేశామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. పోర్టు ఉన్న రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని.. దీంతో బస్సు, రైలు కన్నా జలమార్గంలో చాలా ఖర్చు తగ్గుతుందన్నారు. ఇండియాలో లాజిస్టిక్ కాస్ట్ 16శాతం ఉంటే చైనాలో 8 శాతం అమెరికాలో 12 శాతం ఉందన్నారు. మనం 9 శాతం లాజిస్టిక్ కాస్టుకు వస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు.దేశం రోడ్డు నెట్వర్కు విషయంలో ఏపీలో ఎంతో వర్కు చేశామన్నారు. ఏపీలో లక్ష కోట్ల పనులు చేశాం.. రెండు నెలల్లోనే అమెరికాతో సమానంగా రోడ్లు తయారు అవుతాయన్నారు. నాగపూర్-జబల్ పూర్ మధ్య పశుగ్రాసంను బిటమిన్ గా మార్చి కిలోమీటర్ రోడ్డు వేశామని.. అది పెట్రోలియం ప్రాజెక్టుతో వేసిన రోడ్డు కంటే బెటర్ అని నిపుణులు తేల్చినట్లు వెల్లడించారు."ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. కొద్దికాలంలోనే జపాన్ను అధిగమించాం. ఒకటి, రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి. మోదీ హయాంలో మన రైతులు విద్యుత్ తయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలో రూ.లక్షల కోట్లు ఆదా అవుతాయి. భవిష్యత్లో విమానాలు కూడా రైతులు తయారు చేసే ఇంధనంతోనే నడుస్తాయి. ఇథనాల్, మిథనాల్, సీఎన్జీ, బయో డీజిల్ వినియోగం వేగంగా పెరుగుతోంది. ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతోంది. లిథియం బ్యాటరీల ఖర్చు క్రమంగా తగ్గుతోంది. వంద శాతం ఇథనాల్తో నడిచే వాహనాలు రావాలి. కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలి. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తాం. నాగ్పూర్, జబల్పూర్లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేశాం.

**చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం..**

ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుపోతోంది. మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు విజన్ గురించి ఎప్పుడూ వినేవాళ్లం. ఆయన లాంటి విజన్ ఉన్న నాయకుడు అరుదుగా ఉంటారు. ఆయన ఎప్పుడూ భవిష్యత్ గురించే ఆలోచిస్తారు. ఏటా వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో వృథాగా కలుస్తోంది. మనదేశంలో నీటి కొరత సమస్య లేదు.. నీటి నిర్వహణే పెద్ద సమస్య.



అందుకే రాష్ట్రాల మధ్య వివాదాలు వస్తున్నాయి. మనదేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం. అది 22 శాతానికి పెరగాలనేది మా లక్ష్యం" అని గడ్కరీ అన్నారు."నాయకత్వం, ప్రభుత్వం మంచిగా ఉంటే అభివృద్ధి సాధ్యం అవుతోంది. పోలవరానికి హెలికాప్టర్ లో వెళ్లినప్పుడు ఎంతో నీరు సముద్రంలో కలిసిపోతుంది అని చూశాం. అమెరికా సాటిలైట్ తో ఏఐ వాడి మా గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాం. దేశ ఆర్థికవృద్ధిలో 22శాతం వ్యవసాయం నుంచి వస్తోంది. రోడ్లు బాగా వేయాలనే బాధ్యత ప్రధాని నాకు ఇచ్చారు.. నేను ఇంజినీర్ని కాదు. గోదావరి నుంచి కావేరి వరకూ నీటిని ఉపయోగించుకోవచ్చు. ఈ దేశంలో పుష్కలంగా నీరు ఉంది.. నీటి వినియోగం సరిగా లేదు. నా వద్ద ఏపీకి సంబంధించి అతిపెద్ద లిస్టు ఉంది.. వెబ్ సైట్లో వాటి వివరాలు(రోడ్లు ప్రాజెక్టు గురించి) ఉంచుతాం. ఏపీలో కూడా యాక్సిడెంట్ల సంఖ్య ఎక్కువే. యాక్సిడెంట్ విషయంలో చాలా ముందు ఉంది. ప్రతి జిల్లాలో వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నా." అని నితిన్ గడ్కరి వ్యాఖ్యానించారు.

# శాస్త్రోక్తంగా తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం ధ్వజస్తంభ జీర్ణోద్ధరణ



తిరుపతి : అన్నమయ్య జిల్లా తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా ధ్వజస్వంభ జీర్ణోద్ధరణ చేపట్టారు. శుక్రవారం వేకువ జామున స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి, నివేదన, బలిహరణ, తోరణ ధ్వజ కుంభ ఆరాధనము, మూలవర్లకు అభిషేకం, అలంకరణ, హోమం నిర్వహించారు.అనంతరం ప్రాణ ప్రతిష్టాహవనము, మహా పూర్ణాహుతి, నివేదన, ధ్వజస్తంభ నిర్మూలన, బింబ, అగ్ని కుండ ప్రదక్షణ, ధ్వజస్తంభ ఉద్వాసనలు, మహా నివేదన, గర్భగుడిలోకి ప్రవేశం, ధ్వజస్తంభం జీర్ణోద్ధరణ, ఆచార్య మర్యాద, తీర్థప్రసాద గోష్టి చేపట్టారు.టిటిడి ఆగమ సలహాదారులు శ్రీమాన్ కాండూరి శ్రీనివాసాచార్య స్వామి ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమోక్తంగా ధ్వజస్తంభ జీర్ణోద్ధరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంకణ భట్టర్ శ్రీ కె. ధనుష్ భట్టర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మీ, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దేశ ప్రగతికి, పురోగతికి ఏపీ వేదిక

**● స్వర్ణచతుర్భుజి రహదారులతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు ● ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టాం ● ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి: ఒక దేశ ప్రగతికి చిహ్నాలు రోడ్లు, రవాణా మార్గాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆనాడు వాజ్పేయి ముందుచూపుతో స్వర్ణచతుర్భుజి రహదారులు తెచ్చారని.. ఆయన వేసిన రోడ్ల వల్లే దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రూ.5 వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థా పనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు.పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "ఇవాళ ఏపీలో రూ.5వేల కోట్లతో 29 హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకున్నాం. ఎన్డీయే వచ్చాక దేశంలో కీలకమైన ప్రాజెక్టులు చేపట్టింది. ఇవాళ హైవేల నిర్మాణ వేగం మూడురెట్లు పెరిగింది. అడవితల్లి బాట పేరుతో గిరిజన ప్రాంతాల్లోనూ రోడ్లను నిర్మిస్తున్నారు. 78 ఏళ్లుగా రోడ్లు లేని గిరిజన ప్రాంతాలకు ఇప్పుడు రోడ్లు వేస్తున్నారు. డోలీ మోతలు లేకుండా చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుంబిగించాయి. మెరుగైన రోడ్లపైనే రాష్ట్ర ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. కూల్చితవేల ప్రభుత్వం, రోడ్లు వేయని ప్రభుత్వాన్ని చూశాం. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం బలంగా ఉండాలి" అని అన్నారు."కూల్చివేతలతో గత ప్రభుత్వం మొదలైతే.. ప్రతీ గ్రామంలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చి కొత్త రహదారులు నిర్మిస్తోంది. కూటమి ఐక్యతను దెబ్బతీసే కుట్రలన్నింటినీ ఐక్యతతో ఛేదిద్దాం. కూటమి నాయకుల మధ్య చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా.. పరిష్కరించుకుని కలసికట్టుగా ముందుకు సాగుదాం. అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. ఇవాళ దేశ ప్రగతికి, పురోగతికి సంబంధించిన కార్యక్రమానికి ఏపీ వేదికైంది. సుస్థిర ఆర్థికాభివృద్ధితో దేశం ముందుకెళ్తోంది. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు ప్రధాన ఆయుధం మౌలిక వసతుల కల్పన. హైవే మాన్ ఆఫ్ ఇండియాగా గడ్కరీ జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ.. ఈ ముగ్గురి విజన్తో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయి" అని పవన్ అన్నారు.

# రాజధాని అమరావతిలో బాలయ్య పర్యటన

**● అమరావతిలో బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి ముహూర్తం ఖరారు ● 13న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన ● అమరావతిలో హాస్పిటల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన బాలకృష్ణ**



అమరావతి: ఏపీ రాజధాని అమరావతిలో బసవతారకం ఆస్పత్రి నిర్మాణానికి ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆహాస్పిటల్ నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు నటుడు బాలకృష్ణ తెలిపారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం.. అనంతవరంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమాకి ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. మహిళా సాధికారతపై బలమైన సందేశం ఇచ్చే చిత్రంగా భగవంత్ కేసరి నిలిచిందని పేర్కొన్నారు. "సినిమాలు అయినా, ఆస్పత్రులు అయినా.. ప్రజల్లో చైతన్యం కలిగించడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు.బసవతారకం ఆస్పత్రి దేశస్థాయిలో గుర్తింపు పొందింది బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి దేశంలోనే టాప్ 3,4 హాస్పిటళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. అక్కడ అవలంబించే చికిత్సా విధానాలు ఇప్పుడు జాతీయస్థాయిలో అనుసరించబడుతున్నాయి. అమరావతిలో కూడా అదే స్థాయిలో ఆస్పత్రిని నిర్మించబోతున్నాం. వీలైనంత త్వరగా అమరావతిలో నిర్మాణం ప్రారంభిస్తాంఅని బాలకృష్ణ తెలిపారు.

# దేశంలో కోట్లాదిమంది రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పిస్తున్న పీఎం కిసాన్ పథకం

**● కేంద్ర కమ్యూని కేషన్, గ్రామీణాభి వృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని వెల్లడి ● ఆచార్య రంగా యూనివర్సిటీలో పిఎం కిసాన్ సమ్మన్ కార్యక్రమం నిర్వహణ ● రైతుల సంక్షేమంలో డ్రోన్లు కీలకంగా మారనున్నాయి**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందని , వ్యవసాయం లాభదాయకంగా మారేందుకు ఇది ఒక కీలక పథకమని కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు. శనివారం తాడికొండ మండలం లాం లోని ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన " అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి ,కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ , ఏ టీ ఏ ఆర్ ఐ డైరెక్టర్ డా. షేక్ ఎన్ మీరా, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ , ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు , అంగ్రూ వైస్ ఛాన్సలర్ డా. శారద జయలక్ష్మి, ఎస్ యుయు వి వైస్ ఛాన్సలర్ డా. జె.వి. రమణ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.. అనంతరం జరిగిన కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. పీఎం కిసాన్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఆర్థిక స్థిరత్వం లభిస్తుందన్నారు. వ్యవసాయం లాభదాయకంగా మారేందుకు ఇది ఒక కీలక పథకమని , ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందే దిశగా ఇది ముందడుగు అని పేర్కొన్నారు. రైతులకు నూతన పథకాలపై అవగాహన కల్పించేందుకు , కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ స్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో కృషి విజ్ఞాన కేంద్రం పాత్ర ఎంతో కీలకమైందని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ లో వరి, ప్రత్తి, వేరుశనగ, మిరప, పచ్చిశనగ వంటి పలు పంటలు పండిస్తున్నారని , ఆయా పంటల సాగుకు పెట్టుబడికి రూ. 35, వేల నుంచి రూ.50 వేల వరకు రైతులకు ఖర్చు అవుతుందన్నారు. ఆ పెట్టుబడిలో రూ. 20 వేలను రైతులకు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు.. పలు రాష్ట్రాల్లో కేవీకేలను రైతులు చక్కగా ఉపయోగించుకుంటున్నారన్నారు. ఆచార్య రంగ యూనివర్సిటీ చూడ చక్కగా హైటెక్ హంగులతో రూపుదిద్దుకుందని, నేడు ఉద్యానవన పంటలు, మిరప వంటి పలు పంటలు మార్కెట్ డిమాండ్ ఎక్కువగా వుందన్నారు. ఇవాళ పంట సాగుకు బయో ఫెస్టిసైడ్స్ ను ఎక్కువగా వాడుతున్నారని , అయితే కొన్ని కల్తీ కంపెనీల కారణంగా ఆ ఫెస్టిసైడ్స్ ద్వారా క్యాన్సర్ కారకాలు ఎక్కువగా పెరుగుతున్నాయన్నారు. గడిచిన సంవత్సర కాలంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వ్యవసాయానికి అవసరమయ్యే వాటర్ మేనేజ్మెంట్ ను నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. ఆయా ప్రభుత్వ సంక్షేమాలను అందిపుచ్చుకుంటే పంట ఉత్పత్తి పెరిగే అవకాశం పుష్కలంగా వుంటుందన్నారు. అధికారికంగా ధ్రువీకరించిన విత్తనాలను రైతులు ఉపయోగిస్తే సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ సకారంతో నేడు డ్రోన్లు ఎక్కువగా అందుబాటులోకి వచ్చాయని , ఆయా డ్రోన్ ల సహకారంతో కూడా పంట ఉత్పత్తి పెంచుకునే అవకాశం చాలా ఉందన్నారు. లేబర్ షార్టేజ్ ఎక్కువగా ఉన్న క్రమంలో సాంకేతిక విధానంతో వ్యవసాయాన్ని, ఉత్పత్తిని పొందించుకునే దిశగా రైతులు ప్రయత్నించాలన్నారు. నేను నార్త్ ఇండియాలో పర్యటిస్తున్న చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా చత్తీస్ ఘడ్ లాంటి ప్రాంతాల్లో కూడా 50 శాతం సబ్సిడీ వస్తున్న సోలార్ పంపులను రైతులు ఎక్కువగా వాడుతున్నారని , మన దగ్గర కూడా అలాంటి ప్రయత్నం జరగాలన్నారు. పండించిన పంట భద్రతకు కూడా ప్రభుత్వ పథకాల ద్వారా కూడా పుష్కలమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎఫ్ పి ఓ ల ద్వారా కోల్డ్ స్టోరేజ్ ల నిర్మాణం చేపడితే రైతులకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. కౌలు రైతుల ఎక్కువగా వున్న క్రమంలో కౌలు రైతులకు ఉపయోగపడేలా , సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో కలిసి పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి నేపథ్యంలో





రైతులకు సహకరిస్తూ, ఆర్థిక భరోసాను అందిస్తున్న ప్రధాన మంత్రి మోదీ చొరవను ప్రతి ఒక్కరూ అభినందించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు సరి సమానంగా బాగున్నప్పుడే సమాజం బాగుంటుందన్నారు. రైతులు తమ వద్దకు వస్తేనే అవగాహన కల్పిస్తామనే విధంగా కాకుండా రైతుల దగ్గరికే అధికారులు వెళ్లి వారికి సాధికారతపై అవగాహన కల్పించాలి.

ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ - "రైతుల శ్రమకు గౌరవం ఇచ్చే విధంగా, ప్రతి రైతు కుటుంబానికి కేంద్రం అండగా నిలుస్తోందని , పీఎం కిసాన్ పథకం రైతుకు నేరుగా మద్దతుగా వుంటుందన్నారు . కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. యుగంధర్ కుమార్ మాట్లాడుతూ "ఈ విధమైన కార్యక్రమాల ద్వారా రైతులకు శాస్త్రీయ సమాచారం , ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరిగి వ్యవసాయం పటిష్టమవుతోంది" అని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులకు పీఎం కిసాన్ పథకం ప్రాముఖ్యత, నగదు బదిలీ విధానం, రైతుల ఆర్థిక స్థిరతపై ప్రభావం వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించబడింది.కార్యక్రమం అనంతరం ప్రత్తిపాడునియోజకవర్గంలోని 30,354 మంది రైతులకు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పెట్టుబడి సాయం క్రింద రూ.20,14,74,000/- ల చెక్కును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు , ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర , కేవీకే సిబ్బంది, రైతులు, మహిళా రైతులు, యువత , యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవతో రైతులలో ఆనందం

**● ఈ పథకంతో ప్రతి సెంటు భూమి సాగులోకి ● జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు**



శ్రీకాకుళం, : పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం అమలుతో రైతులలో ఆనందం వెల్లి విరుస్తోందని ఎం ఎస్ ఎం ఈ, ఎన్నారై, సెర్ఫ్ శాఖ మాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం లావేరు మండలం బొడ్డపాడు గ్రామంలో పిఎసిఎస్ గోడౌన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులు బాగుపడాలని, రైతే రాజు కావాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలు కలిపి 20వేల రూపాయలను రైతుకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మొదటి విడతగా శ్రీకాకుళం జిల్లాలో రెండు లక్షల 79 వేల ఒక వందమంది రైతులకు 186 కోట్ల 13 లక్షల 2000 రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. పది సెంట్లు పైబడి భూమి ఉన్న ప్రతి రైతుకు పీఎం కిసాన్- అన్న దాత సుఖీభవ పథకం కింద లభించే కొట్టడం జరుగుతుందన్నారు.ఈ పథకం వర్తించని వారు రేపటినుండి సంబంధిత సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా రైతులందరూ పీఎం ఫసల్ బీమా యోజన పథకం క్రింద నామమాత్రపు రుసుమ చెల్లించి బీమా సౌకర్యం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మద్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ (ట్రైనీ) డి పృధ్వీరాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుజాత, నాలుగు మండలాల ఎంపీపీలు, ఎంపీడీవోలు, తాసిల్దార్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**● మొదటి రోజే సీఎం స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ ● తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపేందుకు టీటీడీ ఏర్పాట్లు**



తిరుమల : శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ సీవీ అండ్ ఎస్వో శ్రీ మురళీకృష్ణ విజిలెన్స్, ఫైర్, ఎస్పీఎఫ్ అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు సీఎం చంద్రబాబు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించనున్నారు. దీంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అంతేకాదు బ్రహ్మోత్సవాల సందర్భంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తిరుమలలోని ప్రతి ప్రాంతంపై నిఘా ఉంచుతూ టెక్నాలజీని వినియోగించి భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.బ్రహ్మోత్సవాల్లో ముఖ్య రోజులైన పెద్దశేష వాహనం, గరుడ వాహనం, రథోత్సవం, చక్రస్నానం రోజుల్లో భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాహన సేవలను తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్యాలరీలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను ప్రణాళికాబద్ధంగా రూపొందించాలని చెప్పారు. బ్రహ్మోత్సవ రోజుల్లో వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ లు ఏర్పాటు చేయాలని సంబంధిత విజిలెన్స్, సెక్యూరిటీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో టీటీడీ వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సూర్య
సంపాదకీయం
విజయవాడ
ఆదివారం
3 ఆగస్ట్ 2025
4
editpage@suryaa.com

# భారత్ డెడ్ ఎకానమీ కాదు,యంగ్ ఎకనామీ!

ప్రపంచంలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన, వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం భారత్. ఇటీవలి సంవత్సరాల్లో భారత్ ఆర్థిక రంగంలో, సాంకేతిక రంగంలో, విదేశీ పెట్టుబడుల పరంగా, యువశక్తి వినియోగంలో అద్భుతమైన పురోగతిని సాధించింది. కానీ ఈ నేపథ్యంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక వ్యాఖ్య తీవ్ర చర్చకు దారి తీసింది. ఆయన భారత్ను "డెడ్ ఎకానమీ" (మరణించిన ఆర్థికవ్యవస్థ)గా పేర్కొనడం వివాదాస్పద అంశమైంది. వాస్తవానికి, గణాంకాలు చెబుతున్న వాస్తవాలు వేరేలా ఉన్నాయి. భారత్ వృద్ధిరేటు 6.5%గా ఉండగా, అమెరికా వృద్ధిరేటు కేవలం 1.9%కి పరిమితమవుతోంది. అమెరికా ప్రభుత్వ అప్పు వారి జిడిపి కంటే ఎక్కువగా అంటే 124%కి పెరిగిన సమయంలో, భారతదేశ అప్పు కేవలం 57.2% మాత్రమే ఉంది. ఇవి మాటలు కాదుబీ వాస్తవాలు.

అమెరికాలో ప్రజల సగటు వయస్సు 38 సంవత్సరాలు దాటి పోతున్న సమయంలో, భారతదేశ యువత సగటు వయస్సు 28 సంవత్సరాల పరిధిలో ఉంది. ఇది "డెమోగ్రాఫిక్ డివిడెండ్"కు నిదర్శనం. ప్రపంచ దేశాలు భారత శ్రమ సామర్థ్యంపై ఆశలువేస్తున్న వేళ, ట్రంప్ వ్యాఖ్యలు అసత్యంతో నిండి ఉన్నవని స్పష్టమవుతోంది.

ప్రపంచ దేశాల మధ్య ప్రస్తుతం ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న దేశాలలో భారత్ ప్రథమ స్థానంలో నిలుస్తోంది. ఇది మామూలు మాట కాదు %-% గణాంకాల ద్వారా ధృవీకరించబడిన వాస్తవం. 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి భారత దేశ వృద్ధి రేటు ఆరున్నర శాతంగా అంచనా వేయబడింది. ఇది అభివృద్ధి చెందిన అనేక దేశాల కంటే ఎక్కువ. ఉదాహరణకు, అమెరికా వృద్ధిరేటు కేవలం ఒకటిన్నర శాతం వద్దే నిలిచిపోయింది. ఈ తేడా ద్వారానే ఎవరి ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందో స్పష్టంగా తెలుస్తుంది.

భారత ప్రభుత్వం దేశ నిర్మాణంపై దృష్టి పెట్టి అనేక రంగాలలో అభివృద్ధి పనులను వేగంగా జరిపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, ఆవాస ప్రణాళికలు, బలమైన విద్యుత్ పంపిణీ వ్యవస్థలు నిర్మించబడుతున్నాయి. "భారతదేశంలో తయారీ", "నూతన వ్యాపార ప్రోత్సాహక పథకాలు", "వేగవంతమైన రవాణా మౌలిక సదు-పాయాలు", "గ్రామీణ భారత అభివృద్ధి" వంటి పథకాలు దేశాన్ని కొత్త దిశగా తీసుకెళ్తున్నాయి.

మన దేశంలో విద్య, ఆరోగ్య, సమాచారం, శ్రామిక రంగం, వైద్య పరంగా మెరుగుదల, అనేక పరిశ్రమల అభివృద్ధి వంటివి అంతర్గతంగా దేశాన్ని బలంగా మార్చాయి. ముఖ్యంగా, డిజిటల్ సేవల విస్తరణ ప్రపంచంలోని అనేక దేశాలను ఆకట్టుకునే స్థాయిలో ఉంది. మన దేశంలో రూపాం పద్ధతిలో దాదాపు ప్రతీ వస్తువు కొనుగోలు సులభతరమైంది. ఇది ఆధునిక భారతాన్ని గర్వించదగిన స్థాయికి తీసుకొచ్చింది.అంతేకాదు, మనదేశం ఉద్యోగాల, నూతన వ్యాపార అవకాశాల, సాంకేతిక పరిజ్ఞానం, గ్రామీణ అభివృద్ధి, చిన్న పరిశ్రమల శ్రేణి, హరిత శక్తి వినియోగం వంటి అనేక విభాగాలలో అద్భుత పురోగతిని సాధించింది. ఈ పురోగతి ఆర్థిక స్థిరత్వానికి ప్రతిబింబం.

అమెరికా ప్రపంచంలో ఎంతో బలంగా ఉన్న దేశంగా భావించబడుతోంది. కానీ ఇప్పుడు అక్కడ పరిస్థితి అలాగే లేదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా పతనమవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అక్కడి ప్రభుత్వ అప్పు చాలా ఎక్కువగా పెరిగింది. అంటే వాళ్ళ సంపాదనను మించిన అప్పు చేశారు. 2024 చివరి మూడు నెలల్లో, అమెరికా ప్రభుత్వ అప్పు మొత్తం వారి జాతీయ ఆదాయంలో నూట నలభై నాలుగు శాతం అయ్యింది. ఇది చాలా ప్రమాదకరమైన స్థితి. ఈ స్థాయిలో అప్పు ఉండటం దేశానికి మంచిది కాదు.

అమెరికాలో చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా పెద్ద పెద్ద కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇది అక్కడి ప్రజల జీవనానికి పెద్ద దెబ్బ. ఉద్యోగం లేనివాళ్లకు ఆదాయం ఉండదు. దీంతో వారు ఖర్చులు తగ్గిస్తారు. దాంతో వారి దేశంలో అమ్మకాలు తగ్గుతాయి. ఇది ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనంగా చేస్తుంది.ఇక అమెరికాలో కొన్ని పెద్ద బ్యాంకులు మూసివేయబడ్డాయి. ప్రజలు తమ డబ్బు బ్యాంకుల్లో పెట్టడానికి భయపడుతున్నారు. ఇది ఆ దేశ ఆర్థిక స్థిరతపై విశ్వాసం తగ్గినట్టే. ప్రభుత్వం కూడా బ్యాంకులను కాపాడేందుకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తోంది.

మరో ముఖ్యమైన సమస్య ధరలు పెరగడం. ఇంధనం, గృహవసతి, తినే పదార్థాలు అన్నీ రోజురోజుకీ ఖరీదవుతున్నాయి. ఈ ధరల పెరుగుదల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కూడా ప్రజల మీద భారం పెడుతున్నాయి. ఫలితంగా ప్రజలు ఆర్థికంగా కష్టపడుతున్నారు.

ఇక అక్కడి ప్రభుత్వం చాలా డబ్బు యుద్ధ సామగ్రిపై ఖర్చు చేస్తోంది. ఆయుధాలు తయారు చేయడం, ఇతర దేశాలకు అమ్మడం మీదే ఎక్కువ ఆదాయం ఉంటుంది. కానీ ఇది శాశ్వతంగా ఉండే విధానం కాదు. అసలైన బలం దేశంలోని ప్రజలు, ఉద్యోగాలు, పరిశ్రమలు, వ్యవసాయం మీద ఆధారపడాలి. అక్కడ ఇవన్నీ క్షీణించిపోతున్నాయి.ఈ విషయాలన్నింటిని గమనిస్తే, అమెరికా నిజంగా మునుకుపోతున్న పడవ లాంటిది. అలాంటి దేశం భారత్ను "డెడ్ ఎకానమీ" అంటుండటం ఎంత హాస్యాస్పదమో ఒక్కసారి ఆలోచిస్తే అర్థమవుతుంది!

భారతదేశం ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ యువజన శక్తిని కలిగిన దేశం. మన దేశ జనాభాలో 60 శాతానికి పైగా ప్రజలు 28 సంవత్సరాల లోపు వయస్సులో ఉన్నారు. అంటే, వారు పనిచేసే వయస్సులో ఉన్నవారు. ఇది దేశానికి చాలా గొప్ప ఆస్తి.ఇంకా చెప్పాలంటే, మన యువత పనిచేసే శక్తి, నేర్చుకునే ఆసక్తి, కొత్తగా ఆలోచించే తత్వం దేశ అభివృద్ధికి అద్భుతంగా ఉపయోగపడుతోంది. ఈ రోజుల్లో మన యువత ప్రపంచ దేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారు, పరిశోధనలు చేస్తున్నారు, వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. ఇదే దేశ భవిష్యత్తుకు బలంగా నిలుస్తుంది.అమెరికాలో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ సగటు వయస్సు 38 సంవత్సరాలు దాటిపోయింది. అంటే, అక్కడ యువత కంటే వృద్ధుల సంఖ్య ఎక్కువ. వయసు పెరిగిన కొద్దీ ఆరోగ్య సమస్యలు, పనిచేయగల సామర్థ్యం తగ్గిపోతుంది. దాంతో ఆ దేశంలో పని చేసే జనాభా తగ్గిపోతోంది. ఇది ఆర్థికంగా పెద్ద సమస్య.అంతే కాదు, అక్కడి యువతలో ఎక్కువ మంది మానసిక ఒత్తిడితో, అనారోగ్యంతో బాధపడుతున్నారు. డ్రగ్స్, అల్కహోల్, ఒంటరితనంతో వారి సామాజిక స్థితి క్షీణిస్తోంది. ఇవన్నీ కలిపి చూసినప్పుడు, అమెరికాకు ఉన్న సవాళ్లు చాలా తీవ్రమైనవని అర్థమవుతుంది.

ట్రంప్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలతో ఏ మాత్రం సరిపోలవు. భారతదేశం మేల్కొంటున్న శక్తి, ప్రపంచాన్ని ఆకర్షిస్తున్న ఆర్థిక వ్యవస్థ. విదేశీ పెట్టుబడులు, యువత శక్తి, ఆవిష్కరణల శక్తి, వ్యవసాయ అభివృద్ధి, సేవల విస్తరణ అన్నీ కలిసి మన దేశాన్ని నిత్యం ముందుకు తీసుకెళ్తున్నాయి.అదే సమయంలో అమెరికా మాత్రం అప్పుల భారంతో, వృద్ధ జనం పెరిగిపోవడం, ఉద్యోగాల లోపం, బ్యాంకుల మూసివేతలు, ప్రజలపై పెరుగుతున్న భారం, ఆయుధాలపై ఆధారపడే ఆదాయం వంటి సమస్యలతో నెమ్మదిగా క్షీణిస్తోంది. అలా చూస్తే అసలు మునిగిపోతున్న ఆర్థిక వ్యవస్థ ఎవరిదో వాస్తవం చెప్పకనే చెప్పుతుంది.

భారతదేశం ఒక జీవంతో ఉన్న శక్తివంతమైన దేశం. ఇది డెడ్ ఎకానమీ కాదుబీ ఇది ప్రపంచాన్ని ముందుకు నడిపించే యంగ్ ఎకానమీ. ట్రంప్ వంటి నేతలు వాస్తవాలు అర్థం చేసుకోక పోవచ్చు. కానీ ప్రపంచం మాత్రం భారత పట్ల గౌరవంగా చూస్తోంది.



# ఏడు అవార్డులతో అదరగొట్టిన తెలుగు సినిమా!

■ కమర్షియల్ సక్సెస్ మాత్రమే కాదు సామాజిక బాధ్యతలు పెంచేలా చిత్రాలు
■ ప్రాంతీయ సినిమాలకే కాకుండా పాన్ ఇండియా సినిమా సంస్కృతికి ఉదాహరణలు
■ మహిళా సాధికారత ఆధారిత స్ఫూర్తిదాయక అలరించిన భగవంత్ కేసరి కథనం
■ భారతీయ మాథాలజీకి ఆధునిక టెక్నాలజీని జతచేసి ఆవిష్కరించిన హను-మాన్ కథనం
■ తెలుగు జానపదాలతో పల్లె అందాల పట్టుని బిగించి చూపిన బలగం

తేజస్వి
హైదరాబాద్

2025 జాతీయ చలనచిత్ర పురస్కారాల వేదికపై తెలుగు సినిమా ఉజ్వలంగా వికసించింది. ఈ ఏడాది వివిధ విభాగాలలో ఏకంగా ఏడు జాతీయ పురస్కారాలు గెలుచుకున్న తెలుగు చిత్ర పరిశ్రమ, దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. కమర్షియల్ సక్సెస్ మాత్రమే కాదు, సాంఘిక సందేశాలు, భావోద్వేగం, సాంకేతిక నైపుణ్యాల్లోనూ తెలుగు సినిమాలు తమ సత్తా చాటాయి.

**ఈ ఏడాది గెలిచిన ముఖ్యమైన తెలుగు చిత్రాలు:**
నేలకొండ భగవంత్ కేసరి, హనుమాన్(రెండు విభాగాల్లో) , బలగం, గాంధీ తాతచెట్టు, బేబీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఈ ఏడాది తెలుగు సినిమా "భగవంత్ కేసరి" ప్రత్యేక గుర్తింపు పొందింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా, ఉత్తమ సామాజిక అంశాలపై ఆధారిత వాణిజ్య చిత్రంగా ఎంపికై జాతీయ స్థాయిలో పురస్కారాన్ని సాధించింది. ఇది కేవలం యాక్షన్ చిత్రం మాత్రమే కాకుండా, గాఢమైన భావోద్వేగాలు, మహిళా సాధికారతపై ఆధారిత స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రేక్షకులను అలరించింది.

ఈ చిత్రంలో శ్రీలీల పోషించిన పాత్ర యువతిలో ధైర్యాన్ని, లక్ష్యసాధనలో అడ్డంకులను ఎలా అధిగమించాలో చూపింది. బాలకృష్ణ పాత్రలోని భావాలు, భయాన్ని తొలగించే మానసిక దృఢత్వం ఈ సినిమాకు హృద్యతను చేకూర్చాయి.ఈ సినిమా విజయం తెలుగు సినిమా సామాజిక బాధ్యతను, కమర్షియల్ చిత్రాల ద్వారా కూడా మార్పు తీసుకురాగలగదన్న సత్యాన్ని నొక్కిచెబుతుంది. జాతీయ స్థాయిలో ఈ సినిమాకు దక్కిన గుర్తింపు, ప్రాంతీయ సినిమాలకే కాకుండా పాన్ ఇండియా సినిమా సంస్కృతికి ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుంది. "భగవంత్ కేసరి" తెలుగు సినిమా పరాకాష్టకు ప్రతిరూపంగా నిలిచి, ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయే ఒక గర్వకారణమైన చిత్రం అయింది. "భగవంత్ కేసరి" చిత్రంలో నందమూరి బాలకృష్ణ పోషించిన పాత్ర తెలుగు సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఆయన గతంలో ఎన్నో యాక్షన్ రోల్స్ చేశారు కానీ ఈ సినిమాలో ఆయన పాత్రకు ఉన్న ఎమోషనల్ డెప్త్, మానవీయ విలువలు, సంఘ సంబంధిత అంశాలపై ఉన్న అవగాహన ఆయన నటనను మరో స్థాయికి తీసుకెళ్లింది.శ్రీలీల పాత్రతో ఉన్న ఎమోషనల్ బాండింగ్, మెంటార్గా ఆమెను ప్రోత్సహించే విధానం, సెంటిమెంట్ సన్నివేశాల్లో చూపిన సహజత్వం బాలకృష్ణ నటనకు కొత్త పరిమాణాలను తెచ్చాయి. యాక్షన్కు మించి, ఒక తండ్రిగా, ఒక గైడుగా, ఒక మార్గదర్శిగా ఆయన పాత్ర నిలిచింది.

ఈ సినిమాతో నందమూరి బాలకృష్ణ తన కెరీర్లో మరొక శిఖరాన్ని అధిరోహించారు. "భగవంత్ కేసరి" పాత్ర ద్వారా ఆయన తెలుగు సినీ ప్రేక్షకులకు ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వాన్ని అందించారు. కమర్షియల్ సినిమా అయినా, అందులో సామాజిక స్పష్టత, భావోద్వేగ గాఢత, పాత్ర బలంతో బాలకృష్ణ లోని నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది.

**హనుమాన్:** 2025 జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమా "హనుమాన్" రెండు విభాగాల్లో గెలుచుకోవడం చిత్ర పరిశ్రమకు గర్వకారణమైంది. తొలి విజయం ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ (వి ఎఫ్ ఎక్స్ ) విభాగంలో కాగా, రెండవ విజయం ఉత్తమ యాక్షన్ కూర్పు (కొరియోగ్రఫీ/యాక్షన్ కొరియోగ్రఫీ) విభాగంలో వచ్చింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా, భారతీయ మాథాలజీకి ఆధునిక టెక్నాలజీని జతచేసి సరికొత్త కోణంలో ప్రేక్షకులకు పరిచయం చేసింది.దేవతల చరిత్రను ఆధునిక నేపథ్యంలో కథలో కలిపి చూపించడం ఈ సినిమాకే ప్రత్యేకత.

ఈ సినిమా ప్రధాన బలమైన అంశం వి ఎఫ్ ఎక్స్ . చిన్న బడ్జెట్తో రూపొందించినప్పటికీ, ఈ సినిమా విజువల్ ఫీస్టుగా నిలిచింది. ఆకాశంలో ఎగిరే సన్నివేశాలు, దేవతా శక్తుల చూపింపులు, గ్రాఫిక్స్ వలన వచ్చిన ఊహాజనిత విజ్ఞానం అన్నీ కలిపి, ప్రేక్షకులను తలదించుకునేలా చేసింది. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం, సినిమా విడుదల సమయంలో హనుమంతుని శక్తులను చూపించిన స్టంట్లు – ఇవన్నీ గ్రాఫిక్స్ వలన వాస్తవికంగా కనిపించాయి.ప్రతీ సన్నివేశంలో వాడిన రంగులు, కాంబినేషన్లు, స్క్రీన్ డెప్త్, 3డి మోడలింగ్ వంటి అంశాలు అత్యంత శ్రద్ధతో రూపొందించబడ్డాయి. చిన్న చిన్న డిటైల్స్ నుంచి భారీ యాక్షన్ బ్లాక్స్ వరకు అన్నిటిలోనూ గ్రాఫిక్స్ టీమ్ నాణ్యతను ప్రదర్శించింది. ఇది జాతీయ జ్యూరీకి ప్రత్యేకంగా నచ్చి ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో పురస్కారాన్ని అందుకుంది.హనుమాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్, యాక్షన్ మాత్రమే కాకుండా, నేపథ్య సంగీతం, సౌండ్ ఎఫెక్ట్స్, ఎడిటింగ్ వంటి అన్ని టెక్నికల్ అంశాలు సినిమాను పాన్ ఇండియా స్థాయికి తీసుకెళ్లాయి. కోటా భాస్కర్ ఎడిటింగ్ స్పీడ్ సినిమాకు కొత్త ఊపు ఇచ్చింది. విజువల్ ఎఫెక్ట్స్కు తగినంత స్పేస్ ఇవ్వడంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలకు వెనుక ఎడిటింగ్ గమనాన్ని సరిచేయడం ద్వారా ఫ్లో మెయింటెయిన్ చేశారు.సౌండ్ డిజైన్ విభాగంలో దేవతా శక్తులను తెలియజేసే ధ్వనులు, స్టంట్ల సమయంలో వచ్చే శబ్దాల అద్భుత సమన్వయం %-% ఇవన్నీ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

**బలగం :** ఇవాళ్టి తెలుగు సినిమా పరిశ్రమకు గర్వకారణమైన అంశాల్లో ఒకటి బలగం సినిమా. 2025 జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో ఈ చిత్రం నుంచి వచ్చిన పాట "ఊరు పల్లెటూరు" కి గీత రచయిత శ్యామ్ కాసర్ల ఉత్తమ గీత రచయిత అవార్డు గెలుచుకోవడం, ఈ సినిమా సాంస్కృతిక ప్రాధాన్యతను దేశానికి చాటింది. ఈ సినిమాలోని పాత్రలు చాలా సహజంగా ఉండడం, అభినయాల ద్వారా భావాలు ప్రసారం కావడం వల్ల ఈ చిత్రం ప్రత్యేకంగా నిలిచింది. ఇందులోని మానవీయ స్పర్శ, సంస్కృతిని మేల్కొలిపే సందర్భాలు ప్రతి ఒక్కరిని భావోద్వేగానికి గురి చేస్తాయి.

ఈ చిత్రంలోని పాట "ఊరు పల్లెటూరు", ప్రముఖ గీత రచయిత శ్యామ్ కాసర్ల గారి రచన. 2025 జాతీయ అవార్డుల్లో ఉత్తమ గీత రచయిత విభాగంలో ఆయన ఈ పాటకు గాను పురస్కారం పొందారు. ఈ గీతం తెలుగు పల్లె జీవన శైలిని, అక్కడి అందాలను, అనుబంధాలను ప్రతిబింబించడంలో అద్భుతంగా నిలిచింది. ఇది వినిపించగానే మన ఊరు గుర్తుకు రావడం ఖాయం.పల్లెటూరి అనుభూతిని మాటల్లో వర్ణించాలంటే ఎంత నెమ్మదిగా, అంత సున్నితంగా సాగాలో ఈ పాటనే ఉదాహరణగా చెప్పొచ్చు. ఇందులోని ప్రతి పాదం మనసుకు హత్తుకునేలా ఉంది. ఈ గీతం ద్వారా శ్యామ్ కాసర్ల గారు తెలుగు భాషలో ఉన్న భావవంతమైన చిత్రణ సామర్థ్యాన్ని దేశానికి పరిచయం చేశారు.

**తాతచెట్టు:** తాతచెట్టు సినిమాలో సుకుమార్ కూతురు సుకృతీ అద్భుత నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఈ సినిమాలో ఆమె ఒక చిన్నపాప పాత్రలో తన మానసిక భావోద్వేగాలు ఎంతో సహజంగా చూపించింది. తాత పాత్రతో ఆమెకు ఉండే అనుబంధాన్ని, చెట్టు పట్ల ప్రేమను ఎంతో చక్కగా పలికించింది. చిన్నవయసులో కూడా ఆమె చూపిన నటనా ప్రతిభకు గుర్తింపుగా ఉత్తమ బాలనటిగా జాతీయ చలనచిత్ర అవార్డు లభించింది. తాతచెట్టు చిత్రం తరాల మధ్య అనుబంధాన్ని, ప్రకృతి పట్ల బాధ్యతను తెలిపే హృదయాన్ని హత్తుకునే చిత్రంగా నిలిచింది. సుకృతీ పాత్ర ఆ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారింది.

**బేబీ :** 2025 జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో "బేబీ" సినిమా ముఖ్యమైన గుర్తింపు పొందింది. ఈ చిత్రం ఉత్తమ స్క్రీన్ప్లే అవార్డు గెలుచుకుంది, అందుకు దర్శకుడు సాయి రాజేష్ ప్రధాన పాత్రధారి. అతడితో పాటు, సినిమా సంగీతం ద్వారా ఆకట్టుకున్న పీవీఎన్ఎస్ రోహిత్ గారు కూడా ఈ ఏడాది ఉత్తమ గాయకుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. ఆయన ఆ గేయాల ద్వారా సినిమా భావాలకు మరింత బలం చేకూర్చారు.

ఈ విధంగా, సాయి రాజేష్ దర్శకునిగా, పీవీఎన్ఎస్ రోహిత్ గాయకుడిగా తమ ప్రతిభకు జాతీయస్థాయి గుర్తింపు తెచ్చుకున్నారు. బేబీ సినిమా, కథనం, సంగీతం అన్ని రంగాల్లో మంచి ప్రతిభను చూపుతూ తెలుగు సినిమా పరిమితులను మరింత విస్తరించింది.

2025 జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో "ట్వెల్త్ ఫెయిల్ " సినిమా విశేష విజయం సాధించింది. ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన విక్రాంత్ తన ప్రాణంతో, నిజాయతీతో నటించి ఉత్తమ నటుడు అవార్డు పొందారు. మరోవైపు బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ కూడా "జవాన్" సినిమాలో అందించిన అద్భుత నటనకు ఉత్తమ నటుడు పురస్కారం అందుకున్నాడు. అలాగే, బాలీవుడ్ నటీమణుల్లో ప్రఖ్యాత రాణి ముఖర్జీ, తన నటనతో ఆకట్టుకున్న "మిస్ చటర్జీ వర్సెస్ నార్వే" సినిమాలో స్ఫూర్తిదాయకమైన పాత్రకోసం ఉత్తమ నటీమణి అవార్డును గెలుచుకుంది.ఈ ఏడాది జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమాలు బహుమతులు గెలవడం మన తెలుగు సినీ పరిశ్రమకు గొప్ప గౌరవం. ఏడు విభాగాల్లో తెలుగు చిత్రాలకు అవార్డులు రావడం తెలుగు సినిమా సామర్థ్యం, నైపుణ్యాన్ని సూచిస్తుంది. ఇది మన భాష, సంస్కృతి, భావాలను దేశవ్యాప్తంగా మరియు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రభావవంతంగా వెలుగులోకి తెచ్చింది. ఈ విజయాలు తెలుగు సినీ సృజనశీలతకు, కొత్త దారులకి సూచికలాగా నిలుస్తాయి. అందుకే తెలుగు సినిమాలకు వచ్చిన అవార్డుల సంఖ్య ఎక్కువగా ఉండడం పరిశ్రమకు వచ్చిన ఒక పెద్ద ప్రోత్సాహం మాత్రమే కాదు, భవిష్యత్ సాధనలకి దిశానిర్దేశకమని చెప్పుకోవచ్చు.

# అఖండ భారత్ నిర్మాణం - ఒక లోపభూయిష్ట ఆలోచన కాదా!?

■ మోడీ నాయకత్వంలో 3 సార్లు ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం ■ జమ్మూ,కాశ్మీర్ పై పట్టు సాధించిన కేంద్ర ప్రభుత్వం ■ రామజన్మభూమిలో రామాలయం నిర్మాణంలో పూర్తి సహకారం ■ అఖండ భారత్ ఏర్పడితే, మొత్తం 63 కోట్లకు చేరనున్న ముస్లిం జనాభా ■ తొలి దశగా ఆక్రమిత కాశ్మీర్ భాగాన్ని భారత్లో కలపడం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.
9849328496

ముస్లిం సోదర, సోదరీ మణులకు శుభవార్త.ముఖ్యంగా భారత, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, కాశ్మీర్ ఆక్రమిత భూభాగం లో నివసించే ముస్లింలకు నేను చెప్పబోయేది శుభ వార్తే అవుతుంది.ఎందుకంటే మన దేశంలో ఆరెస్సెస్, బీజేపీ నేతలు వారిని అనుసరించే శ్రేణులు 1947 నుంచి ఇంకా కొంత ముందు నుండే వారు ఊహించుకున్న భావి భారత చిత్ర పటం "అండ్ భారత్" స్థాపన. అందుకోసం వారు సుదీర్ఘ ప్రణాళికను రూపొందించుకొని ఒక్కో అడుగు వేస్తున్నారు. 2014 లో మోదీ మన దేశానికి ప్రధానమంత్రి కాగానే ఈ ప్రణాళిక లక్ష్యాలు, ఆదర్శాలు అమలు ఊపందుకున్నాయి. దీనికి బీజాలు ఎల్.కే. అద్వానీ నాయకత్వంలో రథ యాత్రతో బాబ్రీ మసీదు కూల్చివేతతో హిందూదువులతో భారత దేశ అంతటా ఐక్యత సాధించటం జరిగింది.ఫలితంగా బీజేపీ మోదీ నాయకత్వంలో 3 సార్లు ఎన్నికల్లో అఖండ విజయం సాధించింది. జమ్మూ,కాశ్మీర్ పై పట్టు సాధించింది. రామజన్మభూమిలో రామాలయం నిర్మాణం పూర్తి అయింది.ఇప్పుడు అఖండ భారత నిర్మాణం దిశగా ఆరెసెస్స్ నేతృత్వంలో మోదీ నాయకత్వంలో ఆ ఆశయ సాధన దిశగా అడుగులు వేగంగా వేస్తుంది. అయితే ఈ విషయం హిందుత్వ వాదులకు శుభవార్త అవుతుంది కానీ... ముస్లింలకు ఏలా శుభవార్త ఏలా వార్త అవుతుంది. వారికి శుభాకాంక్షలు చెప్పటం దేనికి? కాస్త ఓపికగా చదవండి

**అఖండ భారత నిర్మాణం లక్ష్యం:** "అఖండ భారత్ " అనే భావన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్ఎస్) మరియు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ల దీర్ఘకాలిక లక్ష్యంగా ఉంది. ఈ భావన ప్రకారం, భారత దేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్లను ఒకే దేశంగా కలపాలని, గతంలో జరిగిన దేశ విభజనను తప్పుగా భావిస్తూ, దాన్ని సరిదిద్దాలని వారు ఆలోచిస్తున్నారు. అయితే, ఈ ఆలోచన వెనుక ఉన్న ఉద్దేశాలు, దాని పరిణామాలు, మరియు దీని వల్ల ఏర్పడే సామాజిక, రాజకీయ మార్పులను హేతుబద్ధంగా పరిశీలిస్తే, ఈ లక్ష్యం ఎంత సమస్యాత్మకమో తెలుస్తుంది. ఈ వ్యాసం అఖండ భారత్ భావన యొక్క లోపాలను, దాని రాజకీయ, జనాభా పరిణామాలను సరళంగా, హేతుబద్ధంగా విశ్లేషిస్తుంది.

జనాభా గణాంకాల లెక్కలు తీస్తే సంభవించే రాజకీయ పరిణామాలు:
ప్రస్తుత జనాభా గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, భారతదేశ జనాభా సుమారు 146 కోట్లు, పాకిస్తాన్ జనాభా 25.5 కోట్లు, బంగ్లాదేశ్ జనాభా 17.5 కోట్లు. ఈ మూడు దేశాల జనాభాను కలిపితే సుమారు 189 కోట్లు అవుతుంది. భారతదేశంలో ప్రస్తుతం ముస్లిం జనాభా సుమారు 20 కోట్లు ఉండగా, పాకిస్తాన్, బంగ్లాదేశ్లలో కలిపి 43 కోట్ల ముస్లిం జనాభా ఉంది. అఖండ భారత్ ఏర్పడితే, మొత్తం ముస్లిం జనాభా 63 కోట్లకు చేరుకుంటుంది, ఇది దాదాపు 35 శాతం జనాభాగా ఉంటుంది. ఈ గణాంకాలను ఆరెస్ఎస్ మరియు బీజేపీ నాయకులు పరిగణనలోకి తీసుకోవడం లేదా!

ఇంత పెద్ద ముస్లిం జనాభాతో, అఖండ భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం దేశంగా మారే అవకాశం కనపడుతుంది కదా! ఆరెస్ఎస్ గతంలో ఇలాంటి జనాభా వాస్తవాలను ఉటంకిస్తూ, ఒక దేశంలో ముస్లిం జనాభా 30-35 శాతానికి చేరితే, ఆ దేశం ముస్లిం దేశంగా మారే ప్రమాదం ఉందని వాదించింది. కనుక ఈ వాదన ప్రకారం చూస్తే, అఖండ భారత్ ఏర్పాటు వారి స్వంత లక్ష్యాలకు వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉంది కదా!!. ఒకవేళ ముస్లిం జనాభా రాజ్యాంగ బద్ధంగా రాజకీయ శక్తిని సంఘటితం చేసుకుంటే, ఆరెస్ఎస్ ఊహించిన హిందూ రాష్ట్ర భావనకు బదులుగా, ఒక సుస్థిర ముస్లిం రాజకీయ శక్తిగా ఆవిర్భవించవచ్చు కదా!!. ఇది ఆరెస్ఎస్ లక్ష్యాలకు విరుద్ధంగా ఉంటుంది. అవునా ? కాదా? కనుక "కాగల కార్యము గంధర్వులే" తీరుస్తు న్నాను. ఇది ముస్లింలకు శుభ వార్త అవుతుందా.?..కాదా..?

**చారిత్రక నేపథ్యం – ఆరోపణలు:** ఆరెస్ఎస్ అలాగే బీజేపీ నాయకులు




1947లో జరిగిన "భారత విభజన" ను జాతీయ కాంగ్రెస్ మరియు బ్రిటిష్ పాలకుల కలిసి కుట్ర చేసి నట్లుగా చిత్రీకరిస్తారు. వారి దృష్టిలో, మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, మరియు ఇంగ్లండ్ వైస్రాయ్ లార్డ్ మౌంట్బాటన్ ఈ విభజనకు కారణమని, మహమ్మద్ అలీ జిన్నా పాత్రను కొంతమంది నాయకులు (ఉదాహరణకు, ఎల్.కె. అద్వానీ) తక్కువ చేసి చూపారు. అదే సమయంలో, 1971లో ఇందిరా గాంధీ నాయకత్వంలో బంగ్లాదేశ్ ఏర్పాటును కూడా వారు తప్పుబడతారు. ఈ విమర్శలు ఆరెస్ఎస్ యొక్క అఖండ భారత్ భావనను బలపరచడానికి ఉపయోగపడతాయి. కానీ... ఈ భావన యొక్క ఆచరణాత్మకతను పరిశీలిస్తే, అది అనేక సమస్యలను సృష్టిస్తుంది.అఖండ భారత్ లక్ష్యంలో భాగంగా, పాకిస్తాన్లోని కాశ్మీర్ భాగాన్ని భారత్లో కలపడం తొలి దశగా పరిగణించబడుతుంది. మొన్న జరిగిన భారత -పాకిస్తాన్ ఆక్రమిత భూభాగాన్ని మన సైన్యం స్వాధీనం చేసుకొనే అవకాశాన్ని ట్రంప్ ఆదేశంతో (జోక్యం) ఆగిపోయింది.దానికి మోదీని స్వపక్షం, విపక్షాలు విమర్శలు చేస్తే...ఆ ప్రయత్నం విరమించ లేదు భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది అని రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటించారు.

ఆ తర్వాత, పాకిస్తాన్, బంగ్లాదేశ్లను కలపడం ద్వారా గాంధీ, నెహ్రూ, మరియు మౌంట్బాటన్ చేసిన "తప్పిదం" సరిదిద్దబడుతుందని ఆరెస్ఎస్ భావిస్తుంది. దీర్ఘకాలంలో, అఫ్గనిస్తాన్ను కూడా కలపడం ద్వారా గాంధార దేశంగా అఖండ భారత్ను రూపొందించాలని వారి లక్ష్యం. ఈ 300 సంవత్సరాల దీర్ఘకాలిక లక్ష్యంలో ఇప్పటికే 100 సంవత్సరాలు గడిచి పోయాయి. మిగిలిన 200 సంవత్సరాల్లో ఈ గమ్యం సాధించబడుతుందని వారు భావిస్తున్నారు.

**హేతుబద్ధ ఆలోచన అవసరం:**
అఖండ భారత్ భావన ఒక ఆవేశపూరిత, ఆలోచనాత్మకంగా లోపభూయిష్టమైన సిద్ధాంతంగా కనిపిస్తుంది. దీని ఆచరణాత్మకతను పరిశీలిస్తే, ఇది భారతదేశ రాజకీయ, సామాజిక సమతుల్యతను దెబ్బ తీస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం దేశంగా భారత్ ఆవిర్భవించడం, ఆరెస్ఎస్ ఊహించిన హిందూ రాష్ట్ర భావనకు పూర్తిగా విరుద్ధంగా ఉంటుంది. మరోవైపు ముస్లింల జనాభా నానాటికీ పెరుగిపోతున్నదనీ... అలాగే హిందువుల జనాభా సాపేక్షంగా తగ్గిపోతుంది అని సోషల్ మీడియాలో బీజేపీ నేతలే ప్రచారం చేస్తున్నారు. అలాంటప్పుడు భారత్ దేశం లోని ముస్లింల జనాభా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఆక్రమిత కాశ్మీర్ ముస్లింలు అందరూ కలిసి అఖండ భారత దేశంలో భాగస్వామ్యం పొందితే నష్టం ఎవరికి?

ఆరెస్ఎస్ మరియు బీజేపీ కార్యకర్తలు, అభిమానులు ఈ భావనను గుడ్డిగా అనుసరించే బదులు, దాని దీర్ఘకాలిక పరిణామాలను హేతుబద్ధంగా ఆలోచించాలి. గతంలో రూపొందించిన సిద్ధాంతాలను ఆధునిక సమాజంలో అమలు చేయడం వల్ల ఎవరు నష్టపోతారు?, ఎవరు లాభపడతారు? అనే విషయాన్ని కూలంకషంగా పరిశీలించాలి. అఖండ భారత్ భావన ఒక ఆదర్శంగా ఆకర్షణీయంగా కనిపించినప్పటికీ, దాని ఆచరణాత్మక లోపాలు, సామాజిక విభజన ప్రమాదాలు దీన్ని ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

# నిరంతరం మార్పులకు లోనవుతున్న ఏపీ విద్యా వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిరంతరం మార్పులకు లోనవుతున్నది. గడచిన కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల శ్రేణి అభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. అయితే, వీటి అమలులో విద్యార్థుల భవితవ్యాన్ని దృష్టిలో పెట్టకుండా తీసుకునే కొన్ని నిర్ణయాలు, ముఖ్యంగా బోధనేతర కార్యక్రమాలపై [illegible]గా దృష్టిసారించడం విద్యార్థులపై నష్టాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వ పాఠశాల్లో ప్రస్తుతం పాఠ్యబోధన కంటే జాతీయ పఠనోద్యమం, మన బడి%-%నాడు నేడు, జాతీయ పథకాల అమలు, వోకేషనల్ శిక్షణలు, అభ్యాస పరీక్షలు, పరిశీలనా పత్రాలు, ఎంపికల పరీక్షల నిర్వహణ, సర్వేలు, పర్యవేక్షణ మోడ్యూళ్లు, ప్రగతి నివేదికలు, పబ్లిక్ రివ్యూ మీటింగ్లు వంటి ఎన్నో కార్యక్రమాలు ఎక్కువ జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు తరగతుల బదులుగా ఈ కార్యక్రమాల నిర్వహణకే సమయం కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఫలితంగా విద్యార్థుల పాఠ్యబోధన తీవ్రంగా దెబ్బతింటోంది.దీనివల్ల విద్యార్థులు పాఠ్యపుస్తకాలపై పట్టుదలగా అధ్యయనానికి దూరమవుతున్నారు. పదో తరగతి వంటి కీలక స్థాయిలో కూడా విద్యార్థులకు తగినవిధంగా సిలబస్ పూర్తి చేయాలంటే గణనీయంగా సమయం అవసరం. కానీ తరచూ జరిగే బోధనేతర కార్యక్రమాలు చదువుల మాలిన్యానికి దారి తీస్తున్నాయి.

ఇక ప్రైవేటు పాఠశాలల విషయానికొస్తే, అక్కడ బోధనే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, శిక్షణ పద్ధతులు శ్రద్ధగా అమలవుతున్నాయి. అక్కడ ప్రభు త్వ కార్యక్రమాలు ఉండవు, బోధనను ప్రధానంగా తీసుకుని, విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధంగా తయారుచేస్తున్నారు. ఫలితంగా విద్యా ప్రామాణికత, ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటున్నది. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలో వెనుకబడుతున్నారు.ఇక్కడే ఒక ప్రాముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది %-% ప్రభుత్వం విద్యను నైతికంగా అందించాలన్న ఉద్దేశంతో ఉందా? లేకపోతే విద్యార్థులు చదువుపై మక్కువ కోల్పోవడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అస్తిత్వం క్రమంగా తగ్గిపోవడానికే ఈ పరిస్థితులు దారితీస్తున్నాయా? ప్రజా వ్యవస్థలో సమాన విద్యావకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వమే ఇలా విభేదభరిత దృక్పథాన్ని అనుసరించడం అభ్యంతరకరం. అధికారులు ప్రైవేటు పాఠశాలలపై తరచూ తనిఖీలు చేస్తూ "బోధన తప్ప ఇతర కార్యక్రమాలు ఉండకూడదు" అనే నియమాలు అమలు చేస్తుంటారు. మరి అదే నియమం ప్రభుత్వ పాఠశాలల్లో ఎందుకు వర్తించదు? ఉపాధ్యాయుల సమయాన్ని శిక్షణలకూ, సమావేశాలకూ వినియోగించడం కాకుండా బోధనకు అనుమతిస్తే విద్యార్థులకు మెరుగైన మౌలిక విద్య కల్పించగలుగుతారు.

తరిగోపుల నారాయణస్వామి
9490738499

# 438 కోట్లకు చేరిన స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ నికర లాభం

చెన్నై: భారతదేశపు అతి పెద్ద ఆరోగ్య బీమా సేవల సంస్థ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ 2026 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ రంగంలో అగ్రగామి స్థానాన్ని పటిష్టపర్చుకుంటూ కంపెనీ స్థిరమైన వృద్ధి, మెరుగైన లాభదాయకతను నమోదు చేసింది. 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ యొక్క స్థూల రిటెన్ ప్రీమియం వార్షిక ప్రాతిపదికన 13 శాతం వృద్ధితో రూ. 3,936 కోట్లకు చేరింది. ఐఎఫ్ఆర్ఎస్ ప్రకారం పన్నుల అనంతరం లాభం 44 శాతం పెరిగి రూ. 438 కోట్లకు చేరింది "కీలకమైన విభాగాల్లో ప్రోత్సాహకరమైన పనితీరు, గత రెండేళ్లుగా చేపట్టిన నిర్మాణాత్మకమైన మార్పుల తోడ్పాటుతో 2026 ఆర్థిక సంవత్సరాన్ని స్థిరంగా ప్రారంభించాం. సమీక్షాకాలంలో రిస్కుల ఎంపిక విషయంలో మరింత దూరదృష్టితో వ్యవహరించాం. ప్రైసింగ్ను మెరుగుపర్చాం. అండర్రైటింగ్లో మార్పులు చేశాం. క్లెయిమ్స్ సర్వీస్ అనుభూతిని మెరుగుపర్చాం. ఏజెన్సీ చానల్ మా వ్యాపారానికి వెన్నెముకగా కొనసాగుతోంది. దీనికి తోడుగా డిజిటల్, బ్యాంకెష్యూరెన్స్, ఎస్ఎంఈ గ్రూప్ బిజినెస్ కూడా ఊతమిస్తున్నాయి. మా డిజిటల్ వ్యాపారం గణనీయంగా విస్తరించింది. లాభదాయకమైన వృద్ధి చోదకంగా మారుతోంది. టెక్నాలజీ, ఆటోమేషన్, ఫ్రాడ్ అనలిటిక్స్ మొదలైన వాటిపై చేసిన పెట్టుబడులు, మెరుగైన ఫలితాలను అందిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సుస్థిర వృద్ధిని సాధించడం, భాగస్వాములందరికీ దీర్ఘకాలంలో మరింత విలువను చేకూర్చడంపై మరింతగా దృష్టి పెడుతున్నాం" అని స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవో . ఆనంద్ రాయ్ తెలిపారు.

## నర్సరావుపేటలో రామరాజ్ షోరూమ్ ప్రారంభం



రారాజ్ కాటన్ కంపెనీ మొత్తం దక్షిణ రాష్ట్రంలో తెల్లటి దుస్తుల అమ్మకాలలో మంచి పురోగతిని సాధించింది. సంప్రదాయం మరి యు సంస్కృతిని కాపాడుకోవ డాని కి ఆసక్తిగా ఉన్న ఈ కంపెనీ, అన్ని ముఖ్యమైన కేంద్రాలలో తన షోరూమ్లను ప్రారంభించింది. .పల్నాడు జిల్లా నర్సరావుపేటలో రామ్రాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్ను ప్రారంభించింది. ఈ షోరూంను నర్స రావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. వినుకొండ ఎమ్మెల్యే జి.వి. ఆంజనేయులు, నర్సరావుపేట మాజీ ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి నర్స రావు పేట డా.కడియాల లక్ష్మి గొట్టిపాటి దీప ప్రజ్వలన చేసారు. ఎ.పి. రెడ్డి జె.ఎ.సి. గౌరవ అధ్యక్షుడు పోలిమేర వెంకట్ రెడ్డి తొలి కొనుగోలు చేయగా రామ్రాజ్ కాటన్ వ్యవస్థాపకుడు– ఛైర్మన్ కె.ఆర్. నాగరాజన్ స్వాగతం పలికారు.

## కొత్త ఐకాన్‌లను ఆవిష్కరించిన బీఎస్‌ఏ మోటార్ సైకిల్స్



బ్రిటిష్ వారసత్వ బ్రాండ్ అయిన బీఎస్‌ఏ మోటార్ సైకిల్స్ తన సరికొత్త బీఎస్‌ఏ స్క్రాంబ్లర్ 650, బీఎస్ఏ బాంటమ్ 350 ల ను ఆవిష్కరిం చింది. క్లాసిక్ లెజెండ్స్ సహ వ్యవస్థా పకుడు అనుపమ్ తరేజా చి మాట్లా డుతూ, "బీఎస్ఏ స్క్రాంబ్లర్ 650 అనేది రైడర్లు రోడ్డుపైకి వెళ్ళేటప్పుడు స్వీకరించే స్వేచ్ఛా స్ఫూర్తిని, సాహసోపేత భావాన్ని ప్రతిబింబిస్తుంది. దీని డైనమిక్ డిజైన్, ప్రత్యేకమైన సౌందర్యం దాని పనితీరులో ఆకర్షణీయంగా, వినూత్నం గా ఉండేలా చేస్తుందిబీ ఈ బైక్తో 'భిన్నమైనదాన్ని ప్రయత్నించడానికి' రైడర్లు ప్రోత్సహించబడ తారని మేం ఆశిస్తున్నాం. బీఎస్ఏలో కార్యాచరణ, శైలి కలిసి ఉంటాయిబీ మేం అందంగా రూపొందించబడిన ఆధునిక క్లాసిక్లను సృష్టిస్తాం. రైడర్లు ప్రతిసారీ నమ్మకంగా, ఉల్లాసంగా ఉండాలని కోరు కుంటున్నాం. బీఎస్ఏ స్క్రాం బ్లర్ 650 ఉత్తేజకరమైనది, అందుబాటులో ఉంటుం ది. పట్టణ అడవుల గుండా లేదా విశాలమైన రోడ్లపై రోజు వారీ ప్రయాణాలకు సరిపోతుంది – ఇది దాని మార్గంలో ఏ అడ్డంకినైనా సులభంగా అధిగమిస్తుంది" అని అన్నారు.

## ప్రతిభ, పరివర్తన,నాయకత్వంపై కేఎల్ హెచ్ జీబీఎస్ హెచ్ఆర్ కాంక్లేవ్




కేఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్, హైదరాబాద్, తన ప్రతిష్టాత్మక కార్యక్రమమైన హెచ్ ఆర్ కాంక్లేవ్ 2025ను కొండాపూర్ క్యాంపస్లో విజయవంతంగా నిర్వహించింది. "మారు తున్న ప్రపంచంలో భవిష్యత్ ప్రతిభను తీర్చిదిద్దడం: హెచ్ఆర్ నాయకత్వం" అనే ఇతివృత్తంపై ఈ సదస్సు జరిగింది. వేగంగా మారుతున్న వ్యాపార ప్రపంచంలో పని యొక్క భవిష్యత్తు, నాయకత్వం, మరియు నైపుణ్యాభివృద్ధిపై ప్రభావవంతమైన చర్చల కోసం ప్రముఖ హెచ్ ఆర్ నిపుణులను, పారిశ్రామిక దార్శనికులను ఈ సదస్సు ఒకచోట చేర్చింది. ఈ కాంక్లేవ్లో రమేష్ కాజా (స్టేట్ స్ట్రీట్), ఇమ్మాన్యుయేల్ గోసుల (ఇపామ్), అవినాష్ కుమార్ (టయోటా కిర్లోస్కర్ మోటార్), రచనా తారానాథ్ (మాస్యూచువల్ ఇండియా), మీనాక్షి చిల్లర్ (మాడ్ మెడ్ ఇండియా), తేజస్విని శేషాద్రి (జెన్ప్యాక్ట్), జి. బాబ్జి (బ్రోడ్రిడ్జ్), శ్రీధర్ ములగడ (టీవీ9), మరి యు గిరి మేఘన (మింటిఫై) వంటి ప్రముఖ వక్తలు పాల్గొని, తమ సుసంపన్నమైన పారిశ్రామిక అనుభవం నుండి విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కేఎల్ డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ సమక్షంలో ప్రారంభించారు.

## ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మిషన్లో వీఎల్ సిసి




న్యూ ఢిల్లీ : భారతదేశం లోని నైపుణ్యాలు–ఉపాధి అవకాశాల అంతరాన్ని పూడ్చే దిశగా ఒక సాహసోపేతమైన అడుగు వేయడంలో, దేశంలోని అగ్రగామి వెల్నెస్ మరియు బ్యూటీ బ్రాండులలో ఒకటైన వీఎల్ సిసి ఇండియా, భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి పరమైన మిషన్ యందు తన సమగ్రత భావనను ప్రకటించింది. నైపుణ్యాభివృద్ధికి తన నిబద్ధతను నొక్కి చెబుతూ, వీఎల్ సిసి పరిశ్రమ–ప్రథమమైన చొరవ కార్యక్ర మాన్ని ప్రారంభించింది: తన వృత్తి శిక్షణా కార్యక్రమాలలో చేరే ప్రతిభావంతులైన మరియు వెనుకబడిన అభ్యర్థులకు 100% వరకు ఉపకార వేతనాలతో పాటు అర్హత ఉన్న విద్యార్థులు అందరికీ 100% హామీతో కూడిన ఉద్యోగ నియామకం. జరుగుతుంది. "ఇది నైపుణ్యాన్ని పెంచే చొరవ కంటే ఎక్కువైనది, ఇది ఒక ఉద్యమం," అన్నారు వికాస్ గుప్తా, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ, వీఎల్ సిసి . "మేము కేవలం ఉద్యోగానికి–సిద్ధంగా ఉండే నైపుణ్యాలను మాత్రమే నేర్పించడం లేదుబీ వేలాది మంది భారతీయ యువతీ యువకులకు ఆత్మవిశ్వాసం మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పిస్తున్నాము. అందం మరియు శ్రేయస్సులో మా వారసత్వంతో మరియు బలమైన పారిశ్రామిక అనుసంధానతలతో, నియామకపు హామీని వాగ్దానం చేయడమే కాదు దాని పట్ల మేము గర్వపడుతున్నాము" అన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చిన షీఎక్స్ పోర్ట్స్



హైదరాబాద్ : 'ఆస్పైర్ ఫర్‌హర్' తమ ప్రతిష్టాత్మక 'షీఎక్స్ పోర్ట్స్' కార్యక్రమా న్ని తెలంగాణ ప్రధాన ఆవిష్కరణ కేంద్రమైన వీహబ్ లో విజయవంతంగా నిర్వహించడంతో మహిళల ఆర్థిక సాధికారతకు తాజా కేంద్రంగా హైదరాబాద్ నగరం నిలిచింది. ఇప్పటికే ముంబై, బెంగళూరు, ఢిల్లీ, పూణే, అహ్మదాబాద్ మరియు చండీగఢ్లో వందలాది మంది మహిళా వ్యవస్థాపకులను శక్తివంతం చేసే రీతిలో ప్రభావవంతమైన కార్యక్రమాలను నిర్వహించిన తర్వాత, ఏడవ విజయవంతమైన కార్యక్రమంగా ఇది నిలిచింది. "షీఎక్స్పోర్ట్స్ సీజన్ 1 అద్భుతమైన విజయం సాధించింది. 18 రాష్ట్రాలలో 120 మందికి పైగా మహిళా వ్యవస్థాపకులకు సాధికారత కల్పించి, ప్రపంచవ్యాప్తంగా 17% మహిళా నాయకులు విస్తరించడాన్ని చూసింది. ఆ అపూర్వ విజయం పై ఆధారపడి పయోనీర్, మహిళల నేతృత్వంలోని ఎస్ఎంబి లకు వారి ప్రపంచ విస్తరణ ప్రయాణంలో మద్దతు ఇవ్వడం కొనసాగించడం గర్వంగా ఉంది" అని పయోనీర్ – ఇండియా వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ షిసోడియా అన్నారు.

## తొలి త్రైమాసికంలో గోద్రేజ్ ప్రాపర్టీస్ 600 కోట్ల నికరలాభం

ముంబై, 5: ప్రముఖ జాతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ ), జూన్ 30, 2025తో ముగిసిన మొదటి త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. బెంగళూరులోని గోద్రేజ్ ఎంఎస్ఆర్ సిటీతో సహా అనేక కొత్త ప్రాజెక్ట్ లాంచ్లలో బలమైన డిమాండ్ కారణంగా నడిచింది, ఇది %=% బుకింగ్ విలువను సాధించింది 2,426 కోట్లు, గ్రేటర్ నోయిడాలోని గోద్రేజ్ మెజెస్టి %×% 925 కోట్ల బుకింగ్ విలువను సాధించింది మరియు బెంగళూరులోని గోద్రేజ్ టియారా 470 కోట్ల బుకింగ్ విలువను సాధించింది. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం పనితీరుపై గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్పర్సన్ పిరోజ్షా గోద్రేజ్ మాట్లాడుతూ "బుకింగ్లు, నగదు ప్రవాహాలు మరియు ఆదాయాల పరంగా గోద్రేజ్ ప్రాపర్టీస్ మరో ఘనమైన త్రైమాసికాన్ని అందించింది. భారతదేశంలో నివాస రియల్ ఎస్టేట్ రంగం గత నాలుగు సంవత్సరాలుగా బలంగా ఉంది మరియు రాబోయే కొన్ని సంవత్సరాలలో ఈ రంగం అవకాశాన్ని అందిస్తూనే ఉంటుందని మేము విశ్వసిస్తున్నాము. 90,000 కోట్ల రూపాయలకు పైగా భవిష్యత్ బుకింగ్ విలువతో %ఖీ%23 నుండి మా వ్యాపార అభివృద్ధి జోడింపులు, మా బుకింగ్లను స్కేల్ చేయడానికి మరియు మా ఆదాయాలను స్కేల్ చేయడానికి మాకు గణనీయమైన అవకాశాన్ని అందిస్తాయి. బలమైన లాంచ్ పైప్లైన్, బలమైన బ్యాలెన్స్ షీట్ మరియు స్థిరమైన డిమాండ్తో, అన్ని ఆపరేటింగ్ పారామితులలో మా మార్గదర్శకత్వాన్ని సాధించడానికి మేము ట్రాక్లో ఉన్నాము."

# మీనాక్షి చౌదరి సంతూర్ రాయల్ ట్రిపుల్ సాండిల్ కేర్



.సంతూర్ రాయల్ సాండిల్ అనేది విప్రో వినియోగదారుల సంరక్షణ మరియు కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. ఇది కొత్త ట్రిపుల్ సాండిల్ ప్యాక్ ని పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజ్ ని విస్తరించింది. ఈ లాంచ్ ని మీనాక్షి చౌదరి అనే నటి టీ వీ కమర్షియల్ ద్వారా మద్దతు కనిపిస్తుంది. "ఇప్పటి యువ వినియోగదారులు వారి చర్మ సంరక్షణ గురించి ఎక్కువగా పట్టించుకోవడం లేదుబీ వారు ఈ బిజీ జీవితానికి సరిపోయే ఎలాంటి ఇబ్బంది లేని మెరుగైన పరిష్కారాలను అన్వేషిస్తున్నారు. కొత్త ట్రిపుల్ స్యాండిల్ ప్యాక్ అనేది పెరుగుతున్న వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిజైన్ చేసారు. పూర్తిగా స్యాండిల్ వుడ్ తో తయారు చేసిన నమూనా అనేది స్యాండిల్ వుడ్ సీరం ని కలిగి ఉంటుంది మరియు పూర్తి రొటీన్ యొక్క ప్యాక్ ఒకడ్ సౌకర్యవంతంగా మనకి దొరుకుతుంది. మేము పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు చర్మ సంరక్షణ గురించి ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి అనుకుని వినియోగదారులను చేరుకోవాలి అనుకుంటున్నాం."అని విప్రో వినియోగదారుల సంరక్షకులు మరియు లైటెనింగ్ మార్కెటింగ్ యొక్క సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయిన ఎస్ ప్రసన్న రాయ్ గారు లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు.

# మర్చంట్ ఎకోసిస్టమ్ బలోపేతం కోసం ఫోన్‌పే ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం



ఫోన్‌పే ఈరోజు, సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా భారతదేశ మర్చంట్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడానికి రూపొందించిన వ్యూహాత్మక ప్రయత్నం అయిన 'ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం 'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం పాయింట్ ఆఫ్ సేల్ (%ూూా%) బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ (%జుూా%) సాఫ్ట్‌వేర్, వెండింగ్ మెషీన్‌లు, అలానే సెల్ఫ్–సర్వింగ్ కియోస్క్‌లను అందించే వారితో సహా సర్వీస్ ప్రొవైడర్లకు, వారి క్లయింట్లను ఫోన్‌పే ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్‌కు రెఫర్ చేయడానికి, అలానే కస్టమైజ్ చేసిన కమీషన్లను సంపాదించడానికి వీలు కల్పిస్తుంది.

ఒక ప్రోగ్రామ్‌లో భాగస్వాములైన సర్వీస్ ప్రొవైడర్లు తమ వ్యాపారులకు (క్లయింట్‌లకు) సమగ్రమైన బిల్లింగ్ మరియు ఇంటిగ్రేటెడ్ పేమెంట్స్ సొల్యూషన్స్‌ను అందించగలరు. దీని ద్వారా వారు వ్యాపారుల వృద్ధిలో భాగస్వాములుగా, వారి వ్యాపార అవసరాలను అర్థం చేసుకునేవారిగా గుర్తింపు పొందుతారు. ఈ భాగస్వామ్యం వ్యాపారులకు పేమెంట్ మేనేజ్‌మెంట్‌ను సులభతరం చేసి, రోజువారీ స్టోర్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది. దీనివల్ల భాగస్వాముల మీద వ్యాపారులకు నమ్మకం పెరుగుతుంది.

వ్యాపారులు PhonePe ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్స్ తో, వారి బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌తో కలిపి, కేవలం కొన్ని గంటల్లోనే తమ సేవలను ప్రారంభించవచ్చు. దీనివల్ల వారి కస్టమర్లకు సులభమైన పేమెంట్ అనుభవం లభిస్తుంది. ఈ సొల్యూషన్స్‌లో ఇంటిగ్రేటెడ్ POS పరికరాలు, ప్రతి లావాదేవీకి ప్రత్యేక కోడ్‌ను రూపొందించే డైనమిక్ క్యూఆర్‌లు, %ూమీ% ద్వారా కలెక్షన్ల కోసం పేమెంట్ లింక్‌లు వంటివి ఉన్నాయి.

ఈ ప్రోగ్రామ్‌లో చేరడానికి, సర్వీస్ ప్రొవైడర్లు ఆఫ్‌లైన్ భాగస్వామి కార్యక్రమం పేజీని సందర్శించవచ్చు లేదా offlinepartner-support @phonepe.com కు ఇమెయిల్ పంపవచ్చు. నమోదు చేసుకున్న తర్వాత, %ూష్ట్రశీఅవూవ% ప్రతినిధి ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలో సహాయం చేస్తారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరడం ద్వారా, వారికి కస్టమైజ్డ్ కమీషన్లు పొందే అవకాశం లభిస్తుంది. అదే సమయంలో, వారు పెద్ద సంఖ్యలో ఉన్న వ్యాపారులకు ఇంటిగ్రేటెడ్ డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అందించడంలో సహాయపడతారు.

# ఉత్తర భారత పర్యావరణ సాంకేతిక రంగాన్ని మార్చడానికి ఐఎఫ్ ఏటి ఢిల్లీ 2026




పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాల రంగాలలో భారతదేశం యొక్క వేగవంతమైన వృద్ధి, పర్యావరణపై కూడా ప్రభావాన్ని చూపుతున్న నేపథ్యంలో, ఏప్రిల్ 22– 24, 2026 వరకు దేశ రాజధానిలోని భారత్ మండపంలో ఐఎఫ్ఏటి–ఢిల్లీ ప్రదర్శన జరుగనుంది. దాదాపు 60 సంవత్సరాలుగా, పర్యావరణ ఆవిష్కరణలకు వేదికగా ఐఎఫ్ఏటి పనిచేస్తోంది. భారతదేశంలో, దాని కార్యక్రమాలు చాలా విస్తృతమైనవి. ముంబైలో 11 విజయవంతమైన ఎడిషన్లు నిర్వహించిన ఈ సంస్థ, సరైన వ్యక్తులు – సాంకేతిక నిపుణులు, విధాన నిర్ణేతలు, మునిసిపల్ నాయకులు – కలిసి వచ్చినప్పుడు నిజమైన, శాశ్వత మార్పు రాగలదని నిరూపించింది. ఇప్పుడు, మెస్సే ముయెంచెన్ ఇండియా ఆ ఊపును ఢిల్లీకి తీసుకువస్తోంద "ఐఎఫ్ఏటి ఢిల్లీ భారతదేశ పర్యావరణ సాంకేతిక రంగానికి ఒక కీలకమైన క్షణం" అని ఐఎంఈఏ అధ్యక్షుడు, మెస్సే ముయెన్చెన్ మరియు మెస్సే ముయెన్చెన్ ఇండియా సీఈఓ భూపిందర్ సింగ్ ప్రకటించారు. "కీలక మంత్రిత్వ శాఖల చేతికి అందేంత దూరంలో ఫెయిర్ను ఏర్పాటు చేయడం ద్వారా, మేము ఆవిష్కరణను ప్రదర్శించడమే కాదు – మేము దానిని నేరుగా భారతదేశ విధాన కార్యాచరణలో భాగం చేయటానికి ప్రయత్నిస్తున్నాము " అని అన్నారు.

"ఘన వ్యర్థ నిపుణుల కోసం, ప్రభుత్వం, పరిశ్రమ కొనుగోలుదారులతో నేరుగా చర్చించటానికి ఐఎఫ్ఏటి ఢిల్లీ అపూర్వమైన వేదికను అందిస్తుందని హామీ ఇచ్చింది" అని సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ సీఈఈ సీనియర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ తుషార్ జాని అన్నారు.

# ఐఒనిక్ గ్లోబల్ ఇన్నోవేషన్ ఫండ్ ప్రారంభం



ఐఒనిక్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గ్లోబల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలని ఆకాంక్షించే భారతీయ ఉన్నత నికర విలువ కలిగిన వ్యక్తుల (హెచ్ఎన్ఐలు) కోసం 'గ్లోబల్ ఇన్నోవేషన్ ఫండ్ (జిఐఎఫ్)' అనే కొత్త ఫండ్‌ను ప్రారంభించింది. ఇది క్యాటగిరీ–3 ఎఐఎఫ్ కింద వస్తూ, దీని ప్రధాన లక్ష్యం ముందు వృద్ధి చెందే గ్లోబల్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడం. ఈ ఫండ్‌ను గిఫ్ట్ సిటీ ద్వారా నిర్మించడంతో పాటు, ఇది 20 మందికి పైగా నిపుణుల బృందం ఆధ్వర్యంలో లోతైన పరిశోధన ఆధారంగా కంపెనీలను ఎంచుకుంటుంది.

ఈ ఫండ్ మో.ఓ.వి.ఈ. అనే ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా పనిచేస్తుంది %–% మోట్, ఆపరేటింగ్ ఎఫిషియెన్సీ, వాల్యుయేషన్, మరియు అర్నింగ్స్. దీని ద్వారా యుఎస్, యూరోప్, చైనా, మరియు తూర్పు ఆసియా దేశాలలోని ప్రాఫిటబుల్ మరియు రాబడి కలిగిన 35 వరకు గ్లోబల్ కంపెనీలను ఎంచుకుంటారు. ఎక్కువమంది పెట్టుబడిదారులు తమ లిబరలైజ్డ్ రిమిటెన్స్ స్కీమ్ (డాలర్లు250,000/సంవత్సరం వరకు) మరియు ఓవర్సీస్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్మెంట్ (50% వరకు కంపెనీ నెట్‌వర్త్) లిమిట్స్‌ను వినియోగించుకోవచ్చు.

సీఈఓ నలిన్ మోనిజ్ మరియు మ్యాక్రో స్ట్రాటజిస్ట్ అంకితా పాఠక్ ప్రకారం, భారతీయ హెచ్ఎన్ఐలలో గ్లోబల్ డైవర్సిఫికేషన్ అవసరమవుతున్న పరిస్థితుల్లో ఈ ఫండ్ ముందు పెట్టుబడులకు సులువుగా మారుతుంది. గిఫ్ట్ సిటీ ద్వారా డాలర్ డినామినేటెడ్ అసెట్స్‌లో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు ఇది సహకరిస్తుంది. పలు షేర్ క్లాసుల ఎంపికలతో, ఇది పెట్టుబడిదారుల లక్ష్యాలకు అనుగుణంగా వినియోగయోగ్యంగా రూపకల్పన చేయబడింది.

# భారత ఫార్మా శ్రేష్ఠతకు వేదిక ఐఫెక్స్ 2025




ఫార్మెక్సిల్ నిర్వహణలో ఐఫెక్స్ 2025, సెప్టెంబర్ 4–6 తేదీల్లో న్యూఢిల్లీ భారత్ మండపంలో జరగనుంది. ఈ అంతర్జాతీయ ఫార్మాస్యూటికల్ %ఽ% హెల్త్‌కేర్ ఎగ్జిబిషన్‌లో ప్రపంచవ్యాప్తంగా 111 దేశాల నుంచి ప్రతినిధులు, 700 పైగా ఎగ్జిబిటర్లు, 25,000 పైగా సందర్శకులు పాల్గొంటారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మద్దతుతో నిర్వహించబడుతున్న ఈ సదస్సు, భారత్‌ను 'ప్రపంచానికి ఫార్మసీ'గా నిలబెట్టే దిశగా కీలకంగా మారనుంది.

ఈ సదస్సులో బి2బి సమావేశాలు, గ్లోబల్ రెగ్యులేటరీ కాంక్లేవ్, సీఈవో రౌండ్‌టేబుల్, ప్రత్యేక రంగాల సెషన్లు వంటి అంశాల ద్వారా వ్యాపార అవకాశాలను విస్తరించేందుకు, వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరిచేందుకు అనేక అవకాశాలు లభిస్తాయి. బయోసిమిలర్స్, జనరిక్స్, వేక్సిన్లు, బయోలాజిక్స్, ఆయుష్ ఉత్పత్తులు తదితర విభాగాల్లో భారత ఫార్మా కంపెనీలు ప్రదర్శన చేస్తాయి. ఐఫెక్స్, 2013 నుంచి 5,000 పైగా విదేశీ ప్రతినిధులకు, 4,000 పైగా భారతీయ ఎగ్జిబిటర్లకు వాణిజ్య వేదికగా నిలిచింది.

ఫార్మెక్సిల్ ఛైర్మన్ నమిత్ జోషి, వైస్ చైర్మన్ భవిన్ మెహతా, డైరెక్టర్ జనరల్ కె. రాజా భాను ప్రకారం, ఈవెంట్ ద్వారా 'భారత్ ఏ2030' దిశగా నూతన మార్గాలు సృష్టించేందుకు అనువైన వాతావరణం ఏర్పడుతుంది. రెగ్యులేటరీ మద్దతు, టెక్నాలజీ బదలాయింపు, గ్లోబల్ విస్తరణకు ఇది ఒక ముఖ్య వేదిక. భారత ఫార్మా పరిశ్రమ నాణ్యత, సరసమైన ధర, అందుబాటు లక్షణాల ద్వారా అంతర్జాతీయంగా విశ్వసనీయతను పెంపొందించుకుంటూ ముందడుగు వేస్తోంది. ఈవెంట్‌లో రంగాలవారీ సెషన్లు, రెగ్యులేటరీ క్రమబద్ధీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ వ్యూహాలు, తయారీలో కొత్త ఆవిష్కరణలు, ఫార్మా ఎగుమతులకు సంబంధించి మారుతున్న పరిస్థితులు మొదలైన వాటిపై ప్యానెల్ డిస్కషన్లు ఉంటాయి. ఎగ్జిబిషన్, రెగ్యులేటరీ కాంక్లేవ్, గ్లోబల్ బయర్ ఫోరం మొదలైనవి పరిజ్ఞానాన్ని పంచుకునేందుకు, డీల్స్ కుదుర్చుకునేందుకు, పాలసీలపరమైన చర్చలు జరిగేందుకు అసమానమైన అవకాశాలు కల్పిస్తాయి. 2030 నాటికి 65 బిలియన్ డాలర్ల ఫార్మా ఎగుమతుల కేంద్రంగా ఎదగాలన్న భారత లక్ష్యానికి తగ్గట్లు, ఈ సదస్సు 'పవరింగ్ హెల్త్‌కేర్, కనెక్టింగ్ మార్కెట్స్' స్ఫూర్తిగా అనుగుణంగా ఉంటుంది. అర్థవంతమైన భాగస్వామ్యాలకు తోడ్పడేందుకు, కొత్త వాణిజ్య అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు, గ్లోబల్ హెల్త్‌కేర్‌లో భారత పాత్రను హైలైట్ చేసేందుకు పరిశ్రమ దిగ్గజాలు, గ్లోబల్ భాగస్వాములు, విధానకర్తలను ఒక్క తాటిపైకి తెస్తుంది.

# సీఐఎస్‌ఎఫ్ సిబ్బందికి మానసిక ఆరోగ్య దన్నుగా ప్రాజెక్ట్ మాన్



ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్‌కి చెందిన ఎంపవర్ అమలు చేస్తున్న "ప్రాజెక్ట్ మాన్" కార్యక్రమం ద్వారా సీఐఎస్ఎఫ్ సిబ్బంది మరియు వారి కుటుంబాలకు మానసిక ఆరోగ్య సహాయం అందించబడుతోంది. జూలై 31న, ప్రాజెక్ట్ పురోగతిని ఎబిఇటిఇ ఛైర్‌పర్సన్ నీరజా బిర్లా మరియు సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ ఆర్.ఎస్. భట్టి సమీక్షించారు. నవంబర్ 2024లో సీఐఎస్ఎఫ్ మరియు ఎబిఇటిఇ మధ్య కుదిరిన ఒప్పందం ఆధారంగా దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 75,000 మందికి మానసిక పరంగా మార్గదర్శనం, కౌన్సెలింగ్, క్లినికల్ ఇంటర్వెన్షన్ సేవలు అందించబడ్డాయి. 8,506 మంది అధికారులను తక్కువ మానసిక సమస్యలు గుర్తించి అధిక సమస్యలను నిపుణులవద్దకి పంపేలా శిక్షణ ఇచ్చారు. ఢిల్లీ పార్లమెంట్, మెట్రో, ఐజిఐ ఎయిర్‌పోర్ట్ వంటి సున్నిత విభాగాల్లోని 21,000 మంది సిబ్బందికి మానసిక స్థితిగతుల స్క్రీనింగ్ జరిపారు. ఈ ప్రయత్నం వల్ల డిప్రెషన్, వివాహ సమస్యలు, ఆర్థిక ఒత్తిడి వంటి విషయాల్లోనూ కౌన్సెలింగ్ ద్వారా సహాయం అందింది. ముఖ్యంగా 2024–25లో సీఐఎస్ఎఫ్‌లో ఆత్మహత్యల సంఖ్య జాతీయ సగటు కన్నా తక్కువగా నమోదు కావడం ప్రాజెక్ట్ విజయం అని నిరూపిస్తోంది. దీని విజయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్ట్ మాన్ కొనసాగించాలని రెండు సంస్థల ప్రతినిధులు నిర్ణయించుకున్నారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంలాగే మిషన్ క్రిటికల్ అని సీఐఎస్ఎఫ్ డీజీ అన్నారు.

## జీ తెలుగు ప్రత్యేక కార్యక్రమం 'ప్రతిరోజూ పండగే'




రెట్టింపు వినోదాన్ని అందించడంతోపాటు ఎప్పటిక ప్పుడు ప్రత్యేక కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే జీ తెలుగు తాజాగా మిర్యాలగూడ వేదికగా అభిమానులకు అద్భుత అవకాశాన్ని అందించింది. స్నేహితుల దినోత్స వం సందర్భంగాజీ తెలుగు సీరియల్స్ 'పడమటి సంధ్యా రాగం', 'జగద్ధాత్రి', 'దీర్ఘసుమంగళీభవ' నటీనటులు తమ అభిమానులను నేరుగా కలిసేందుకు'ప్రతిరోజూ పండగే' పేరున ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించింది. అభిమాన ప్రేక్షకుల మధ్య కోలాహలంగా జరిగిన కార్యక్రమం 'ప్రతిరోజూ పండగే' ఈ ఆదివారం, ఆగస్టు3న రాత్రి 7గంటలకు మీ జీ తెలుగులో.. జీ తెలుగు ఇటీవల మిర్యాలగూడ వేదికగా ప్రముఖ నటీనటులతో'ప్రతిరోజూ పండగే' కార్యక్రమాన్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించింది. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జరిగిన ఈ కార్యక్రమం ఆదివారం జీ తెలుగులో ప్రసారం కానుంది. మీ అభిమాన యాంకర్ రవివ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రేక్షకులకు వినోదం పంచింది. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న 'పడమటి సంధ్యారాగం', 'జగద్ధాత్రి', 'దీర్ఘసుమంగళీభవ' సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారు. అద్భుత ప్రదర్శనలు, అభిమానుల కోలాహలంతో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఇరియా, రియాన్, పృథ్వీరాజ్ (శ్రీను), ప్రీతిశర్మ (ఆద్య), దీప్తిమన్నే (జగద్ధాత్రి), దర్శ్చంద్రప్ప (కేదార్), మహీగౌతమి (అహల్య), ప్రతాప్ (గౌతమ్), సాయికిరణ్ (రఘురామ్), జయశ్రీ (జానకి), మనోజ్ (శౌర్య), సౌందర్యరెడ్డి (రామలక్ష్మి)తోపాటు మరికొందరు నటీనటులు సందడి చేశారు. స్నేహంగొప్పతనాన్ని, తమ స్నేహితులతో గల అనుబంధాన్ని అభిమానులతో పంచుకున్నారు.

## జూలై 2025లో కియా ఇండియా 8% వృద్ధి



న్యూఢిల్లీ ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ అయిన కియా ఇండియా, జూలై 2025లో 22,135 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, ఇది జూలై 2024లో అమ్ముడైన 20,507 యూనిట్ల కంటే 8% పెరుగుదలను సూచిస్తుంది. కంపెనీ సంవత్సర–రోజుల అమ్మకాలలో బలమైన వృద్ధిని నమోదు చేసింది, గత సంవత్సరం ఇదే కాలంలో 146,644 యూనిట్లు అమ్ముడయ్యాయి, ఇది 11.45% పెరుగుదలను నివేదించింది. కియా ఇండియా చీఫ్ సేల్స్ ఆఫీసర్ జూన్సో చో మాట్లాడుతూ "మా స్థిరమైన అమ్మకాల పనితీరు భారతీయ కస్టమర్లు కియాపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అవసరాలను తీర్చే అధిక–నాణ్యత మరియు ఫీచర్–రిచ్ వాహనాలను అందించడంలో మా నిబద్ధత ద్వారా ఈ స్థిరత్వం నడపబడుతుంది. మా తాజా ఆఫర్ అయిన కారెన్స్ క్లావిస్ ఈవీ ఇప్పటికే దాని పనితీరు, శ్రేణి మరియు ఆచరణాత్మకతకు ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను పొందింది. కియాలో, దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్లతో బలమైన సంబంధాలను ఏర్పరచుకోవడం కొనసాగించే యాక్సెస్ చేయగల మరియు వినూత్నమైన మొబిలిటీ సొల్యూషన్లను సృష్టించడంపై మేము దృష్టి సారించాము." అన్నారు.

## జూలై 2025లో టయోటా కిర్లోస్కర్ మోటార్ 32,575 యూనిట్ల విక్రయం




టయోటా కిర్లోస్కర్ మోటార్ తన అమ్మకాల పనితీరును ఈ క్రింది విధంగా ప్రకటించింది: ఈ సందర్భంగా సేల్స్–సర్వీస్–యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్, వరీందర్ వాధ్వా మాట్లాడుతూ "జూలై 2025లో 32,575 యూనిట్లను విక్రయించడం ద్వారా 3% వృద్ధిని నివేదించడం మాకు సంతోషంగా ఉంది. మొత్తంమీద, మార్కెట్ ఆమోదం మాకు స్థిరంగా ఉంది, ఇది కస్టమర్–కేంద్రీకృత విధానానికి మా అచంచలమైన నిబద్ధతను బలపరుస్తుంది. రాబోయే నెలల్లో కీలకమైన వృద్ధి చోదకాలుగా ఉపయోగపడుతుందని మేము విశ్వసిస్తున్న మెరుగైన పరిధి ద్వారా అధిక నాణ్యత గల ఉత్పత్తులు మరియు మెరుగైన విలువ ఆధారిత సేవలతో మార్కెట్కు సేవలను అందించడంపై మా దృష్టి ఉంటుంది." అన్నారు.

## హైదరాబాద్ లో రంగిత ఐదవ స్టోర్ ఆరంభం



హైదరాబాద్ : స్టెల్లారో బ్రాండ్స్ (ఏస్వెక్టర్లో భాగం) కు చెందిన ఎథ్నిక్ వేర్ బ్రాండ్ అయిన రంగిత, సికింద్రాబాద్లోని మౌలా– అలీలోని ఏఎంఆర్ మాల్లో తమ తాజా రిటైల్ ఓమ్నిఛానల్ స్టోర్ను ప్రారంభించింది.ప్రారంభ ధర రూ. 399 నుండి తాజా, డిజైన్–ఆధారిత కలెక్షన్లను అందించడం ద్వారా మహిళల ఎథ్నిక్ వేర్ షాపింగ్ ను రంగిత పునర్నిర్వచిస్తోంది. కుర్తాలు మరియు సెట్ల నుండి బాటమ్స్ మరియు ఫెస్టివల్ వేర్ వరకు, ఈ స్టోర్ ఆధునిక భారతీయ మహిళ కోసం సమకాలీన–సమ్మిళిత –సాంస్కృతిక వార్డ్రోబ్ను తీర్చిదిద్దుతుంది, సంప్రదాయంతో లోతుగా మిళితమైనప్పటికీ నేటి శైలికి అనుగుణంగా ఉండేలా రూపొందించబడింది. "హైదరాబాద్లో మా కొత్త స్టోర్, కేవలం విస్తరణ కంటే ఎక్కువ. ఇది శైలి, సౌకర్యం , సరసమైన ధరలను కోరుకునే మహిళల నడుమ పెరుగుతున్న రంగిత యొక్క ఆదరణకు ప్రతి రూపంగా నిలుస్తుంది " అని స్టెల్లారో బ్రాండ్స్ సీఈఓ హిమాన్షు చక్రవర్తి అన్నారు.

## అమేజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ వచ్చేసింది




బెంగుళూరు ఎంతగానో ఎదురుచూసిన అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ తో మీకు ఇష్టమైన విధంగా కొనుగోలు చేసే స్వాతంత్ర్యాన్ని సంబరం చేయండి. మీరు మీ టెక్నాలజీని అప్ గ్రేడ్ చేయాలని కోరుకుంటున్నా, మీ వార్డ్ రోబ్ కు పునరుత్తేజం కలిగించాలని లేదా మీ ఇంటిని నవీకరించాలని కోరుకుంటుంటే గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ సేల్ మీకు కావలసిన అన్నింటని అందచేస్తుంది. లెవీస్, యుఎస్పిఏ, ఆపిల్, హెచ్పి, డెల్ మరియు లెనోవో వంటి భారతదేశంలోని అత్యంత ప్రియమైన బ్రాండ్స్ నుండి స్మార్ట్ ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, కిరాణా, గృహ అవసరాలు మరియు ఇంకా ఎన్నో వాటిలో కొత్త విడుదలలు మరియు గొప్ప డీల్స్ ను తనిఖీ చేయండి. స్థానిక కళాకారులు, అభివృద్ధి చెందుతున్న స్టార్టప్స్, మరియు మహిళలు నిర్వహించే వ్యాపారాలలో కూడా మీరు వివిధ రకాల ఉత్పత్తులు కనుగొనవచ్చు. ఎస్బిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ మరియు ఈఎంఐ లను వినియోగిస్తూ కస్టమర్లు 10% తక్షణ డిస్కౌంట్ ను పొందవచ్చు. అపరిమితంగా 5% క్యాష్ బాక్ మరియు రూ. 2,500 విలువ గల వెల్కం రివార్డ్స్ ను కూడా పొందడానికి ప్రైమ్ సభ్యులు తమ అమేజాన్ పే ఐసిఐసిఐ క్రెడిట్ కార్డ్ ను కూడా ఉపయోగించవచ్చు.

## ఎల్అండ్‌టీకి హిందుస్థాన్ జింక్ నుంచి పెద్ద ఒప్పందం

ఎల్అండ్‌టీకి చెందిన మినరల్స్ – మెటల్స్ విభాగం, హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ (వేదాంతా గ్రూప్) నుంచి రాజస్థాన్లో డేబరి సమెల్టర్ కాంప్లెక్స్‌లో స్థాపించనున్న కొత్త ప్లాంట్‌కు ఇంజినీరింగ్, ప్రోక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టును పొందింది. ఈ ప్లాంట్ సంవత్సరానికి 250 కెటిపిఎ సామర్థ్యంతో లీచింగ్, ప్యూరిఫికేషన్, సెల్‌హౌస్ యూనిట్‌ను నిర్మించనుంది. అదనంగా, 125 కెటిపిఎ జారోసైట్ సర్క్యూట్ కూడా ఏర్పాటవుతుంది, దీని ద్వారా అత్యుత్తమ గ్రేడ్ జింక్ క్యాథోడ్స్ (99.995% జెడ్) ఉత్పత్తి చేయబడతాయి.

ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బాధ్యతలలో డిజైన్, ఇంజినీరింగ్, ముడి సరఫరా, ప్లాంట్ ఏర్పాటు మరియు కమిషనింగ్ సేవలతో పాటు, కల్సైన్ స్టోరేజ్, లీచింగ్, ప్యూరిఫికేషన్, ఎలక్ట్రోవినింగ్ (జంబో సెల్‌హౌస్) ప్లాంట్‌తో సహా అనుబంధ సదుపాయాలు, వంటి యుటిలిటీస్, ఈటీపీ ఆర్ఓ–జెడ్ఎల్‌డి, విద్యుత్ వ్యవస్థలు, మరియు ఆటోమేషన్ వ్యవస్థలు కూడా ఉన్నాయి. ఈ కాంట్రాక్ట్ ద్వారా హిందుస్థాన్ జింక్‌తో మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సంబంధాన్ని లార్సన్ %ఽ% టూబ్రో మరింత బలపరిచింది. ఎల్అండ్‌టీ మినరల్స్ %ఽ% మెటల్స్ విభాగం మైనింగ్, ఖనిజాల ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్ ఉత్పత్తులు, మెటీరియల్ హ్యాండ్లింగ్ రంగాలలో విశ్వసనీయ–ంమైన సంపూర్ణ ఈపీసీ పరిష్కారాలను అందిస్తోంది. ఒడిశాలోని కాన్సబహాల్ మరియు తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న తయారీ కేంద్రాల ద్వారా, మైనింగ్, సిమెంట్, స్టీల్, ఫర్టిలైజర్స్, పోర్ట్స్ వంటి పరిశ్రమలకు చౌక ధరల వద్ద సమగ్ర ఉత్పత్తుల పరిష్కారాలను అందిస్తుంది. లార్సెన్ %ఽ% టూబ్రో అనేది ఈపీసీ ప్రాజెక్ట్‌లు, హై–టెక్ తయారీ మరియు సేవలలో నిమగ్నమై ఉన్న యుఎస్డి 30 బిలియన్ల భారతీయ బహుళజాతి సంస్థ, ఇది బహుళ భౌగోళిక ప్రాంతాలలో పనిచేస్తుంది. బలమైన, కస్టమర్–కేంద్రీకృత విధానం మరియు అత్యున్నత స్థాయి నాణ్యత కోసం నిరంతర అన్వేషణ ఎనిమిది దశాబ్దాలుగా దాని ప్రధాన వ్యాపార రంగాలలో నాయకత్వాన్ని సాధించడానికి మరియు నిలబెట్టుకోవడానికి వీలు కల్పించాయి.

# మరో 15 సీట్లు రాకపోయుంటే మోడీ ప్రధాని కాకపోయేవారు

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ-2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగిందని పునరుద్ఘాటన**



**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల సంఘం పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఎన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ చాలా తక్కువ మెజారిటీతో మూడోసారి ప్రధానిగా గెలుపొందారని అన్నారు. మరో 15 సీట్లు రాకపోయుంటే మోదీ ప్రధాని కాకపోయేవారని పేర్కొన్నారు. భాజపాకు ప్రయోజనం చేకూర్చడానికి ఎన్నికల సంఘం ఓట్ల దొంగతనంలో పాలుపంచుకుందని ఆరోపించారు. 2014 నుంచి ఏదో తప్పు జరుగుతోందని తనకు అనిపిస్తోందని.. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పైనా అనుమానాలు ఉన్నాయని వార్షిక లీగల్ కాన్‌క్లేవ్ 2025లో మాట్లాడుతూ రాహుల్ అన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో అవకతవకలపై తాము దర్యాప్తు చేస్తున్న సమయంలో ఓ తేలిందని రాహుల్ వెల్లడించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగిందని పునరుద్ఘాటించారు. ఎన్నికల దుర్వినియోగానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమవద్ద ఉన్నాయని..

లోక్‌సభ ఎన్నికల్లో రిగ్గింగ్ ఎలా జరిగిందనే విషయాన్ని త్వరలోనే తాము ప్రజల ముందు నిరూపిస్తామని పేర్కొన్నారు. తాము బయటపెట్టే నిజంతో ఈసీ పునాదులు కదిలిపోతాయన్నారు. ఓట్ల కుంభకోణంలో పాల్గొన్న ఎన్నికల కమిషన్ అధికారులు పదవీవిరమణ చేసినా కూడా వారిని వదలమని హెచ్చరించారు.

శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్‌పై విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి నియోజకవర్గ ఓటరు జాబితాలో 6.5 లక్షల మంది ఓటర్లలో 1.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నట్లు పాల్పడుతోందని ఆరోపించిన ఆయన.. దాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. కాగా ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని.. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తెలిపింది.

# అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్

**ఎఫ్ 35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్ - కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు విముఖత - ట్రంప్ రివెంజ్ టారిఫ్లకు ప్రతీకారంగానే ఈ చర్యలు?**



**న్యూఢిల్లీ :** భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్నఅమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఎఫ్-35 విమానాల కొనుగోలుపై భారత్ ఆసక్తి చూపడం లేదని బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

**టారిఫ్ వార్ ఎఫెక్ట్**

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు, పెనాల్టీ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వివాదానికి తెరలేపారు. ఈ చర్యలతో అసంతృప్తితో ఉన్న భారత్ రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో ముందుకువెళ్లాలనుకోవడం లేదని బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ట్రంప్ సుంకాలకు భారత్ తక్షణమే దీటుగా బదులిచ్చే యోచన చేయడం లేదని, అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగించాలని కోరుకుంటోందని ఆ కథనంలో వెల్లడించింది. అయితే కొత్త రక్షణ ఒప్పందాలను భారత్ ఆమోదించే అవకాశం లేదని తెలుస్తోంది. %ఫ్%-35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆసక్తి లేదని అమెరికా అధికారులకు భారత్ చెప్పినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ పరిణామంతో భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తోన్న అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు.

**స్వదేశీ యుద్ధ విమానాల తయారీపై భారత్ దృష్టి!**

స్వదేశీ పరిజ్ఞానం, దేశీయ తయారీపై దృష్టి పెట్టడమే అమెరికా డీల్‌పై భారత్ ఆసక్తి చూపకపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. దేశీయంగా రక్షణ పరికరాలను సంయుక్తంగా తయారు చేయడం, రూపొందించడంపై దృష్టి సారించే ఒప్పందాలపైనే ఇండియా ఎక్కువ ఆసక్తి చూపుతుందని రక్షణశాఖ అధికారులు వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞాన భాగస్వామ్యం, స్థానికంగా తయారీ, స్వదేశీ సామర్థ్య అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని వారు చెప్పినట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా, శత్రుభీకరమైన ఎఫ్-35 యుద్ధవిమానాలను విక్రయించేందుకు యూఎస్ అంగీకరించింది .మోదీతో భేటీ అనంతరం ట్రంప్ డీల్‌పై ప్రకటన చేశారు.

**భారత్కు రష్యా బంపర్ ఆఫర్!**

ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కీలకమైన కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఈ జులైలో ఎస్‌యు -57 ఈ, ఎస్‌యు -35 ఎం మల్టీరోల్ ఎయిర్ సుపీరియారిటీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది. ఇందులో భాగంగా భారత్‌లోనే తయారు చేసుకునేందుకు ఎస్‌యు -57ఈ యుద్ధ విమానానికి సంబంధించి పూర్తి సాంకేతికత బదిలీ చేస్తామని రష్యా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను రష్యన్ రక్షణ సంస్థ రోస్టెక్, విమానాల తయారీ సంస్థ సుఖోయ్ సమర్పించాయి. వచ్చే మూడు నాలుగేళ్లలో 20 నుంచి 30 వరకు ఎస్‌యు -57ఈ యుద్ధ విమానాల డెలవరీ చేసేలా ప్రతిపాదన చేశాయి. తర్వాత స్థానికంగా 2030 నాటికి 70 నుంచి 100 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసుకోవచ్చు. అంతేకాదు క్షీణిస్తున్న భారత స్క్వాడ్రన్ బలాన్ని తిరిగి పెంచేందుకు ఎస్‌యు -35 ఎం ఎయిర్‌కాఫ్ట్‌లను ఇచ్చేందుకు కూడా రష్యా ప్రతిపాదించింది. ఇప్పటికే నాసిక్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారీ కేంద్రంలో 220కి పైగా ఎస్‌యు -30 ఎంకెఎల్ విమానాలను తయారు చేశారు. తాజా డీల్‌కు భారత్ అంగీకరిస్తే స్థానికీకరణ రేటు 60 శాతానికి చేరే అవకాశం ఉంది.

# పాక్-బంగ్లా వైమానిక దళ రహస్య ఒప్పందం..?

**ఇస్లామాబాద్, ఢాకాల మధ్య సైనిక భాగస్వామ్యం వేగవంతం**

**బంగ్లాదేశ్ ఎలైట్ 1 పారా కమాండో బెటాలియన్‌కు ప్రత్యేక ఆయుధాల బదిలీ**

**బంగ్లా దళాలకు పాక్ సైనిక శిక్షణ ఇవ్వడానికి చర్యలు-అప్రమత్తమైన భారత్ అధికార గణం**



**న్యూఢిల్లీ :** షేక్ హసీనా తన పదవి కోల్పోయిన తర్వాత తాత్కాలిక సారథి నేతృత్వంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. భారత్‌కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తోంది. ఆ దేశంతో వాణిజ్య, స్నేహ సంబంధాలను ఏర్పరుచుకుంటోంది. మరోవైపు బంగ్లాదేశ్, పాకిస్థాన్ సైన్యాల మధ్య సంబంధాలు బలపడటాన్ని దిల్లీ గమనిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో భారత నిఘా వర్గాలకు కీలక సమాచారం అందింది. పాకిస్థాన్ , బంగ్లాదేశ్ వైమానిక దళ అధికారులు ఏప్రిల్ 15 నుంచి 19 వరకు రహస్య చర్చలు చేపట్టినట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది. దీంతో ఇస్లామాబాద్, ఢాకాల మధ్య సైనిక భాగస్వామ్యం వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలుస్తోంది.

ఈ రహస్య సమావేశంలో ఇరుదేశాల వైమానిక దళ చీఫ్‌లు డ్రోన్ యుద్ధం, వ్యూహాత్మక కమ్యూనికేషన్లు, అంతరిక్ష కార్యకలాపాలు, సైబర్ సెక్యూరిటీ సిస్టమ్, ప్రపంచ రాజకీయ పరిస్థితులు మొదలైన విషయాల గురించి ) చర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా డ్రోన్ స్వార్మింగ్, అటానమస్ ఎయిర్ కంబాట్ సిస్టమ్‌లకు కీలకమైన మాడ్యులర్, అన్‌మ్యాన్డ్ మిషన్ ట్రైనర్స్ సిమ్యులేటర్‌ల ఉమ్మడి అభివృద్ధిపై వీరు ప్రధానంగా దృష్టిపెట్టినట్లు సమాచారం.

కాగా చైనా సహాయంతో తన డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను పాకిస్థాన్ మెరుగుపరుచుకుంటున్న విషయం తెలిసిందే. ఈ కార్యాచరణ పరిజ్ఞానాన్ని దాయాది దేశం ఢాకాకు కూడా బదిలీ చేస్తున్నట్లు భారత నిఘా వర్గాలు భావిస్తున్నాయి.

బంగ్లాదేశ్ ఎలైట్ 1 పారా కమాండో బెటాలియన్‌కు ప్రత్యేక ఆయుధాలను బదిలీ చేయడం, బంగ్లా దళాలకు పాక్ సైనిక శిక్షణ ఇవ్వడానికి చర్యలు, పాక్ నుంచి అబ్దాలీ స్వల్పశ్రేణి క్షిపణులను, తుర్కియే నుంచి బంగ్లాదేశ్ యుద్ధ ట్యాంకులనూ కొనుగోలు చేయడం వంటి విషయాలపై ఇరుదేశాలు ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా కూడా ఇస్లామాబాద్-బంగ్లా మధ్య పలు చర్చలు జరిగినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి.

ఇందులోభాగంగా బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్‌ను పదవి నుంచి తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు పలు కథనాలు వెలువడుతున్నాయి. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి. సరిహద్దు ప్రాంతాల్లో రక్షణను మరింత పెంచడం, ఆయుధ సంపత్తిని పెంపొందించడానికి భారత రక్షణ, సైనిక వర్గాలు చర్యలు తీసుకుంటున్నాయి.

# ఎలక్షన్లలో నేనెలా పోటీ చేయాలి?'

**'ఓటర్ లిస్టులో నా పేరు లూనే లేదు - ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కీలక వ్యాఖ్యలు! ఈసీ వెబ్సైట్లో పేరు కనిపించడంలేదని ఆరోపణ!**

**బిహార్ వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్లు తొలగించారన్న ఆర్జేడీ నేత**



**న్యూఢిల్లీ :** కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో తన పేరు లేదని ఆర్జేడీ నేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఈసీ వెబ్‌సైట్‌లో ఎపిక్ నంబర్‌ను నమోదు చేస్తే తన పేరు కనిపించడం లేదని తెలిపారు. ఓటరు జాబితాలో తన పేరు లేకపోతే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలనని ప్రశ్నించారు. పట్నాలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ అధికారి తన వద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారని, అయినా తన పేరు ఓటరు జాబితాలో లేదని అన్నారు. బిహార్ వ్యాప్తంగా 65 లక్షల మంది ఓటర్లు తొలగించారని ఆయన ఆరోపించారు.

ఈసీ తమకు పంపిన ముసాయిదా ఓటరు జాబితాలో ఎక్కడా ఓటరు చిరునామా, బూత్ నెంబర్, ఎపిక్ నంబర్లు లేవని తేజస్వీ యాదవ్ తెలిపారు. ఫలితంగా ఓటరు జాబితా నుంచి ఎవరి పేరును తొలగించారో కనుగొనడం కష్టంగా మారిందని చెప్పారు. తాను అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలని ప్రశ్నించారు. ఎస్ఐఆర్ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20వేల నుంచి 30వేల వరకు ఓటర్లను తొలగించాలని ఆయన ఆరోపించారు.

**తేజస్వీ యాదవ్ ఆరోపణలను ఖండించిన ఈసీ!**

మరోవైపు, తేజస్వీ యాదవ్ ఆరోపణలను ఈసీ ఖండించింది. ముసాయిదా ఓటరు జాబితాలో తేజస్వీ యాదవ్ పేరు ఉందని స్పష్టం చేసింది. అందుకు సంబంధించిన కాపీని విడుదల చేసింది.

ఆర్జేడీ నేత బహుశా తన పాత ఈపీఐసీ నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని తెలిపింది. అందుకే ఆయన పేరు జాబితాలో కన్పించకపోయి ఉండొచ్చని ఈసీ వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పూర్తవడంతో ఈసీ ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబరు 1 వరకు ఈసీ గడువు కల్పించింది. ఈ ఏడాది చివర్లో బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# పాతాళ లోకంలో దాగినా వదలబోం..

**పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేసిన ప్రధాని- ఆపరేషన్ సిందూర్తో ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి-మళ్లీ దాడి చేస్తే మాత్రం మీరు మిగలరు-మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలతో సమాధానం ఇస్తాం-వారణాసిలో పర్యటించిన ప్రధాని మోదీ**




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ తన రుద్ర రూపాన్ని ప్రదర్శించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్పై దాడి చేసే వారిని పాతాళంలో ఉన్నా వదిలే ప్రసక్తి లేదనే సంకేతం ఇచ్చిందని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీర్వాదంతో పహల్గాం ఉగ్రదాడిలో జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకున్నామని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో ప్రధాని మోదీ వారణాసిలో రూ. 2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ మేరకు మాట్లాడారు.

'పహల్గాం దాడిలో 26 మంది అమాయక పౌరులను నిర్దాక్షిణ్యంగా చంపారు. నా కుమార్తెల సిందూరానికి ప్రతీకారం తీర్చుకుంటానని నేను ప్రతిజ్ఞ చేశా. ఆ మహాదేవ్ ఆశీర్వాదంతో దానిని నెరవేర్చాను. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని మహాదేవ్ పాదాలకు అంకితం చేస్తున్నా. శివుడు మంగళకరమైనవాడు. కానీ ఉగ్రవాదం తలెత్తినప్పుడు ఆ మహాదేవుడు రుద్ర రూపం ధరిస్తాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతదేశం కూడా అదే రుద్ర రూపాన్ని ప్రపంచానికి చూపింది. 140 కోట్ల మంది ప్రజల ఐక్యతే ఆపరేషన్ సిందూర్కు బలంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో మనం అభివృద్ధి చేసిన స్వదేశీ క్షిపణులు, డ్రోన్లు, గగన రక్షణ వ్యవస్థలు ఎంత బలంగా ఉన్నాయో ప్రపంచం చూసింది. మన బ్రహ్మోస్ క్షిపణి వల్ల పాక్ ప్రజలు నిద్రపట్టక భయపడుతున్నారు' అని ప్రధాని మోదీ అన్నారు.

**'ఆపరేషన్ సిందూర్ పట్ల కాంగ్రెస్ గర్వపడటం లేదు'**

పాక్‌లోని ఉగ్ర స్థావరాలను భారత్ ధ్వంసం చేయగలిగిందన్న విషయాన్ని కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ప్రధాని మోదీ విమర్శించారు. 'ఆపరేషన్ సిందూర్ పట్ల గర్వపడటం లేదా? పాక్లోని ఉగ్రస్థావరాలను నాశనం చేయడంలో భారత విజయం పట్ల గర్వించకపోతే ఏం చేస్తారు?' అని ప్రధాని మోదీ అన్నారు. మన డ్రోన్లు, క్షిపణులు పాక్ స్థావరాలను ఎలా ధ్వంసం చేశాయో మీరు చూసే ఉంటారు. కొన్ని వైమానికి స్థావరాలు ఇంకా కోలుకోలేని స్థితిలో ఉన్నాయి. పాక్ బాధపడటం సహజమే, కానీ ఆశ్చర్యకరం ఏమిటంటే, కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ నేతలూ దీనిని తట్టుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ మన జవాన్ల ధైర్యాన్ని తక్కువచేసి, ఆపరేషన్ సిందూర్ను తమాషా అని అభివర్ణించడం తగదు. సిందూర్ అనేది మా చెల్లెమ్మల పవిత్ర గుర్తు. దానిని ఎవరూ అపహాస్యం చేయలేరు" అని ప్రధాని మోదీ తెలిపారు.

**దేశీయ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలి: మోదీ**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అస్థిరత నెలకొందని ప్రధానినరేంద్ర మోదీ అన్నారు. అన్ని దేశాలు వారి స్వప్రయోజనాలపై దృష్టి సారించి ముందుకు వెళుతున్నాయని చెప్పారు. ఈ దిశలోనే పౌరులు కూడా దేశీయంగా ఉత్పత్తి చేసిన వస్తువులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. 'ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో అస్థిరత నెలకొంది. అన్ని దేశాలు వారి స్వప్రయోజనాలపై దృష్టి సారించాయి. కాబట్టి ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. దేశ ప్రజల విషయంలో మనకు ప్రత్యేక వ్యూహం ఉంది. ఈ విషయాన్ని మోదీ మాత్రమే కాదు దేశ ప్రజలంతా ప్రపంచానికి చాటిచెప్పాలి. దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలంటే రాజకీయ పార్టీలు, రాజకీయ నేతలు తమ స్వార్థాన్ని వీడి దేశ ప్రయోజనాల కోసం ప్రజల్లో ఐక్యతా భావనను కలిగించాలి. మనమంతా స్వదేశీ సంకల్పాన్ని తీసుకోవాలి. మనం ఏ వస్తువు కొనుగోలు చేసినా దాని తయారీ వెనుక భారతీయుల కష్టం ఉండాలి' ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**ఈ విజయాన్ని సహించలేకపోతున్నారు**

ఆపరేన్ సింధూర్ విజయాన్ని ప్రశ్నించిన విపక్షాలపై మోదీ విరుచుకుపడ్డారు. కొందరు మన దేశంలోనే ఈ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. "కళ్లముందు అన్యాయం, ఉన్మాదం జరుగుతుంటే ఆ మహాదేవుడు తన రుద్రరూపాన్ని చూపిస్తాడు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత రుద్ర రూపాన్ని ప్రపంచం చూసింది. మనతో పెట్టుకుంటే పాతాళలోకంలో ఉన్నా వదిలిపెట్టబోమని రుజువు చేశాం. కానీ, సిందూర్ విజయం కొందరికి మింగుడుపడటం లేదు. పాక్ ఉగ్ర స్థావరాల ధ్వంసమైతే కాంగ్రెస్, దాని మిత్ర పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. అందుకే మన భద్రతా దళాలను అవమానిస్తున్నాయి. అసలు ఆపరేషన్ పేరు కూడా వారికి సమస్యగా మారింది. 'సిందూర్'ను తమాషా అని ఎవరైనా అనగలరా? అలా అనడం నిజంగా సిగ్గుచేటు" ప్రధాని దుయ్యబట్టారు. కాంగ్రెస్, దాని బృందం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం చూసి కలత చెందుతున్నారు. మీకు ఆపరేషన్ సింధూర్ గురించి గర్వంగా లేదా? మన డ్రోన్లు, మిసైళ్లు ఎంత ఖచ్చితంగా ఉగ్ర స్థావరాలను నాశనం చేశాయో చూశారా? పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయని ఎద్దేవా .

# అణు జలాంతర్గాములను మోహరించండి

**సైన్యానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు-రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ వ్యాఖ్యలపై స్పందన**

**రెచ్చగొట్టే లా మెద్వెదేవ్ మూరపు వ్యాఖ్యలంటూ ఆగ్రహం**



**వాషింగ్టన్ :** రష్యా-అమెరికా మధ్య చెలరేగిన మాటలయుద్ధం చినికిచినికి గాలివానలా మారే సూచనలు కనిపిస్తున్నాయి. రష్యా మాజీ అధ్యక్షుడు డిమిత్రి మెద్వెదేవ్ చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా రష్యా సమీపంలో 2 అణు జలాంతర్గాములను మోహరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ సైన్యాన్ని ఆదేశించారు. పదాలు చాలా ముఖ్యమని కొన్నిసార్లు అవి ఊహించని పరిణామాలకు దారితీస్తాయని ట్రూత్‌సోషల్‌లో పెట్టిన పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ వ్యాఖ్యలపై రష్యా పార్లమెంట్ సభ్యుడు వోడోలాట్స్కీ స్పందిస్తూ, తమ వద్ద తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని పేర్కొన్నారు.

మెద్వెదేవ్ చేసినవి మూర[illegible]పు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు అని ట్రంప్ అన్నారు. తమను అవి చర్యలకు ప్రేరేపించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే వాటిని సన్నద్ధమయ్యేందుకు ఇలా చేసినట్లు తెలిపారు. మాటలు కూడా ముఖ్యమేనని, వాటివల్ల కొన్నిసార్లు అవాంఛిత పరిణామాలు తలెత్తవచ్చుని చెప్పారు. అయితే, ప్రస్తుత పరిణామాలు అలాంటిది కాకూడదని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

దీనిపై రష్యా పార్లమెంట్ సభ్యుడు వోడోలాట్స్కీ స్పందించారు. తమ వద్ద కూడా వద్ద కూడా తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈమేరకు పలు మీడియాల్లో కథనాలు వస్తున్నాయి. మెరికాను ఎదుర్కొనేందుకు తమవద్ద కూడా తగినన్ని అణు జలాంతర్గాములు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంకా చెప్పాలంటే మహాసముద్రాల్లో యూఎస్ జలాంతర్గాముల సంఖ్య కంటే తమవి చాలా ఎక్కువని అన్నారు. వారు మోహరించినవి తమ జలాంతర్గాముల నియంత్రణలో ఉన్నాయన్నారు. కాబట్టి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలకు ప్రతిస్పందించాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. భారత్, రష్యాలవి చనిపోయిన ఆర్థికవ్యవస్థలని అభివర్ణించిన ట్రంప్, వారం క్రితం సుంకాలు, జరిమానా ప్రకటనలు చేశారు. ఆ ప్రకటనపై పుతిన్‌కు అత్యంత సన్నిహితుడు మెద్వెదేవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. డెడ్ఎకానమీ వ్యాఖ్యలకు ప్రతీకారంగా రష్యా డెడ్ హ్యాండ్‌ను ట్రంప్ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. తమకు ముప్పు ఏర్పడితే ఆటోమేటిక్‌గా అమెరికాపైకి అణ్వస్త్రాలు దూసుకెళ్లేలా డెడ్‌హ్యాండ్ వ్యవస్థను సోవియట్ యూనియన్ తయారుచేసిందన్నారు. డెడ్‌హ్యాండ్‌ను గుర్తుపెట్టుకోవాలన్న మెద్వెదేవ్ వ్యాఖ్యలు ట్రంప్‌కు కోపం తెప్పించాయి.

# చనిపోయిన అరుణ్ జైట్లీ బెదిరించారా?

**మళ్లీ పప్పులో కాలేసిన రాహుల్ గాంధీ..**

**వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడితే జైట్లీ బెదిరించారంటూ వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ :** "వ్యవసాయ చట్టాలను'' వ్యతిరేకించినందుకు దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీ తనను బెదిరించాడని రాహుల్ గాంధీ అన్నారు. తనను బెదిరించడానికి బీజేపీ జైట్లీని తన వద్దకు పంపిందని శనివారం ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణల్ని బీజేపీ తిప్పికొట్టింది.ఆ సమయంలో అరుణ్ జైట్లీ బతికేలేరనే విషయాన్ని కాంగ్రెస్ నేత మరిచిపోయారని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ లీగల్ సెల్ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తే, ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని జైట్లీ తనను హెచ్చరించారని ఆయన పేర్కొన్నారు. "నేను వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పుడు నాకు గుర్తుంది. ఆయన ఇప్పుడు ఇక్కడ లేరు. నేను నిజంగా చెప్పకూడదు. కానీ నేను చెబుతున్నాను. అరుణ్ జైట్లీ-జీని నన్ను బెదిరించడానికి నా దగ్గరకు పంపారు. మీరు ఇదే మార్గంలో కొనసాగితే, ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడితే, మేము మీకు వ్యతిరేకంగా చర్య తీసుకోవలసి ఉంటుంది" అని అన్నారని రాహుల్ గాంధీ చెప్పారు. ఆ సమయంలో "మీరు ఎవరితో మాట్లాడుతున్నారో మీకు తెలియని అనుకుంటున్నాను. మేము కాంగ్రెస్ మనుషులం, పిరికివాళ్లం కాదు, మేము ఎవరి తలొగ్గం, బ్రిటీష్ వారు మమ్మల్ని వంచలేకపోయారు. మీరు ఎవరు..?" అని అన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. అయితే, ఈ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాల్వియా మాట్లాడుతూ.. రాహుల్ గాంధీవి తప్పుదారి పట్టించే ప్రకటన అని అన్నారు. "2020లో వ్యవసాయ చట్టాలు వచ్చాయి. అరుణ్ జైట్లీ 24 ఆగస్టు, 2019లో మరణించారు. వ్యవసాయ బిల్లుల ముసాయిదా 2020 జూన్ 3న కేంద్ర కేబినెట్ ముందుకు వచ్చాయి. చట్టాలు సెప్టెంబర్ 2020లో అమలు చేయబడ్డాయి" అని మాల్వియా చెప్పారు. అరుణ్ జైట్లీ, రాహుల్ గాంధీని సంప్రదించారు, బెదిరించారనేది పూర్తిగా అబద్ధమని బీజేపీ తిప్పికొట్టింది.

# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు

**ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానంలో శిక్ష ఖరారు**



**బాధితురాలికి రూ.7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశం**

**న్యూఢిల్లీ :** ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన కేసులో హాసన మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కు జీవిత ఖైదు పడింది. దీంతోపాటు రూ. 10లక్షల జరిమానా విధిస్తూ బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక న్యాయస్థానం శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి రూ. 7లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. ఇటీవల విచారణను పూర్తి చేసిన న్యాయమూర్తి సంతోష్ గజానన హెగ్డే.. రేవణ్ణను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే.

అంతకుముందు ఇదే కేసులో తనకు తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని మాజీ ఎంపీ వేడుకున్నాడు. ఆ సమయంలో అతడు బిగ్గరగా ఏడ్చాడు. ఆగస్టు 1న తీర్పు ప్రకటించిన తర్వాత కూడా ప్రజ్వల్ కన్నీరుమున్నీరుగా విలపించాడు.

న్యాయస్థానం నుంచి బయటకు వచ్చిన అనంతరమూ వెక్కివెక్కి ఏడ్చాడు. కేఆర్ నగరకు చెందిన మహిళ 2024 ఏప్రిల్ 28న హొళెనరసీపుర ఠాణాలో ప్రజ్వన్ రేవణ్ణపై ఫిర్యాదు చేయడంతో ఆయనపై అత్యాచారం కేసు నమోదు చేసింది.

గన్నిగడ ఫాంహౌస్‌లో తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు (47) తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మరికొన్ని అత్యాచార కేసులు ప్రజ్వల్‌పై నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా 14 నెలలుగా ప్రజ్వల్ కారాగారంలో విచారణ ఖైదీగా ఉండగా తాజాగా శిక్ష ఖరారైంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
3 ఆగస్టు 2025




# అభివృద్ధిలో ఏపీ దూసుకు పోతోంది

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

మంగళగిరి: అభివృద్ధిలో ఏపీ ప్రభుత్వం దూసుకుపోతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇవాళ రాష్ట్రానికి శుభదినమని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని, అదే రోజు రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. మంగళగిరి వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రంలోని దాదాపు రూ. 5వేల కోట్ల విలువైన జాతీయ రహదారులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ వల్ల అన్ని రంగాల్లో ముందుకెళు తున్నామన్నారు."రోడ్ల బడ్జెట్ను రూ.3 లక్షల కోట్లకు తీసుకెళ్లిన ఘనత గడ్కరీదే. ఆయన చొరవతోనే రోజుకు దేశవ్యాప్తంగా 30 కి.మీ హైవే నిర్మాణం జరుగుతోంది.

పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కుకు కేంద్రం అండగా నిలబడింది. విశాఖ రైల్వే జోన్కు అడుగులు వేగంగా పడుతున్నాయి. గతంలో చేయలేని అభివృద్ధిని ఇవాళ ఎలా చేస్తున్నామో ప్రజలు ఆలోచించాలి. రాష్ట్ర భవిష్యత్తు తొక్కుకుంటూ వెళ్లే నాయకులతో జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం జరగాలి. మొక్క నాటి పెద్దదై ఫలాలు ఇచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మంచి చెట్టును కసాయికి అప్పగిస్తే మొత్తం చెట్టునే తొలగిస్తాడు.

ఈ విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. రోడ్ల అభివృద్ధిపై అనేక కార్యక్రమాలు ఆధారపడి ఉంటాయి. రాష్ట్రంలో 28 రోడ్ల ప్రాజెక్టులు తలపెట్టాం. అవన్నీ నిర్ణీత సమయంలో పూర్తవుతాయి.సీఎం చంద్రబాబు తీసుకొచ్చిన పీ-4 కేవలం ఆంధ్రప్రదేశ్లోనే కాదు.. గడ్కరీ దగ్గర కూడా ఉంది.

ఆయన పాజిటివ్, ప్రోయాక్టివ్, ప్రాక్టికల్, పీస్ఫుల్ (పీ-4) కేంద్ర మంత్రి. ఆయన వద్దకు వెళ్లినవారు నవ్వుకుంటూ బయటకు వస్తారు. పదేళ్లుగా నితిన్ గడ్కరీ పని చూసి చాలా ప్రభావితమయ్యా. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు ఉంటే ఇప్పుడు 162 అయ్యాయి" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# మెరుగవుతున్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ

**● గణనీయంగా పెరుగుతున్న జీఎస్టీ ఆదాయం ● 46 శాతం పెరిగిన రిజిష్ట్రేషన్ శాఖ ఆదాయం**
**● జగన్ హయాంలో అప్పుల ఊబిలోకి ఏపీ ● ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "ఆర్థిక పరంగా రాష్ట్రం మళ్లీ అభివృద్ధి మార్గంలోకి వస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన సంకల్ప బలంతో, విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్నాం. దీనికి నిదర్శనం తాజాగా విడుదలైన జీఎస్టీ గణాంకాలు" అని పేర్కొన్నారు.

**జీఎస్టీ ఆదాయాల్లో 14 శాతం వృద్ధి.. విశ్వసనీయంగా మారుతున్న పాలన :**
ఆగస్టు 1న కేంద్రం విడుదల చేసిన జీఎస్టీ గణాంకాల ప్రకారం, 2025 జులై నెలలో రాష్ట్ర జీఎస్టీ ఆదాయం రూ. 3803 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది అదే నెలలో నమోదైన రూ. 3346 కోట్లతో పోలిస్తే 14 శాతం అధికం. అంతేకాకుండా, గత నెల (2025 జూన్)తో పోలిస్తే కూడా రాష్ట్ర జీఎస్టీ ఆదాయం 6 శాతం పెరిగింది. ఈ పెరుగుదల సరళంగా కనబడుతున్నా, దీని వెనుక ప్రజల విశ్వాసం, ప్రభుత్వ విధానాల ప్రభావం దాగి ఉంది. ఇది మామూలు సంఖ్యల వృద్ధి కాదు. ఇది పాలన మీద ప్రజలకు తిరిగి వచ్చిన నమ్మకాన్ని సూచిస్తుంది. బహుళ పారదర్శక విధానాల అమలు, అవినీతిముక్త పాలన - ఇవన్నీ కలిసి ఈ ఆదాయ వృద్ధికి కారణం" అని విజయ్ కుమార్ వివరించారు.

**వైసీపీ తప్పుదారి పట్టించే ప్రచారం.. గణాంకాలతో చెల్లాచెదురు :**
మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటీవల జూన్ నెలకు సంబంధించిన కాగ్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని చేసిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ ఖండించింది. "సాక్షిలో పేజీ నిండా వార్తలు పెట్టి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని తప్పుడు ప్రచారం చేశారు. కానీ, జీఎస్టీ గణాంకాలు వాస్తవం ఏమిటో అని అందరికి స్పష్టంగా చూపిస్తున్నాయి" అని అన్నారు. జగన్ టీం గణాంకాల్ని ఆకృత్యంగా వక్రీకరించేందుకు లను విడదీసి చూపుతూ ప్రజల్ని దారి తప్పించే ప్రయత్నం చేసిందని ఆయన మండిపడ్డారు. "2024-25 మొదటి త్రైమాసికంతో పోలిస్తే, 2025%-%26 మొదటి త్రైమాసికంలో ఆదాయం రూ. 8286 కోట్ల నుంచి రూ. 7914 కోట్లకు తగ్గిందని చెప్పడం పూర్తిగా తప్పుడు భాష్యం. ఏడాదిపాటు మొత్తం గణాంకాలపై సమగ్ర దృష్టి లేకుండా, తాత్కాలిక తగ్గుదలల్ని చూపించి అపోహ కలిగించడమే వారి లక్ష్యం" అని విమర్శించారు.

**స్టాంపులు, రిజిస్ట్రేషన్ఆదాయాల్లో 46% వృద్ధి :**
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మరో కీలక సూచికగా నిలిచే స్టాంపులు, రిజిస్ట్రేషన్ ఆదాయాల్లో 2024 తొలి త్రైమాసికంలో రూ. 1819 కోట్లు ఉండగా, 2025లో అదే మూడు నెలల్లో రూ. 2661 కోట్లకు పెరిగింది. ఇది ఏకంగా 46 శాతం వృద్ధి. "ఇది ప్రజల్లో కొనుగోలు సామర్థ్యం పెరుగుతోందని, ఆర్థిక ఆత్మవిశ్వాసం మళ్ళీ నెలకొంటోందని చూపిస్తోంది" అని తెలిపారు. "ఒకవేళ జగన్ చెప్పినట్టు ఎన్నికల సంవత్సరం అయినందున 2024లో ఆదాయం తక్కువ అని ఒప్పుకుంటే, అదే జీఎస్టీకి ఎందుకు వర్తించకూడదు? ప్రజలపై ఖర్చు పెరిగితే అది మళ్లీ ప్రభుత్వ ఆదాయంగా మారుతుంది కదా? అది మౌలిక ఆర్థిక సిద్ధాంతం" అని ప్రశ్నించారు.

**అప్పుల విషయంలోనూ జాగ్రత్తగా :**
తాజా గణాంకాల ప్రకారం, 2025 ఏప్రిల్%-%జులైలో కూటమి ప్రభుత్వం చేసిన అప్పులు రూ. 42,693 కోట్లు మాత్రమే. అదే కాలంలో 2024లో వైసీపీ ప్రభుత్వం రూ.43,052 కోట్లు అప్పులు చేసింది. అంటే, ఈ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోలిస్తే రూ. 400 కోట్లు తక్కువ అప్పులు చేసిందని, అంతేకాకుండా గత ప్రభుత్వ పాలనలో ఏర్పడ్డ రూ. 25,000 కోట్ల బకాయిలను సర్దుబాటు చేస్తోందని తెలిపారు.
మద్యం ఆదాయం.. వైసీపీ పాలనలో వెలగబెట్టిన స్కాంల స్పష్టత :
2025లో స్టేట్ ఎక్సైజ్ ఆదాయం రూ. 4055 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది ఇదే సమయంలో రూ. 3672 కోట్లు. "మేము మద్యం ధరలు తగ్గించాం. అయినా ఆదాయం పెరిగింది. మీరు మాత్రం ధరలు పెంచారు. అయినా ఆదాయం తక్కువే వచ్చింది. దీంతో మీ హయాంలో మద్యం ఆదాయం ప్రభుత్వ ఖజానాకే రాకుండా బయటకు వెళ్లిందన్న అనుమానానికి బలం లభిస్తుంది. ఇదే అసలు లిక్కర్ స్కాం!" అని ఆయన మండిపడ్డారు.

**పెట్టుబడుల్లో మూడు రెట్లు అధిక వ్యయం.. అభివృద్ధికి బలమైన సంకేతం :**
2025 త్రైమాసికంలో రూ. 6053 కోట్లు కాపిటల్ ఎక్స్పెండిచర్ ఖర్చు చేసింది కూటమి ప్రభుత్వం. ఇది గత ఏడాది రూ.1647 కోట్లతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ. "మేము అప్పులు చేసి బటన్లు నొక్కలేదు. రోడ్లు, ప్రాజెక్టులు, సాగునీటి పనులు మొదలైన అభివృద్ధి కార్యక్రమాల్లో పెట్టుబడి పెట్టాం" అని చెప్పారు.



**రెవెన్యూ ఖర్చు తగ్గింపుతో నిర్వాహక సామర్థ్యం :**
2025లో రెవెన్యూ ఎక్స్పెండిచర్ రూ.27,184 కోట్లకు పరిమితమవగా, ఇది 2024లో రూ.29,269 కోట్లు ఉంది. అంటే ప్రభుత్వ నిర్వహణలో వ్యవస్థీకృత నిబంధనల అమలు, వ్యయ నియంత్రణ స్పష్టంగా కనిపిస్తుంది.

**వడ్డీభారం.. జగన్హయాంలో చేసిన అప్పుల ఫలితం :**
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నెలకు సగటున రూ.2900 కోట్లు వడ్డీ కింద చెల్లిస్తోంది. మొత్తం వడ్డీ భారం మూడు నెలల్లో రూ.8717 కోట్లకు చేరింది. ఇది గత ఏడాది రూ.7596 కోట్లతో పోలిస్తే రూ.1200 కోట్లు అధికం. "ఇది జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన తీరునకు నిదర్శనం" అని ఆరోపించారు.

**ప్రజలకు సత్యం చెప్పాలనే ఈ ప్రయత్నం :**
"ఆర్థిక గణాంకాలు క్లిష్టంగా ఉండవచ్చు. కానీ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మేము సహించం. గణాంకాలే వాస్తవాలను చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకతలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధి పథంలోకి వస్తోంది. ఖచ్చితంగా ఆర్థిక పరిస్థితి కుదుటపడుతుంది.
వైసీపీ చేసిన రూ.26 వేల కోట్ల బకాయిలు తీర్చాం. రూ.3400 కోట్ల ఫీజు బకాయిలు కొద్దికొద్దిగా తీరుస్తున్నాం. ధాన్యం బకాయిలు తీర్చాం. పెన్షన్ రూ.1000లు పెంచాం.. అది కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి జూన్ నెలలో అధికారంలోకి వస్తే ఏప్రిల్ నెల నుంచి అమలు చేసి జూన్ వరకు కలిపి పింఛన్ అందజేశాం. తల్లికి వందనం రూ.11 వేల కోట్లు ఇచ్చాం. 55 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేసి తొలి విడత రాష్ట్ర వాటాగా రూ.5 వేలు అందజేశాం. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు అమలులోకి తీసుకువస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నాం. పెట్టుబడులు తీసుకువస్తున్నాం. ఇంకా రాబోయే సంవత్సరాల్లో ఇంతకింతకు ముందుకు తీసుకువెళ్తాం. మేము ఈ మార్గాన్ని కొనసాగిస్తాం. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం" అని అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణ

**● చట్టాలపై బాధితులకు అవగాహన ● పోలీసు, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలి ● నిందితులకు కఠిన శిక్షల విధింపులో ప్రాసిక్యూషన్ కీలక భూమిక పోషించాలి"**
**● బైరా రామకోటేశ్వరరావు, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్**




ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయస్థానాల్లో పెండింగ్ ఉన్న కేసులపై రాష్ట్రస్థాయిలో సమీక్షా సమావేశం శనివారం డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు , సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు నేతృత్వంలో ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై పలు సూచనలు చేశారు.బాధితులకు గౌరవ న్యాయం నిందితులకు గట్టి శిక్షలే లక్ష్యం ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రతి కేసులో బాధితునికి గౌరవనీయమైన న్యాయం కల్పించడం, నిందితుడికి చట్టపరంగా గట్టి శిక్ష విధించడం ద్వారా సమాజానికి స్పష్టమైన హెచ్చరిక ఇవ్వడం ప్రాసిక్యూషన్ విభాగం యొక్క ప్రాధాన్యమైన బాధ్యత" అని స్పష్టంగా తెలిపారు. ప్రత్యేక చట్టాల అవగాహన బాధితునికి న్యాయం కోసం ప్రత్యేక చర్యలు ఎస్సీ, ఎస్టీ అణచివేత నిరోధక చట్టం యొక్క భావసారం, మారిన నిబంధనలు గురించి ప్రతి ప్రత్యేక ప్రాసిక్యూటర్కు పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. 2015 కాలంలో చట్టానికి చేసిన సవరణలు, బాధితుని హక్కుల పరిరక్షణలో ప్రాసిక్యూషన్ పాత్ర మరింత పెరిగిందని గుర్తు చేశారు. ప్రాసిక్యూటర్లు పోలీసులతో సమన్వయంగా పని చేసి, సాక్షుల్ని ధైర్యంగా న్యాయస్థానాల్లో హాజరయ్యేలా చేయాలని సూచించారు.బాధితుని పట్ల మానసిక, ఆర్థిక పరిరక్షణ పథకాలపై అవగాహన బాధితుల ఆర్థిక, మానసిక పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాసం, నష్టపరిహారం, ఉద్యోగావకాశాల వంటి పథకాలపై బాధితులకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రాసిక్యూటర్లదేనని తెలిపారు. బాధితులు నిందితుల ఒత్తిడులకు లోనవకుండా, న్యాయానికి సహకరించేలా వారిని మార్గనిర్దేశం చేయాలని సూచించారు. నష్టపరిహారం %-% నిందితుల ఆర్థిక స్థితిని పరిశీలించి చర్యలు నష్టపరిహారం విషయంలో, సుప్రీం కోర్టు మార్గనిర్దేశాల ప్రకారం, అవసరమైతే నిందితుల ఆర్థిక స్థితిని విచారించి కోర్టులో నుంచి నష్టపరిహారం పొందే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇది బాధితునికి న్యాయపరంగా ఊరట కలిగించడమే కాక, నేరానికి ప్రతిఘాతంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.దర్యాప్తు నాణ్యత %-% వీడియో రికార్డింగ్ లు కీలకం ఇప్పటికే 2023 లో భారతీయ శిక్షా కోడ్ మరియు సాక్ష్యాధినియమాల్లో చేసిన సంస్కరణల ప్రకారం, విచారణ దశలో లేదా ట్రయల్ సమయంలో సాక్షుల వాంగ్మూలాలను వీడియో రూపంలో నమోదు చేయడం తప్పనిసరి చేయబడిందని గుర్తుచేశారు. ఇది విచారణ లోపాలను తగ్గించి, నిజ న్యాయానికి దోహదపడుతుంది.విచారణ లోపాలపై అప్రమత్తత %-% సమన్వయంతో సమస్యల పరిష్కారం ప్రాసిక్యూటర్లు, విచారణ అధికారుల మధ్య సమన్వయం పెరిగితే, కేసుల లోపాలను సకాలంలో గుర్తించి పరిష్కరించవచ్చని, తద్వారా హోస్టైల్ కేసుల సంఖ్య తగ్గించి శిక్షల శాతం పెంచడం సాధ్యమవుతుందని వివరించారు. అపీల్స్ దాఖలుపై దృష్టి %-% తగిన శిక్షపై న్యాయ పోరాటం అత్యల్ప శిక్షలు, నిందితుల విముక్తి వంటి సందర్భాల్లో బాధితునికి న్యాయం చేకూర్చేందుకు సమర్థంగా అప్పీలు దాఖలు చేయాలని డైరెక్టర్ ఆదేశించారు. "ఇది కేవలం చట్టపరమైన వ్యవహారమే కాదు, బాధితునికి న్యాయం చేసే నైతిక బాధ్యత" అని చెప్పారు. బాధితునికి న్యాయం చేయడమే ప్రాసిక్యూషన్ ధ్యేయం %-% బైరా రామకోటేశ్వరరావు "ప్రాసిక్యూషన్ కేవలం నిందితులపై చర్యలు తీసుకునే వ్యవస్థ కాదు. బాధితునికి న్యాయం చేయడమే అసలైన సామాజిక ధర్మం," అని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ బైరా రామకోటేశ్వరరావు గారు అన్నారు.ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణలో ప్రాసిక్యూషన్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేరస్తులకు శిక్ష పడటం ద్వారా బాధితులకు న్యాయం, సమాజానికి సందేశం ఇవ్వాలన్నదే ప్రాసిక్యూషన్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సోషల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రాసిక్యూషన్ జాయింట్ డైరెక్టర్లు వి. రాజేంద్ర ప్రసాద్ , ఎం. విజయ, అలాగే సోషల్ వెల్ఫేర్ శాఖ జాయింట్ డైరెక్టర్ రంగలక్ష్మీ దేవి తదితరులు హాజరయ్యారు

# లోకేష్ను సవాల్ చేసే స్థాయి గుడివాడకు లేదు

**● ఐదేళ్లు ఉత్తరాంధ్రను లూటీ చేసిన గుడివాడ అమర్నాథ్ ● ఉర్సాకు ఎకరం రూ.99 పైసలకే భూమి ఇచ్చినట్లు నిరూపించండి ● లోకేష్ సవాల్కు తోకముడిచిన జగన్ రెడ్డి ● గుడివాడ అమర్నాథ్తో బహిరంగ చర్చకు సిద్ధం.. ● టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నారా లోకేష్ కి సవాల్ విసిరేంత స్థాయి మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్కు లేదని.. దమ్ముంటే తనతో బహిరంగ చర్చకు రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్ సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..."రాష్ట్ర ఐటీ మంత్రి లోకేష్ గురించి వైసీపీ నాయకుడు గుడివాడ అమర్నాత్ తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడని, గతాన్ని ఒకసారి గుడివాడ అమర్నాథ్ గుర్తుచేసుకోవాలన్నారు. గతంలో నిన్ను ప్రజలందరూ కోడు గుడ్డు మంత్రి అని పిలిచేవారని, నీ స్థాయి ఏంటి? స్టామినా ఏంటి? అని ప్రశ్నించారు.లోకేష్ స్టాన్ఫర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేసారని, ఈ రోజు, ప్రపంచంలో ఏ పెద్ద దిగ్గజ కంపెనీ అయినా ఆయన్ని కళ్ళకద్దుకొని తీసుకుంటారన్నారు.. రూ.10 కోట్ల కంటే ఎక్కువ ప్యాకేజ్ ఇస్తారని,. అది ఆయన స్థాయి అని వివరించారు. . నువ్వు సర్పంచ్కు తక్కువ, వార్డు మెంబర్కు ఎక్కువ, దమ్ముంటే నాతో రా.. ఈ 14 నెలల్లో ఏమి సాధించాం, సింగపూర్ నుంచి ఏమి తెచ్చాం.. అనే వివరాలు వెల్లడిస్తామని చెప్పారు..విశాఖను లూటీ చేశారు "చింత చచ్చినా పులుపు చావనట్లు.. మీరు 11 సీట్లకు పడిపోయినా.. ప్రతిపక్ష హోదా రాకపోయినా.. ప్రజలు మిమ్మల్ని పాతాళానికి తొక్కేసినా.. ఇప్పటికీ సిగ్గులేని కబుర్లు చెప్పుకుంటూ తిరుగుతున్నారు. వేల కోట్లు గంగలో పోసి, ఖర్చు పెట్టి బొబ్బట్లు, జాంగరీలు, పచ్చళ్లు, చేపలు, రొయ్యలు, చికెన్ కంపెనీలు తీసుకువచ్చారు. మీకు మీరు సంతృప్తి పరిచేందుకు అవినీతి పత్రికల్లో చెత్త వార్తలు ప్రసారాలు చేసుకున్నా ఐదేళ్ల మీ బాగోతం, బ్రతుకులు చూసిన ప్రజలు ఇప్పుడు మీ మాట వినడం లేదు. ప్రతి స్కీమ్లో ఒక స్కామ్ ఉంది.
మీ నాయకులు విశాఖను లూటీ చేసారు. 3,000 ఎకరాలు కబ్జా చేశారు. విశాఖ ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, భవనాలు తాకట్టు పెట్టారు. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపారు. ఇప్పుడు విజయ్సాయి రెడ్డి కూతురుకి కోర్టు జరిమానా విధించింది" అని తెలిపారు.

**ఉర్సాకు ఎకరం రూ.99 పైసలకే కేటాయించినట్లు గుడివాడ నిరూపించాలి**
ఉర్సా కంపెనీకి ఎకరా రూ.99 పైసలకే వేల ఎకరాల భూమిని కేటాయించామంటున్నావ్. రా తేల్చుకుందామని లోకేష్ గారు సవాల్ విసిరితే ఎందుకు మీ నాయకుడు తోకముడిచాడు? మేము ఉర్సాకు రూ.99 పైసలకే భూమిని కేటాయించామని నిరూపించండి. నేను డిబేట్కు సిద్ధం. నువ్వు సిద్ధమా గుడివాడ అమర్నాథ్? ఇప్పటికైనా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడండి.. అవాస్తవాలు చెప్తే ఊరుకునేది లేదు" అని హెచ్చరించారు.

# ఆస్తి పన్ను ఎగవేతదారులపై ఉక్కుపాదం

**● ఎగవేతదారుల వివరాలు బహిరంగ ప్రకటన ● పన్ను వసూలుకు మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారాలు ● ఆదాయం పెంపునకు ప్రత్యేక చర్యలు ● మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆస్తి పన్ను ఎగవేతదారులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ శాఖ చర్యలు తీసుకోనున్నది. శనివారం పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ అన్ని మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలను జారీ చేశారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థల పన్ను వంటి చట్టబద్ధమైన వసూళ్ల ద్వారా రాబడిని పెంచాలని, అలాగే ప్రభుత్వ నిధులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలు వంటి నూతన, స్వీయ-నిర్వహణ మౌలిక సదుపాయాల నిధుల నమూనాలను అన్వేషించాలని సూచించారు. .

**పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక ఆరోగ్యంపై నివేదిక:**
అర్బన్ గవర్నెన్స్ మరియు ఆర్థిక క్రమశిక్షణను బలోపేతం చేసే దిశగా, పురపాలక పరిపాలన కమిషనర్ మరియు డైరెక్టర్, డా. పి. సంపత్ కుమార్, సమగ్ర ఆర్థిక ఆరోగ్య నివేదికను సమర్పించారు. ఈ నివేదిక 2024-25 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన రాబడి మరియు వ్యయాలను తెలియజేస్తుంది,. పట్టణ స్థానిక సంస్థల ఖర్చులను ప్రధాన పట్టణ సేవలకు మళ్లించడం, ఇందులో 'పారిశుద్ధ్యం' ముఖ్య ప్రాధాన్యతగా గుర్తించారు. పారిశుద్ధ్యం మరియు ప్రాథమిక పట్టణ సేవలపై దృష్టి సారించడం ద్వారా, పట్టణ స్థానిక సంస్థలు పట్టణ ప్రాంతాలలో జీవనశైలి, ప్రజారోగ్యం మరియు పర్యావరణ ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తాయి అని

**సురేష్ కుమార్ ఉద్ఘాటించారు::** పన్ను ఎగవేతదారులపై ఉక్కుపాదం:బకాయిలు గణనీయంగా ఉన్నాయని గుర్తించారు. ప్రభుత్వ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలను గుర్తించి వాటిని వారంలోపు నోటీసులు జారీ చేయాలని కమిషనర్లను ఆదేశించారు. పట్టణ స్థానిక సంస్థలు అన్ని డిఫాల్టర్లకు ఒక వారంలోపు నోటీసులు జారీ చేయాలన్నారు. బకాయిపడిన మొత్తాన్ని స్పష్టంగా తెలియజేయాలని, అటువంటి పన్నులను వసూలు చేయడానికి పట్టణ స్థానిక సంస్థలకు అధికారం కల్పించే చట్టబద్ధమైన నిబంధనలను అమలు చేయాలని సూచించారు. డిఫాల్ట్ చేసిన ఆస్తుల పేర్లను బహిరంగంగా ప్రకటించాలన్నారు.

**టాప్ 5 రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి పన్ను ఎగవేతదారులు (బకాయి మొత్తం రూ. కోట్లలో**
1.కళ్యాణదుర్గం - ట్రాన్స్కో 132 యార్డ్: ?2.56 కోట్లు
2.చీమకుర్తి - సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల: ?1.34 కోట్లు
3.పెద్దాపురం - ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్.సి. కార్పొరేషన్, కాకినాడ: ?0.27 కోట్లు
4.చీమకుర్తి - మండల రెవెన్యూ కార్యాలయం: ?0.26 కోట్లు
5.దర్శి - ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ కార్యాలయ భవనం: ?0.25 కోట్లు మొత్తం: ?4.68 కోట్లు

**టాప్ 5 కేంద్ర ప్రభుత్వ ఆస్తి పన్ను ఎగవేతదారులు (బకాయి మొత్తం రూ. కోట్లలో):**
1.జీవిఎంసి - ఖాళీ స్థలం, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ : ?778 కోట్లు



2.జీవిఎంసి - నివాసేతర, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ : ?584 కోట్లు
3.జీవిఎంసి - నివాసేతర, డెవలప్మెంట్ కమిషనర్, వూజ్జు: ?33 కోట్లు
4.జీవిఎంసి - నివాసేతర, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్: ?22 కోట్లు
5.విజయవాడ - నివాసేతర, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ: 13.51 కోట్లు మొత్తం: ?1430.51 కోట్లు

**ఖాళీ స్థల పన్ను ఎగవేతదారులపై చర్య:**
ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులు ఎగవేతదారులైన ఆస్తులను మరియు పన్ను పరిధిలోకి రాని ఆస్తులను గుర్తించి, వాటి జాబితాను రూపొందించి, ఆ ఆస్తి స్థలాలలో వెంటనే నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిరంతరాయంగా పన్ను చెల్లించకపోతే పట్టణ స్థానిక సంస్థల చట్టబద్ధమైన అధికారాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవచ్చని హెచ్చరించారు.

# ఏరోజుకా రోజు శ్రీవారి దర్శనం

## శ్రీవాణి టికెట్ల జారీ ప్రారంభం



తిరుమల : శ్రీవాణి టికెట్లపై ఏరోజుకారోజు శ్రీవారి దర్శనం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన సమయ మార్పు శుక్రవారం నుంచి ప్రారంభమైంది. స్థానిక అన్నమయ్య భవనం ఎదురుగా ఉన్న శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రానికి భారీగా చేరుకున్న భక్తులకు ఉదయం 10 గంటల నుంచి శ్రీవాణి టికెట్లను ఆఫ్లైన్లో జారీ చేశారు. వీరికి సాయంత్రం 4.30 గంటలకు శ్రీవారి దర్శనం కల్పించారు.తిరుమల తిరుపతి దేవస్థానం అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వయంగా శ్రీవాణి టికెట్ల జారీని పరిశీలించారు. ప్రస్తుతం శ్రీవాణి దర్శన టికెట్లను రోజూ ఆన్లైన్లో 500, ఆఫ్లైన్లో తిరుపతి విమానాశ్రయంలో 200, తిరుమలలోని శ్రీవాణి టికెట్ల జారీ కేంద్రంలో 800 జారీ చేస్తున్నారు. ప్రస్తుతానికి ఆఫ్లైన్లో టికెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటును ప్రయోగాత్మకంగా కల్పించారు. ఆన్లైన్లో శ్రీవాణి టికెట్లు పొందిన భక్తులకు మాత్రం ఉదయం 10 గంటలకే శ్రీవారి దర్శనం కల్పిస్తున్నారు.క్యూలైన్లో క్యాప్చర్ - మొబైల్కు లింకు : శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో త్వరలోనే పూర్తిస్థాయిలో మార్పులు తెచ్చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకోనుంది. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం వచ్చే కుటుంబంలోని ఓ వ్యక్తి ఫొటో, ఫోన్ నంబర్ను క్యూలైన్లోనే సిబ్బంది క్యాప్చర్ చేసి అతని మొబైల్కు ఓ లింకును పంపుతారు. ఆ లింకు పొందిన భక్తులు శ్రీవాణి టికెట్ల కోసం తనతోపాటు కుటుంబసభ్యుల వివరాలను అందులోనే నమోదు చేసి నగదును డిజిటల్ విధానంలో చెల్లిస్తారు. క్యూలైన్లో ఉండగానే భక్తులు ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. అనంతరం టికెట్లు జారీచేసే సిబ్బంది భక్తుల ఫొటో తీసుకుని శ్రీవాణి టికెట్లు జారీ చేస్తారు.
దీంతో భక్తులు తమ వివరాల నమోదు, నగదు చెల్లింపునకు పట్టే సమయం పూర్తిగా తగ్గిపోతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం శ్రీవాణి టికెట్ జారీకి ఒకటిన్నర నిమిషం పడుతుండగా కొత్త విధానం అమల్లోకి వస్తే 15 సెకన్లలోనే టికెట్లు జారీ అవుతాయని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. మరోవైపు, శ్రీవాణి దర్శన టికెట్లు పొందిన భక్తులకు 12 గంటల సమయానికే గదుల కేటాయింపునకు గల అవకాశాలను తిరుమల తిరుపతి దేవస్థానం పరిశీలిస్తోంది. తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శన పద్ధతిలో దర్శించుకునే భక్తులు శ్రీవాణి టికెట్ల ద్వారా స్వామివారి సేవలో పాల్గొంటారు. శ్రీవాణి టికెట్లపై శ్రీవారి దర్శన విధానంలో తిరుమల తిరుపతి దేవస్థానం మార్పులు చేసిన సంగతి తెలిసిందే. గతంలో శ్రీవాణి టికెట్పై దర్శనానికి మూడు రోజులు పడేది. ఇకపై ఏ రోజు టికెట్ తీసుకుంటే ఆరోజే దర్శనానికి టీటీడీ వీలు కల్పించనున్నట్లు తెలిపిన సంగతి తెలిసిందే. దీనిని ఆగస్టు 1 నుంచి 15వ తేదీ వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించి ఆ విధంగా చర్యలు చేపడుతుంది.

# అమరావతి రైతుల పట్ల ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు

**● వైసీపీ చర్యలకు ఆది లోనే బ్రేక్ వేసిన ప్రభుత్వం ● వాణిజ్య బ్యాంకుల ద్వారా రిటర్నబుల్ ప్లాట్లు కలిగిన రైతులకు రుణాలు ● ఆర్థిక అవసరాలు తీరే పరిస్థితులు రావడంతో రైతుల నుంచి హర్షం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రైతుల నుంచి వస్తున్న వ్యతిరేకతను తగ్గించేందుకు ప్రభుత్వం కొత్త పంథాను అమలులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లకు జాతీయ బ్యాంకుల నుంచి రుణం ఇచ్చే సౌకర్యం కల్పిస్తుంది. దీనివలన రైతుల ఆర్థిక అవసరాలను కొంత వరకు తీరే అవకాశం ఉండటంతో వారి నుంచి వ్యతిరేకత తగ్గే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తుంది.రెండోసారి భూ సమీకరణ ప్రకటన వెలువడిన తరువాత అమరావతి రైతుల నుంచి ప్రభుత్వ నిర్ణయం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. దీనిని ఆసరగా తీసుకుని వైసీపీ అక్కడి రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. అలాగే వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ప్రభుత్వ నిర్ణయం పట్ల మీడియా ముఖంగా విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వానికి రైతుల పట్ల నిబద్ధత లేదనే విమర్శలు గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేసింది. దీనిని ఊహించిన ప్రభుత్వం అమరావతి రైతుల్లోని వ్యతిరేకతను తగ్గించేందుకు కొత్త పంథాను అమలులోకి తీసుకువచ్చి వైసీపీ వ్యూహానికి బ్రేక్ వేసింది.అధికారంలోకి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం అమరావతి పనుల్లో వేగంగా పెంచడంతో అక్కడి స్థలాలు, భూముల రేట్లు అనూహ్యంగా పెరిగాయి. గతంలో తమ భూములను భూ సమీకరణకు ఇచ్చిన రైతుల స్థలాలు ధరలు చదరపు గజం రూ.40,000 నుంచి రూ.60,000 వరకు పెరిగాయి. కొంత మంది రైతులు పెరిగిన ధరలను పరిగణన లోకి తీసుకుని తమకు వచ్చిన ప్లాట్లలో కొన్నింటిని అధిక ధరలకు అమ్ముకుని తమ ఆర్థిక అవసరాలను తీర్చుకున్నారు. అదే విధంగా భూ సమీకరణకు ఇవ్వని భూముల ధరలు ఎకరా రూ.2 నుంచి రూ.6 కోట్ల వరకు పెరిగాయి. వీటిని కొంత వరకు రైతులు అమ్ముకుని లబ్ధిపొందారు. ఇదంతా కూటమి అధికారంలోకి వచ్చిన ఏడెనిమిది నెలల్లో జరిగింది. మిగిలిన రైతులు భవిష్యత్ లో అమరావతిలో చదరపు గజం రూ, లక్ష వరకు చేరుకుంటుందనే ఆశతో వాటిన అమ్మకుండా ఉంచుకున్నారు. ఇలా ఉంచుకున్న రైతులకు ప్రభుత్వం రెండోసారి ప్రకటించిన భూ సమీకరణ శాపంగా మారింది. మరో 40 వేల ఎకరాలను సమీకరించనున్నామని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ మూడు నెలల క్రితం ప్రకటించారు. ఈ నిర్ణయం పట్ల అమరావతి, ఆ పరిసర ప్రాంతాల్లోని రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అంతేకాకుండా భూములు, స్థలాల ధరలు అనూహ్యంగా పడిపోయాయి. ఇప్పటి వరకు వేచి ఉన్న రైతులు ఈ పరిణామంతో తీవ్రంగా నష్టపోతున్నారు. దీనితో ప్రభుత్వ నిర్ణయం పట్ల వ్యతిరేకత వ్యక్తం చేస్తుండటంతో ప్రభుత్వం కొత్త పంథాను అమలులోకి తీసుకువచ్చింది.ముఖ్యంగా భూ సమీకరణకు భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లలకు రుణాలు ఇచ్చేందుకు ప్రయత్నించింది. అనేక జాతీయ, ప్రైవేట్ బ్యాంకులను సీఆర్డీఏ అధికారులు సంప్రదింపులు జరిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇచ్చేందుకు ఎక్కువ బ్యాంకులు ఆసక్తి చూపలేదు. రోజుకో విధంగా మారిపోతున్న రిజర్వు బ్యాంకు నిబంధనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకు రాలేదు. మూడు నెలల పాటు తీసుకున్న రుణానికి వడ్డీ కూడా చెల్లించక పోతే ఆ రైతు ఖాతా ఎన్ పీ ఏ గా మారిపోతుంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి రైతులు ప్రతీ నెలా వరుసగా వడ్డీ చెల్లించే పరిస్థితిలో లేరు దీని వలన రుణం ఇచ్చిన బ్యాంకర్లు కూడా ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలు ఇచ్చేందుకు లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ముందుకు వచ్చింది. సీఆర్డీఏ ఆమోదించిన ప్లాట్లు, రిజిస్టర్ అయిన రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలు ఇవ్వాలంటూ యూనియన్ బ్యాంక్ అమరావతి, గుంటూరు జిల్లాలోని తమ బ్రాంచ్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పట్ల అమరావతి రైతులు నుంచి కొంత వరకు ప్రభుత్వం పట్ల సానుకూల పరిస్థితి ఏర్పడింది.రాజధాని అమరావతి నిర్మాణం కోసం 34 వేల ఎకరాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమీకరించిన సంగతి తెలిసిందే.
అలాగే అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించింది. కానీ అవసరాల కోసం ఈ రిటర్నబుల్ ప్లాట్లను తాకట్టుపెట్టి రుణాలను పొందే అవకాశం రైతులకు లేకపోయింది. రిటర్నబుల్ ప్లాట్లు తాకట్టు పెట్టుకుని బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. దీంతో గత ఆరేళ్లుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే తాజాగా వారందరికీ భారీ ఊరట లభించింది. సీఆర్డీఏ ఆమోదించిన, రిజిస్టర్ అయిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇవ్వాలని లీడ్ బ్యాంకు అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు జారీ చేసింది.
మరోవైపు అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వానికి భూములు అందించిన రైతులతో చాలా మంది సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. ఎకరాలోపు భూమి ఇచ్చినవారు సుమారుగా 20500 మంది ఉన్నారు. రెండెకరాలు లోపు భూమి ఇచ్చినవారు 5000 మంది వరకూ ఉన్నారు. వీరిలో రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారు. యూనియన్ బ్యాంక్ తాజా నిర్ణయంతో వారికి ఊరట లభించనుంది.



# ప్రత్యేక బంధం

# స్నేహమేనోయి

నేడు స్నేహితుల దినోత్సవం

**జీవితంలో ప్రతి బంధానికి ప్రత్యేకత ఉంటుంది. కానీ వీటిలో స్నేహం అనేది చాలా ప్రత్యేకమైంది. వయస్సు, మతం లేదా కులం చూడని బంధం. స్నేహం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. అందుకే ఈ బంధాన్ని ప్రత్యేకంగా సెలబ్రేట్ చేసుకోవడానికి.. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం రోజు స్నేహితుల దినోత్సవం జరుపుకుంటారు. స్నేహ బంధాన్ని ప్రత్యేకంగా చేసుకునే రోజున స్నేహితులందరూ కలిసి తమ బంధాన్ని గుర్తు చేసుకుంటూ సెలబ్రేట్ చేసుకుంటారు. ఇండియాలో ఆగస్టు మొదటి ఆదివారం ఫ్రెండ్షిప్ డే జరుపుకోగా.. మిగిలిన దేశాల్లో జూలై 30వ తేదీన చేసుకుంటారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలలోకి వెళితే....**

ప్రపంచంలో మొట్టమొదటి స్నేహ దినోత్సవం ఎలా ప్రారంభమైంది స్నేహ దినోత్సవం భావన మొదట 1930లో వచ్చింది, అప్పుడు అమెరికాకు చెందిన గ్రీటింగ్ కార్డ్ కంపెనీ హాల్మార్క్ వ్యవస్థాపకుడు జాయ్స్ హాల్. స్నేహానికి గౌరవంగా ఒక ప్రత్యేక రోజు ఉండాలని ఆయన సూచించారు. ఆ రోజు స్నేహితులకు కార్డ్స్, బహుమతులు ఇచ్చి వేడుక చేసుకోవాలని చెప్పారు. ఆగస్టు మొదటి ఆదివారం నాడు జరుపుకోవాలని చెప్పారు. అయితే, ఈ ఆలోచన కొంతకాలం మాత్రమే పరిమితమైంది. కాని చాలా సంవత్సరాల తరువాత స్నేహ దినోత్సవానికి ప్రపంచ గుర్తింపునిచ్చిన మరొక ముఖ్యమైన ఘటన జరిగింది.

**గ్లోబల్ ఫ్రెండ్షిప్ డే ఎక్కడ ప్రారంభమైంది :** 1958లో డాక్టర్ రెమన్ ఆర్టిమియో బ్రాచో అనే వైద్యుడు పరాగ్వేలో తన స్నేహితుడితో కలిసి భోజనం చేస్తూ ఈ ఆలోచన పంచుకున్నాడు. స్నేహితులందర్నీ ఏకం చేసేందుకు స్నేహితుల కోసం ప్రత్యేక రోజు ఎందుకు ఉండకూడదని ప్రశ్నించాడు. దీని ద్వారా సమాజంలో సోదరభావం కూడా విస్తరిస్తుందని అన్నాడు. ఇక్కడి నుంచే వరల్డ్ ఫ్రెండ్షిప్ డేకు పునాది పడింది. ఇది ప్రపంచవ్యాప్తంగా స్నేహం, శాంతి సందేశాన్ని వ్యాప్తి చేసే సంస్థగా మారింది. ఈ ఆలోచనతో జులై 30న స్నేహ దినోత్సవంగా జరుపుకోవడం ప్రారంభించారు.

**ఐక్యరాజ్యసమితి ఎప్పుడు అధికారికంగా గుర్తించింది :** 2011లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ స్నేహ దినోత్సవాన్ని అధికారికంగా గుర్తించి, జులై 30ని అంతర్జాతీయ స్నేహ దినోత్సవంగా ప్రకటించింది. దీని లక్ష్యం ప్రపంచ ప్రజలు, సమాజాలు, దేశాల మధ్య శాంతి, సహకారాన్ని పెంపొందించడం. అధికారిక ప్రకటన జులై 30న అయితే, ఆగస్టులో ఎందుకు జరుపుకుంటారు ఐక్యరాజ్యసమితి 2011లో అధికారికంగా జులై 30ని అంతర్జాతీయ స్నేహ దినోత్సవంగా ప్రకటించింది. ఈ తేదీని ప్రపంచంలోని అనేక దేశాలు స్నేహ దినోత్సవంగా పాటిస్తాయి. కానీ భారతదేశం సహా అనేక దేశాలు దీనికి భిన్నమైన మార్గాన్ని అనుసరించాయి. భారతదేశం, మరికొన్ని దేశాల్లో స్నేహ దినోత్సవాన్ని ఆగస్టు మొదటి ఆదివారం జరుపుకుంటారు. దీనికి అధికారిక ప్రకటన ఏమీ లేదు, కానీ ఇది పాపులర్ కల్చర్, మార్కెటింగ్ స్ట్రాటజీలో భాగంగానే వాడుకలోకి వచ్చింది.





### ఫ్రెండ్షిప్ డేపై ప్రత్యేక క్రేజ్

ఫ్రెండ్షిప్ డే అంటే యువతో చాలా క్రేజ్ ఉంటుంది. టీనేజర్లు కళాశాల విద్యార్థులు చాలా సెలబ్రేషన్స్లో మునిగిపోతారు. ఒకరికొకరు రంగురంగుల ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకుంటారు, గ్రీటింగ్ కార్డులు, చాక్లెట్లు, బహుమతులు ఇచ్చుకుంటారు. సోషల్ మీడియాలో కూడా ఫ్రెండ్షిప్డే ట్రెండ్ అవుతుంది. ప్రజలు తమ బెస్ట్ ఫ్రెండ్తో ఫోటోల, వీడియోలను షేర్ చేస్తారు.

### స్నేహం కేవలం వేడుక మాత్రమే కాదు...

నేటి కాలంలో డిజిటల్ కనెక్షన్లు ఉన్నప్పటికీ, మనసుల మధ్య దూరం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితిలో ఫ్రెండ్షిప్ డేని భిన్నంగా చేసుకునేందుకు యువత సిద్ధమవుతోంది. చిన్ననాటి స్నేహితుడైనా, కళాశాల మిత్రుడైనా ఆఫీస్లో ఉన్న దోస్త్ అయినా విష్ చేసి సెలబ్రేట్ చేసుకుంటున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మరింత ఉత్సాహం నింపుకుంటున్నారు.

### స్నేహితుల ప్రాముఖ్యత

స్నేహితులు మన మొత్తం శ్రేయస్సుకు చాలా అవసరం, మనకి దోహదం చేస్తారు: మానసిక ఆరోగ్యం: స్నేహితులు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశను తగ్గించడంలో సహాయపడగలరు. శారీరక ఆరోగ్యం: స్నేహితులు వ్యాయామం మరియు ఆరోగ్యకరమైన ఆహారం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించగలరు. ఆత్మగౌరవం: స్నేహితులు మన ఆత్మగౌరవం మరియు విశ్వాసాన్ని పెంచగలరు. స్థితిస్థాపకత: స్నేహితులు ప్రతికూలతను ఎదుర్కోవడానికి మరియు సవాళ్ల నుండి తిరిగి రావడానికి మనకు సహాయం చేయగలరు.

### స్నేహాల రకాలు

స్నేహాలు వైవిధ్యమైనవి మరియు ప్రత్యేకమైనవి కావచ్చు, అనేక రూపాలను తీసుకుంటాయి, అవి:

- సన్నిహిత స్నేహితులు: మనం మన లోతైన రహస్యాలు మరియు భావాలను పంచుకునే సన్నిహిత స్నేహితులు.
- సాధారణ స్నేహితులు: మనం ఉమ్మడి ఆసక్తులు లేదా కార్యకలాపాలను పంచుకునే స్నేహితులు.
- బాల్య స్నేహితులు: జీవితంలోని వివిధ దశలలో మనతో ఉన్న మన బాల్యం నుండి స్నేహితులు.
- ఆన్లైన్ స్నేహితులు: మనం ఆన్లైన్లో కలుసుకుని కనెక్ట్ అయ్యే స్నేహితులు

### కృష్ణుడు మరియు సుదాముని కథ: ఒక కలకాలం బంధం

హిందూ పురాణాలలో పురాణ స్నేహమైన కృష్ణుడు మరియు సుదాముని కథ నిజమైన స్నేహం యొక్క శక్తిని వివరిస్తుంది. వారి నేపథ్యాలు భిన్నంగా ఉన్నప్పటికీ, రాజ కుటుంబానికి చెందిన కృష్ణుడు మరియు పేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుదాముడు, వారి బంధం బలంగా ఉంది. సుదాముని నిస్వార్థ భక్తి మరియు కృష్ణుని దాతృత్వం స్నేహం యొక్క పరివర్తన శక్తిని ప్రదర్శిస్తాయి. కుచేలోపాఖ్యానం తెలుగులో భాగవతంలోని ఒక ముఖ్యమైన కథ. దీనిని తెలుగులో కుచేలుని కథ లేదా శ్రీ కుచేలోపాఖ్యానం అని కూడా అంటారు. ఈ కథలో, శ్రీ కృష్ణుడి బాల్య స్నేహితుడు అయిన కుచేలుడు, దారిద్ర్యంతో బాధపడుతున్నప్పటికీ, తన స్నేహితుడైన కృష్ణుడిని సహాయం కోసం కలవడానికి ద్వారకకు వెళతాడు. కృష్ణుడు తన స్నేహితుడిని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి, అతని దారిద్ర్యాన్ని తొలగించి, అతనికి సుఖసంతోషాలను ప్రసాదిస్తాడు.

### ఆధునిక స్నేహాలు: సవాళ్లు మరియు అవకాశాలు

నేటి డిజిటల్ యుగంలో, స్నేహాలు అభివృద్ధి చెందాయి, సవాళ్లు మరియు అవకాశాలు రెండింటినీ అందిస్తున్నాయి. సోషల్ మీడియా ఇతరులతో కనెక్ట్ అవ్వడాన్ని సులభతరం చేసింది, కానీ ఇది ఆన్లైన్ స్నేహాల స్వభావం మరియు సంబంధాలపై సాంకేతికత ప్రభావం గురించి కూడా ప్రశ్నలను లేవనెత్తుతుంది. సోషల్ మీడియా మరియు స్నేహాలు: సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లు ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి అవకాశాలను అందిస్తాయి, కానీ అవి మనల్ని మనం ఇతరులతో పోల్చుకోవడం లేదా పరిపూర్ణ ఆన్లైన్ ఇమేజ్ను ప్రదర్శించడానికి ఒత్తిడిని అనుభవించడం వంటి సవాళ్లను కూడా అందిస్తాయి.సమయ పరిమితులు: బిజీ షెడ్యూల్లు మరియు పోటీ ప్రాధాన్యతలు అర్థవంతమైన కనెక్షన్లను నిర్వహించడం కష్టతరం చేస్తాయి.

### జీవితకాల స్నేహాలను పెంపొందించుకోవడం

జీవితకాల స్నేహాలను పెంపొందించుకోవడానికి, ఇది చాలా అవసరం:

- ప్రస్తుతం ఉండండి: స్నేహితుల కోసం సమయం కేటాయించండి మరియు సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వండి.
- బాహ్యంగా కమ్యూనికేట్ చేయండి: ఆలోచనలు, భావాలు మరియు అనుభవాలను నిజాయితీగా పంచుకోండి.
- ప్రశంసలు చూపించండి: కృతజ్ఞతను వ్యక్తపరచండి మరియు స్నేహితుల ప్రాముఖ్యతను గుర్తించండి.
- మద్దతుగా ఉండండి: అవసరమైనప్పుడు భావోద్వేగ మద్దతు, ప్రోత్సాహం మరియు సహాయం అందించండి.
- క్షమించండి మరియు అర్థం చేసుకోండి: సానుభూతి, క్షమాపణ మరియు అవగాహనను పాటించండి.

### జీవితకాల స్నేహాల ప్రయోజనాలు

జీవితకాల స్నేహాలు అనేక ప్రయోజనాలను తెస్తాయి, వీటిలో:

- భావోద్వేగ మద్దతు: స్నేహితులు ఏడవడానికి భుజం అందిస్తారు, భావోద్వేగ మద్దతు మరియు ధృవీకరణను అందిస్తారు.
- సహజీవనం: స్నేహితులు అనుభవాలను పంచుకుంటారు, జ్ఞాపకాలను మరియు స్వంత భావనను సృష్టిస్తారు.
- వ్యక్తిగత వృద్ధి: స్నేహితులు వ్యక్తిగత వృద్ధికి మద్దతు ఇస్తారు, కొత్త విషయాలను ప్రయత్నించడానికి మరియు మన అభిరుచులను కొనసాగించడానికి మనల్ని ప్రోత్సహిస్తారు.
- సహజీవనం యొక్క భావం: స్నేహాలు స్వంత భావనను మరియు అనుసంధానాన్ని అందిస్తాయి.స్నేహాలు మన జీవితాల్లో కీలకమైన భాగం, భావోద్వేగ మద్దతు, సహవాసం మరియు స్వంత భావనను అందిస్తాయి. స్నేహాలకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు పెంపొందించడం ద్వారా, మన

### స్నేహాల ప్రాముఖ్యత



స్నేహాలు మన మొత్తం శ్రేయస్సులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, మన మానసిక మరియు భావోద్వేగ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. స్నేహాల యొక్క కొన్ని ముఖ్య ప్రయోజనాలు:

1. భావోద్వేగ మద్దతు: స్నేహితులు ఏడవడానికి భుజం అందిస్తారు, భావోద్వేగ మద్దతు మరియు ధృవీకరణను అందిస్తారు.
2. సహవాసం: స్నేహితులు అనుభవాలను పంచుకుంటారు, జ్ఞాపకాలను మరియు స్వంతం అనే భావాన్ని సృష్టిస్తారు.
3. వ్యక్తిగత వృద్ధి: స్నేహితులు వ్యక్తిగత వృద్ధికి మద్దతు ఇస్తారు, కొత్త విషయాలను ప్రయత్నించడానికి మరియు మన అభిరుచులను కొనసాగించడానికి ప్రోత్సహిస్తారు.
4. సామాజిక సంబంధం: స్నేహితులు మనం ఇతరులతో కనెక్ట్ అవ్వడానికి సహాయం చేస్తారు, ఒంటరితనం మరియు ఒంటరితనం యొక్క భావాలను తగ్గిస్తారు.
5. ఒత్తిడి ఉపశమనం: స్నేహితులు ఒత్తిడి మరియు ఆందోళనను నిర్వహించడంలో మనకు సహాయపడగలరు, జీవిత సవాళ్ల నుండి ఆరోగ్యకరమైన దృష్టి మరల్చడానికి సహాయం చేయగలరు.
6. విభిన్న దృక్కోణాలు: స్నేహితులు కొత్త దృక్కోణాలు మరియు అంతర్దృష్టులను అందించగలరు, జీవిత సంక్లిష్టతలను నావిగేట్ చేయడంలో మనకు సహాయపడతారు.
7. నమ్మకం మరియు గోప్యత: తీర్పు భయం లేకుండా మన ఆలోచనలు, భావాలు మరియు అనుభవాలను పంచుకోవడానికి స్నేహితులు సురక్షితమైన స్థలాన్ని అందిస్తారు.



జీవితాలకు ఆనందం, మద్దతు మరియు అర్థాన్ని తెచ్చే జీవితకాల బంధాలను మనం పెంపొందించుకోవచ్చు. ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ అయినా, స్నేహాలు మన శ్రేయస్సుకు చాలా అవసరం మరియు వాటిని పెంపొందించుకోవడం మరియు ప్రాధాన్యత ఇవ్వడం మన ఇష్టం.

ఆరోగ్యకరమైన స్నేహం అనేది నిజంగా మన జీవితాలకు ఆనందం, మద్దతు మరియు అర్థాన్ని తీసుకురాగల విలువైన బహుమతి. ఇది పరస్పర గౌరవం, నమ్మకం మరియు సంరక్షణపై నిర్మించిన సంబంధం, ఇక్కడ ఇద్దరూ కలిసి ఎదగవచ్చు మరియు అభివృద్ధి చెందవచ్చు. ఆరోగ్యకరమైన స్నేహాలు మన శ్రేయస్సుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి, జీవిత సవాళ్లను నావిగేట్ చేయడానికి మరియు దాని విజయాలను జరుపుకోవడానికి మనకు సహాయపడతాయి.

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

## కుచేలుని కథలో ముఖ్యమైన అంశాలు:

కుచేలుడు, కృష్ణుడి స్నేహం: కుచేలుడు, కృష్ణుడు చిన్నప్పుడు గురుకులంలో కలిసి చదువుకున్నారు. అప్పటి నుండి వారిద్దరూ మంచి స్నేహితులు. కుచేలుని దారిద్ర్యం: కుచేలుడు పేదరికంలో ఉన్నాడు. అతని భార్య అతన్ని శ్రీకృష్ణుడిని సహాయం కోరమని కోరుతుంది.ద్వారకా పయాణం: కుచేలుడు కృష్ణుడిని కలవడానికి ద్వారకకు ప్రయాణిస్తాడు. కృష్ణుని ఆదరణ: కృష్ణుడు కుచేలుడిని ఎంతో ఆప్యాయంగా ఆహ్వానించి, అతనితో కలిసి భోజనం చేస్తాడు, అతనితో గడుపుతాడు.కుచేలుని కోరిక: కుచేలుడు కృష్ణుడిని తన దారిద్ర్యం తొలగించమని అడగడు, కానీ కృష్ణుడు అతని మనసులోని కోరికను గ్రహించి, అతని దారిద్ర్యాన్ని పోగొడతాడు.కుచేలుని సంపద: కృష్ణుడు కుచేలుడికి ఎంతో సంపదను ప్రసాదిస్తాడు, కానీ కుచేలుడు ఆ సంపదను తనకు కాకుండా, తన ప్రజల కోసం ఉపయోగిస్తాడు. కథలోని నీతి: ఈ కథలో, దైవంపై భక్తి, స్నేహం, దానం వంటి విలువలను నేర్చుకోవచ్చు.



# రసవత్తరంగా సాగుతున్న ఐదో టెస్టు



ఇంగ్లాండ్ – భారత్ జట్ల మధ్య ఐదో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. బౌలర్ల దెబ్బకు బ్యాటర్లు ఇబ్బందిపడితే.. వరుణుడు అప్పుడప్పుడు పలకరించి వెళ్తున్నాడు. సిరీస్ను సమం చేయాలనే ఉద్దేశంతో ఉన్న టీమ్ఇండియాను అడ్డుకోవడానికి ఇంగ్లాండ్ ప్లేయర్లు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. గత రెండు టెస్టుల్లో ఇరుజట్ల మధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయో అందరికీ తెలిసిందే. ఇప్పుడు కూడా అదే హాట్ వాతావరణం కొనసాగుతోంది. ఇప్పుడు మాత్రం భారత్కు ఇంగ్లాండ్ ప్లేయర్ల నుంచి పెద్దగా 'మాటల' యుద్ధం లేకపోయినా.. వారి తరఫునే మైదానంలోకి దిగినట్లుగా ఓ పర్సన్ వ్యవహరిస్తున్నాడు. అతడెవరో కాదు ఫీల్డ్ అంపైర్ కుమార్ ధర్మసేన. ఎందుకో టీమ్ఇండియా అంటే ఈ అంపైర్కు కాస్త చిన్నచూపేనని క్రికెట్ విశ్లేషకులు చెబుతారు. ఇప్పుడు కూడా ఇంగ్లాండ్కే వత్తాసు పలుకుతున్నట్లు అతడు ప్రవర్తించిన తీరు విమర్శలకు దారితీస్తోంది. కేఎల్ రాహుల్తో సంభాషణ ఇప్పుడు వైరల్గా మారింది. ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో జో రూట్ బ్యాటింగ్ చేస్తుండగా ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్కు వచ్చాడు. అద్భుతంగా సంధించిన బంతిని రూట్ ఆడలేకపోయాడు. ఈసందర్భంగా రూట్ – ప్రసిద్ధ మధ్య చిన్నపాటి మాటల యుద్ధం చోటుచేసుకుంది. వెంటనే రూట్ ఓ బౌండరీ కొట్టడంతో పరిస్థితి ఇంకాస్త ఉద్వేగంగా మారింది. ఫీల్డ్ అంపైర్లు అసాన్ రజా, కుమార్ ధర్మసేన కలగజేసుకొని పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. ప్రసిద్ధ్ను జోరూట్ ఎగతాళి చేసినట్లు వ్యాఖ్యలు చేయడంతో కేఎల్ అండగా నిలిచేందుకు ముందుకువచ్చాడు. గొడవ గురించి తెలుసుకోవడానికి ధర్మసేనను సంప్రదించాడు. అయితే, ఈ శ్రీలంక అంపైర్కు కేఎల్ అడగడం నచ్చలేదేమో. అలా అడగకూడదన్నట్లుగా సమాధానం ఇచ్చాడు. వీరిద్దరి మధ్య సంభాషణ ఇలా. ఐదో టెస్టులో భారత తొలి ఇన్నింగ్స్ సమయంలో కుమార్ ధర్మసేన వ్యవహరించిన తీరుపై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. 'డీఆర్ఎస్' తీసుకోనివ్వకుండా ఇంగ్లాండ్ బౌలర్లకు అనుకూలంగా ప్రవర్తించాడని భారత అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్లో రెండో బంతిని సాయిసుదర్శన్ ఎదుర్కొన్నాడు. ఇన్స్వింగ్ యార్కర్గా వచ్చిన ఈ బంతిని ఆడే క్రమంలో సాయి సుదర్శన్ కింద పడ్డాడు. అయితే, బంతి బ్యాట్కు తాకింది. ఈ విషయాన్ని గమనించని ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. కానీ, అంపైర్ కుమార్ ధర్మసేన 15 సెకన్ల డీఆర్ఎస్ టైమర్ ముగియక ముందే బంతి ఇన్సైడ్ ఎడ్జ్ అయిందని తన చేతివేళ్లతో సంజ్ఞ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఇంగ్లిష్ జట్టు డీఆర్ఎస్ కోరితే ఒక రివ్యూను కోల్పోయేది. ఇప్పుడీ ఘటనతో ఇంగ్లాండ్కు ధర్మసేన అనధికారిక 12వ ప్లేయర్గా మారాడంటూ విమర్శలు చేస్తున్నారు.

# చైనా స్విమ్మర్ కిన్ ధమాకా..



సింగపూర్: ప్రపంచ స్విమ్మింగ్ చాంపియన్షిప్ ఆరో రోజు స్టార్ స్విమ్మర్లు లాన్ మర్చెండ్ (ఫ్రాన్స్), టీనేజ్ స్టార్ స్విమ్మర్ సమ్మర్ మెకింటోష్ (కెనడా) బరిలో లేకపోవడంతో... ఐదు వేర్వేరు దేశాలకు చెందిన స్విమ్మర్లు పసిడి పతకాలు ఖాతాలో వేసుకున్నారు. శుక్రవారం పోటీల్లో నెదర్లాండ్స్, చైనా, హంగేరి, అమెరికా, ఇంగ్లండ్కు చెందిన స్విమ్మర్లు స్వర్ణ పతకాలు సాధించారు. మహిళల 100 మీటర్ల ఫ్రీస్టయిల్లో మ్యారిట్ స్టీన్బెర్గన్ (నెదర్లాండ్స్) పసిడి పతకంతో మెరిసింది. ఫైనల్ రేసులో స్టీన్బెర్గన్ 52.55 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచింది. మొల్లీ ఓ కల్లాఘన్ (52.67 సెకన్లుబీ ఆస్ట్రేలియా), టారీ హుస్కే (52.89 సెకన్లుబీ అమెరికా) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. 2024లో దోహా వేదికగా జరిగిన పోటీల్లో సైతం విజేతగా నిలిచిన స్టీన్బెర్గన్... చివరి 50 మీటర్లలో జోరు పెంచి చాంపియన్గా అవతరించింది. ఆస్ట్రేలియా, అమెరికా స్విమ్మర్ల నుంచి కఠిన పోటీ ఎదురైనా... ఆఖర్లో ఆధిక్యం కనబర్చింది. 'దోహాలో సునాయాసంగా విజయం సాధించా. కానీ ఈ సారి పోటీ చాలా తీవ్రంగా ఉంది. అందుకే ఈ విజయం చాలా సంతృప్తినిచ్చింది' అని పోటీ అనంతరం స్టీన్బెర్గన్ పేర్కొంది. ఆరో రోజు పోటీలు ముగిసేసరికి అమెరికా, ఆస్ట్రేలియా ఐదేసి స్వర్ణ పతకాలతో పట్టిక అగ్రస్థానంలో నిలిచాయి. ఓవరాల్గా అమెరికా 20 పతకాలు సాధించగా... ఆస్ట్రేలియా 13 పతకాలు ఖాతాలో వేసుకుంది.

**కిన్ విన్**

పురుషుల 200 మీటర్ల బ్రెస్ట్స్ట్రోక్లో చైనా స్విమ్మర్ కిన్ హైయాంగ్ విజేతగా నిలిచాడు. శుక్రవారం జరిగిన ఫైనల్లో కిన్ 2 నిమిషాల 7.41 సెకన్లలో లక్ష్యాన్ని చేరి పసిడి పతకం ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పీ వటనబె (2 నిమిషాల 7.70 సెకన్లుబీ జపాన్) రజతం గెలుచుకోగా... కాస్పర్ కారరీబ్య (2 నిమిషాల 7.73 సెకన్లుబీ నెదర్లాండ్స్) కాంస్య పతకం నెగ్గాడు. ఈ విభాగంలో రెండేళ్ల క్రితం ప్రపంచ రికార్డు (2 నిమిషాల 5.48 సెకన్లు) తనపేరిట రాసుకున్న కిన్... విజయం అనంతరం 'ఇదో అద్భుతం' అని వ్యాఖ్యానించాడు. 100 మీటర్ల బ్రెస్ట్స్ట్రోక్లోనూ పసిడి నెగ్గిన కిన్... 200 మీటర్లలోనూ జోరు కనబర్చి డబుల్ ధమాకా మోగించాడు. పురుషుల 200 మీటర్ల బ్యాక్స్ట్రోక్లో పారిస్ ఒలింపిక్స్ చాంపియన్ హబర్ట్ (హంగేరి) పసిడి పతకం గెలిచాడు. 1 నిమిషం 53.19 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచాడు. పీటర్ కోట్జీ (1 నిమిషం 53.36 సెకన్లుబీ దక్షిణాఫ్రికా), యోహాన్ బ్రౌర్డ్ (1 నిమిషం 54.62 సెకన్లుబీ ఫ్రాన్స్) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. స్టార్ స్విమ్మర్ కేట్ డగ్లస్... అమెరికాకు ఐదో స్వర్ణం అందించింది. మహిళల 200 మీటర్ల బ్రెస్ట్స్ట్రోక్లో 2 నిమిషాల 18.50 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచింది. ఈ విభాగంలో ఇది రెండో అత్యుత్తమ టైమింగ్ కావడం విశేషం. చికునోవా (2 నిమిషాల 19.96 సెకన్లు) రజతం గెలుచుకోగా.. కైలెన్ కార్బెట్, అలీనా ముసుకా (2 నిమిషాల 23.52 సెకన్లు) ఒకే సమయంలో లక్ష్యాన్ని చేరి కాంస్యం దక్కించుకున్నారు. పురుషుల 4–200 ఫ్రీస్టయిల్ రిలేలో బ్రిటన్ జట్టు 6 నిమిషాల 59.84 సెకన్ల టైమింగ్తో స్వర్ణం పసిడి గెలుచుకుంది.

చైనా (7 నిమిషాల 0.91 సెకన్లు), ఆస్ట్రేలియా (7 నిమిషాల 0.98 సెకన్లు) వరుసగా రజత, కాంస్యాలు దక్కించుకున్నాయి. చైనాకు చెందిన 12 ఏళ్ల స్విమ్మర్ యూ జిడి ప్రపంచ చాంపియన్షిప్లో కాంస్య పతకంతో సత్తాచాటింది. మహిళల 4–200 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే విభాగంలో చైనా యూ జిడి కాంస్యం గెలుచుకుంది. ఆస్ట్రేలియా, అమెరికా బృందాలు వరుసగా స్వర్ణ, రజతాలు నెగ్గారు. 200 మీటర్ల బటర్ఫ్లై, 200 మీటర్ల మెడ్లీ వ్యక్తిగత విభాగాల్లోనూ యూ జిడి పతకానికి దగ్గరగా వచ్చింది.

నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతకానికి దూరమైంది. 400 మీటర్ల విభాగం యూ జిడి ఇంకా పోటీ పడాల్సి ఉంది. ఈ టోర్నీలో భారత స్విమ్మర్ల నిరాశజనక ప్రదర్శన ఆరో రోజు కూడా కొనసాగింది. పురుషుల 100 మీటర్ల బటర్ఫ్లై విభాగంలో రోహిత్ 47వ స్థానంతో సరిపెట్టుకున్నాడు.

# 13 ఏళ్ల తర్వాత స్వదేశీ కోచ్గా జమీల్



న్యూఢిల్లీ: భారత పురుషుల ఫుట్బాల్ జట్టుకు చాన్నాళ్ల తర్వాత స్వదేశీ కోచ్ను నియమించారు. అఖిల భారత ఫుట్బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) భారత్కు చెందిన ఖాలిద్ జమీల్కు జాతీయ జట్టు కోచింగ్ బాధ్యతలు అప్పగించింది. ఈ కోచ్ పదవి కోసం విదేశీ కోచ్లు స్టీఫెన్ కాన్స్టంటైన్, స్టీఫాన్ టర్కోవిచ్లు కూడా పోటీపడినప్పటికీ వీళ్లిద్దరిని వెనక్కినెట్టిన 48 ఏళ్ల జమీల్ భారత్ హెడ్ కోచ్గా నియమితులయ్యారు. 13 ఏళ్ల తర్వాత జాతీయ ఫుట్బాల్ జట్టుకు స్వదేశీ కోచ్ శిక్షణ ఇవ్వనున్నారు. చివరి సారిగా భారత్కే చెందిన సావియో మెడెరా 2011 నుంచి 2012 వరకు హెడ్ కోచ్గా వ్యవహరించారు. తాజా నియామకంపై ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే మాట్లాడుతూ 'ఐఎమ్ విజయన్ నేతృత్వంలోని టెక్నికల్ కమిటీ ముగ్గురితో కూడిన తుదిజాబితా నుంచి జమీల్ను ఎంపిక చేసింది. అయితే ఆయన పదవీ కాలాన్ని మాత్రం ఇంకా ఖరారు చేయలేదు. జమీల్ మూడేళ్ల గడువును ఆశిస్తున్నారు.

అయితే రెండేళ్లా లేదంటే మూడేళ్లా అనేది జట్టు ప్రదర్శన, ఆయన ఇచ్చే శిక్షణను బట్టి ఉంటుంది' అని అన్నారు. భారత మాజీ ఫుట్బాలర్ అయిన జమీల్ శిక్షణలో 2017లో ఐజ్వాల్ ఫుట్బాల్ క్లబ్ 'ఐ%-%లీగ్' టైటిల్ను సాధించింది. ప్రస్తుతం ఆయన ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో జంషెడ్పూర్ ఎఫ్సీ కోచ్గా ఉన్నారు. అయితే భారత కోచ్గా నియమితులైన జమీల్ పూర్తి స్థాయిలో టీమిండియా కోచ్గా పనిచేయాల్సి ఉంటుందని ఏఐఎఫ్ఎఫ్ అధ్యక్షుడు చౌబే స్పష్టం చేశారు. దీంతో ఐఎస్ఎల్ ఫ్రాంచైజీకి జమీల్ గుడ్బై చెప్పాల్సి ఉంది. గత కోచ్ మారట భారత జట్టు హెడ్ కోచ్గా ఉంటూనే, ఎఫ్సీ గోవా కోచ్గాను పనిచేశారు. స్పెయిన్కు చెందిన మనోలో గత నెల కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. టీమిండియా గత కొంతకాలంగా తక్కువ ర్యాంకు జట్లతోనూ ఓడిపోతుండటంతో ఇంకో ఏడాది పదవీకాలం మిగిలిండగానే కోచ్ తన పదవికి రాజీనామా చేశారు.

# సెమీస్కి చేరిన తరుణ్



మకావ్: సంచలన ప్రదర్శనతో దూసుకెళ్తున్న భారత షట్లర్, హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి... మకావ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సెమీ ఫైనల్కు చేరాడు. వరల్డ్ టూర్ సూపర్–300 టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 15వ ర్యాంకర్, టాప్ సీడ్ లీ చెక్ యు (హాంకాంగ్)పై ప్రిక్వార్టర్స్లో సంచలన విజయం సాధించిన తరుణ్... క్వార్టర్ ఫైనల్లోనూ అదే జోరు కనబర్చాడు. శుక్రవారం పురుషుల సింగిల్స్ క్వార్టర్స్లో ప్రపంచ 47వ ర్యాంకర్ తరుణ్ 21–12, 13–21, 21–18తో ప్రపంచ 87వ ర్యాంకర్ హు జె (చైనా)పై గెలిచి సెమీస్లో అడుగుపెట్టాడు. బీడబ్ల్యూఎఫ్ సూపర్–300 టోర్నీల్లో తరుణ్ సెమీస్కు చేరడం ఇదే తొలిసారి. ఈ ఏడాది ఫిబ్రవరిలో అతడు అత్యుత్తమంగా జర్మన్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ ఆడాడు. 75 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్ను సులువుగా గెలుచుకున్న 23 ఏళ్ల తరుణ్... రెండో గేమ్లో వెనుకబడ్డాడు. ఆ తర్వాత నిర్ణయాత్మక మూడో గేమ్ ఆరంభం నుంచి నువ్వానేనా అన్నట్లు సాగగా... కీలక దశలో పాయింట్లు సాధించిన తరుణ్ ముందంజ వేశాడు. మరో క్వార్టర్ ఫైనల్లో భారత్కే చెందిన కామన్వెల్త్ స్వర్ణ పతక విజేత లక్ష్యసేన్ 21–14, 18–21, 21–14తో జియాన్ చెన్ జూ (చైనా)పై విజయం సాధించాడు. 63 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో లక్ష్యసేన్ ఆధిక్యం కనబర్చాడు. నేడు జరగనున్న సెమీఫైనల్స్లో ఐదో సీడ్ అల్వీ ఫర్హాన్ (ఇండోనేసియా)తో లక్ష్యసేన్, జస్టిన్ హో (మలేసియా)తో తరుణ్ తలపడనున్నారు. పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి 14–21, 21–13, 20–22తో చూంగ్ హాన్ జియాన్–హైకల్ ముహమ్మద్ (మలేసియా) ద్వయం చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# పిసిబి - డబ్ల్యుసిఎల్ 2025 ఎఫెక్ట్..

## ఇక అక్కడ 'పాకిస్థాన్' పేరుపై బ్యాన్!

ప్రపంచ ఛాంపియన్షిప్ లెజెండ్స్లో టీమ్ఇండియా ఛాంపియన్స్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్తో ఇక క్రికెట్ ఆడకూడదని అభిమానుల నుంచి వచ్చిన విజ్ఞప్తితో భారత మాజీ క్రికెటర్లు బహిష్కరించిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్థాన్ పేరును ప్రైవేటు లీగుల్లో వాడేందుకు అనుమతిని రద్దు చేస్తూ పీసీబీ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ వినియోగించుకోవాలని అనుకుంటే మాత్రం బోర్డు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలంటూ పాక్ క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

"గత గురువారం జరిగిన బోర్డు సమావేశంలో చాలా విషయాలపై చర్చించాం. అందులో డబ్ల్యూసీఎల్ టోర్నీ కూడా ఉంది. పాక్తో భారత్ ఛాంపియన్స్ ఆడేందుకు నిరాకరించింది. ఇకనుంచి భవిష్యత్తులో ఇలాంటి టోర్నీల్లో పాకిస్థాన్ పేరుతో ఆడాలంటే అనుమతి తీసుకోవాల్సిందే. లేకపోతే ఆడేందుకు వీల్లేదు. ఒకవేళ ఏ లీగ్లోనైనా ఉపయోగిస్తే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పీసీబీకి మాత్రమే 'పాకిస్థాన్' పేరును వాడేందుకు హక్కు ఉంది" అని పీసీబీ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే డబ్ల్యూసీఎల్ ఫైనల్కు పాకిస్థాన్ ఛాంపియన్స్ చేరుకున్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాతో ఆడేందుకు ఆ జట్టుకు పీసీబీ అనుమతి ఇచ్చింది.

# క్రికెట్ బ్యాట్ పట్టనున్న మెస్సి



ముంబయి: అర్జెంటీనా దిగ్గజ ఫుట్బాలర్ లియోనెల్ మెస్సి క్రికెట్ మ్యాచ్ ఆడే అవకాశముంది. ఈ ఏడాది ముంబయిలో మెస్సితో మ్యాచ్ ఆడించేందుకు ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. అన్నీ అనుకున్నట్లు జరిగితే డిసెంబరు 14న వాంఖడే స్టేడియంలో సెవెన్ ఎ సైడ్ క్రికెట్ మ్యాచ్లో స్టార్ ఫుట్బాలర్ బరిలో దిగొచ్చు. మెస్సి జట్టుతో మహేంద్రసింగ్ ధోని లేదా విరాట్ కోహ్లి బృందం తలపడొచ్చు. సచిన్ తెందుల్కర్, రోహిత్శర్మతో సహా భారత తాజా, మాజీ ఆటగాళ్లు ఈ మ్యాచ్లో ఆడే అవకాశముంది. ఇందుకోసం ఓ ఈవెంట్ నిర్వహణ సంస్థ డిసెంబరు 14న వాంఖడే స్టేడియం కోసం ముంబయి క్రికెట్ సంఘం (ఎంసీఏ)ను సంప్రదించింది. మ్యాచ్ ఖరారయ్యాక నిర్వాహకులు పూర్తి షెడ్యూల్ను రూపొందిస్తారని ఎంసీఏ వర్గాలు తెలిపాయి. డిసెంబరు 13 నుంచి 15 వరకు భారత్లో పర్యటించే మెస్సి.. దిల్లీ, కోల్కతాకు వెళ్లే అవకాశముంది. 2011లో కోల్కతాలోని సాల్ట్ లేక్ స్టేడియంలో వెనిజువెలాతో స్నేహపూర్వక మ్యాచ్ కోసం మెస్సి తొలిసారిగా భారత్కు వచ్చాడు. 14 ఏళ్ల తర్వాత మరోసారి అతను భారత్కు రానున్నాడు.

# చైనా యువ స్విమ్మర్కి కాంస్యం



సింగపూర్: పన్నెండేళ్ల వయసుకే అంతర్జాతీయ స్థాయిలో అదరగొడుతున్న చైనా యువ స్విమ్మర్ యు జిడి.. ప్రపంచ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్లో బోణీ కొట్టింది. ఈ పోటీల్లో ఆమెకు కాంస్యం దక్కింది. 4ఐ200 మీటర్ల ఫ్రీస్టైల్ రిలే రేసులో మూడో స్థానం సాధించిన చైనా బృందంలో జిడి సభ్యురాలు. క్వాలిఫయింగ్లో పోటీ పడ్డ జిడి.. ఫైనల్లో బరిలోకి దిగలేదు. కానీ ఆమె జట్టు కాంస్యం గెలవడంతో తనకూ పతకం దక్కింది. 200 మీ. బటర్ఫ్లై, 200 మీ. వ్యక్తిగత మెడ్లీ రేసుల్లో జిడి త్రుటిలో పతకం చేజార్చుకుంది. ఈ రెండు రేసుల్లోనూ ఆమె నాలుగో స్థానంలో నిలిచింది. జిడి 400 మీ. వ్యక్తిగత మెడ్లీ రేసులో బరిలోకి దిగాల్సి ఉంది.

# ఫైనల్కు చేరిన లక్కీ



ఏథన్స్ (గ్రీస్): ప్రపంచ అండర్–17 రెజ్లింగ్ చాంపియన్షిప్లో భారత యువ రెజ్లర్ లక్కీ పసిడి పతకానికి అడుగు దూరంలో నిలిచాడు. పురుషుల ఫ్రీస్టయిల్ 110 కేజీల విభాగంలో లక్కీ ఫైనల్కు దూసుకెళ్లాడు. జపాన్, ఇరాన్కు చెందిన రెజ్లర్లపై విజయాలతో లక్కీ ముందంజ వేశాడు. జపాన్ రెజ్లర్ హంటో హయేషిపై టెక్నికల్ సూపీరియారిటీతో విజయం సాధించిన లక్కీ... తదుపరి రౌండ్లో 8–0తో ముర్తాజ్ బగ్దవడ్జె (జార్జియా)పై గెలుపొందాడు. ఇక హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో లక్కీ 15–7 పాయింట్ల తేడాతో ఇరాన్కు చెందిన అమీర్ హుసేన్పై నెగ్గాడు. 65 కేజీల విభాగంలో గౌరవ్ పూనియా తొలి రెండు రౌండ్లలో టెక్నికల్ సుపీరియారిటీతో విజయం సాధించినా... క్వార్టర్స్లో ఓడి ఇంటిబాట పట్టాడు.

## నార్త్ అమెరికాలో 'వార్ 2' సంచలనం

వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రాబోతోన్న 'వార్ 2' చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి ఉన్న భారీ హైప్, క్రేజ్‌ని చాటేలా ప్రీ సేల్స్ జరుగుతున్నాయి. 'వార్ 2' సినిమాకు సంబంధించి నార్త్ అమెరికాలో ఇప్పటికే $100కె డాలర్లు క్రాస్ అయింది. ప్రీ సేల్స్‌తోనే 'వార్ 2' సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఉత్తర అమెరికా మార్కెట్లో యుఎస్‌డి 100, 000 ముందస్తు టిక్కెట్ల అమ్మకాలను దాటిన అత్యంత వేగవంతమైన భారతీయ చిత్రంగా 'వార్ 2' నిలిచింది. కేవలం ఏడు గంటల్లోనే ఈ ఘనతను 'వార్ 2' సాధించింది. హృతిక్ రోషన్–ఎన్టీఆర్ క్రేజ్‌కు ఇదే నిదర్శనం అని చెప్పుకోవచ్చు. ఇక ఇదే మైలురాయిని చేరుకోవడానికి ఎన్టీఆర్ 'దేవర' చిత్రానికి 11 గంటల 37 నిమిషాలు పట్టింది. అయితే ఇప్పుడు మళ్లీ వార్ 2తో ఎన్టీఆర్ తన రికార్డును తానే తిరగరాశారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన 'వార్ 2'లో కియారా అద్వానీ కథానాయికగా నటించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన 'ఊపిరి ఊయలలాగా' అనే పాట సోషల్ మీడియాని ఊపేస్తోంది. ఇక ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో 'వార్ 2' భారీ ఎత్తున విడుదల కాబోతోంది.



## అందరూ కలిసి చూడదగ్గ ఎంటర్‌టైనర్ 'బకాసుర రెస్టారెంట్'

వినోదంతో పాటు ఎమోషన్‌ను మేళవించి.. ప్రేక్షకులను రెండున్నర గంటలు ఎంటర్‌టైన్ చేయడమే ధ్యేయంగా రూపొందిన చిత్రం 'బకాసుర రెస్టారెంట్' ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబుతోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.



కృష్ణభగవాన్ ,షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్,ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమౌతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈవేడుకకు హీరో సుధీర్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా నిర్మాత జనార్థన్ మాట్లాడుతూ '' ఈ సినిమాకు కథే హీరో.. మంచి కథను దర్శకుడు చాలా బాగా తెరకెక్కించాడు... నటుడు ప్రవీణ్, వైవా హర్ష.. ఇలా అందరం కలిసి బకాసుర రెస్టారెంట్‌లో మంచి డిష్‌ను ప్రిపేర్ చేశాం. అందరికి మా డిష్. అంటే మా సినిమా నచ్చుతుందని అనుకుంటున్నాను. మా సినిమాను దిల్ రాజు బ్యానర్ ఎస్‌వీ ద్వారా విడుదల చేస్తున్నాం '' అన్నారు.

## బాధ్యతగా మంచి సినిమాలు చేస్తాం

ప్రతిష్టాత్మక 71 జాతీయ అవార్డ్స్ లో "బేబి" సినిమా రెండు నేషనల్ అవార్డ్స్ గెల్చుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్ గా సాయి రాజేశ్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ గా పీవీఎన్ ఎస్ రోహిత్(ప్రేమిస్తున్నా పాటకు) అవార్డ్ గెల్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు హైదరాబాద్ లో "బేబి" మూవీ టీమ్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చిత్ర యూనిట్ పాల్గొని జాతీయ అవార్డ్స్ పొందిన సంతోషాన్ని షేర్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హీరో ఆనంద్ దేవరకొండ



మాట్లాడుతూ – బేబి సినిమాకు టీమ్ మొత్తం ప్రాణం పెట్టి పనిచేశారు. అందుకే రెండేళ్లయినా సినిమా గురించి మాట్లాడుకుంటున్నాం. నా సినిమా పోస్టర్ మీద నేషనల్ అవార్డ్ విన్నర్ అనే పేరు చూడటం కల నెరవేరిన ఫీలింగ్ కలిగిస్తోంది. డైరెక్టర్ సాయి రాజేశ్ గారు కలర్ ఫొటో తర్వాత మళ్లీ బేబి మూవీకి నేషనల్ అవార్డ్ గెల్చుకున్నారు. రెండు నేషనల్ అవార్డ్స్ గెల్చుకున్న డైరెక్టర్ గా గౌరవం పొందారు. ఆయన నెక్స్ట్ చేయబోయే ప్రతి సినిమాకు ఈ మూవీ చేస్తున్నది నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ అని చెప్పుకోవాలి. ఇది గొప్ప గౌరవం. బేబి సినిమాను ఎంతగానో నమ్మారు నిర్మాత ఎస్ కేఎన్. ఈ మూవీని ప్రమోషన్ చేసిన విధానం ఎన్నో సినిమాలకు క్లాసిక్ ఎగ్జాంపుల్ అయ్యింది. మేము స్టార్స్ కాకున్నా బేబి సినిమా ప్రమోషన్ కు ఏ కాలేజ్ కు వెళ్లినా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చేది. బేబి మూవీని అద్భుతంగా మార్కెటింగ్ చేశారు. బేబి ప్రీమియర్స్ తర్వాత ఇది కల్ట్ బ్లాక్ బస్టర్ అని ఎస్ కేఎన్ అన్న మైక్ విసిరేశారు. ఆయన అన్నట్లే ఈ సినిమా మా అందరికీ పేరు తీసుకొచ్చింది. రెండేళ్ల తర్వాత ఇప్పుడు దేశంలోనే పెద్ద అవార్డ్ నేషనల్ అవార్డ్ గెల్చుకోవడం ఆనందంగా ఉంది. విరాజ్, విజయ్ బుల్గానిన్ ను మిస్ అవుతున్నాం. మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. అన్నారు.



## 'ఓజీ' మొదటి గీతం విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శక్తివంతమైన పాత్ర ఓజాస్ గంభీరగా అలరించనున్న చిత్రం 'ఓజీ'. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియుల్లో ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఓజీ' చిత్రం నుంచి మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్' విడుదలైంది. ఈ గీతం నిజంగానే ఓ అగ్ని తుఫానులా ఉంది. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఓజీ' చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ భీకరమైన గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక మోహన్, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాకుడిగా రవి కె చంద్రన్, ఎడిటర్ గా నవీన్ నూలి వ్యవహరిస్తున్నారు.

తమన్ స్వరపరిచిన 'ఫైర్ స్టార్మ్' గీతం రోమాలు నిక్కబొడుచుకునేలా చేస్తోంది. ఓజాస్ గంభీర పాత్ర ఏ స్థాయిలో ఉండబోతుందో తెలిపేలా తమన్ సంగీతం ఎంతో పవర్ ఫుల్ గా ఉంది. అదిరిపోయే ఎలక్ట్రానిక్ బీట్స్, భారీతనం, రా ఇంటెన్సిటీని మిళితం చేస్తూ సాగిన ఈ గీతం అగ్ని తుఫానుని తలపిస్తోంది. పవన్ కళ్యాణ్ యొక్క వ్యక్తిత్వానికి నివాళి అన్నట్టుగా ధైర్యంతో నిండిన ఈ పాట సాహిత్యం కూడా అద్భుతంగా ఉంది. ప్రముఖ నటుడు శింబు ఈ పాటకు తన శక్తివంతమైన గాత్రాన్ని అందించారు. ఉద్వేగం, ఉత్సాహంతో నిండిన ఆయన స్వరం.. ఈ పాటను మరోస్థాయికి తీసుకొనివెళ్ళింది.

'ఓజీ' ఫీవర్‌కి ఒక అద్భుతమైన ఆరంభం

'ఫైర్ స్టార్మ్' గీతం 'ఓజీ' సినిమా ప్రమోషన్ కు అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ ట్రాక్‌ను అభిమానులు 'బ్యాంగర్' మరియు 'సంగీత తుఫాను'గా అభివర్ణిస్తున్నారు. థియేటర్లలో అభిమానులు ఉత్సాహంతో ఈలలు వేసేలా ఫైర్ స్టార్మ్ గీతం యొక్క సంగీతం, సాహిత్యం ఉన్నాయి.

విడుదలైన క్షణం నుండే సామజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టిస్తోంది 'ఫైర్ స్టార్మ్' గీతం. రీల్స్, ఫ్యాన్ ఎడిట్స్, మాస్ సెలబ్రేషన్స్ తో సోషల్ మీడియా దద్దరిల్లిపోతోంది.

'ఓజీ' ఫీవర్‌లో పవర్ స్టార్ అభిమానులు

సినిమాలోని గ్యాంగ్‌స్టర్ వైబ్ కి అద్దంపట్టేలా ఉన్న 'ఫైర్ స్టార్మ్' గీతంపై పవన్ కళ్యాణ్ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. హాలీవుడ్ స్థాయిలో సంగీతం ఉందని ప్రశంసిస్తున్నారు. తమన్ ఇప్పటివరకు స్వరపరిచిన అత్యుత్తమ గీతాలలో ఒకటిగా దీనిని అభివర్ణిస్తున్నారు.

## అభిమానుల కళ్ళల్లో ఆనందాన్ని చూసేలా 'కింగ్‌డమ్'

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన 'కింగ్‌డమ్' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ భారీ వసూళ్లను రాబడుతోంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ జూలై 31వ తేదీన విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకులను మెప్పు పొందుతోంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా.. వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. 'కింగ్‌డమ్' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న విశేష స్పందన నేపథ్యంలో.. తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన విజయ్ దేవరకొండ, పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

కింగ్‌డమ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే ఏమనిపిస్తుంది?

చాలా చాలా సంతోషంగా ఉంది. కేవలం తెలుగు రాష్ట్రాలలో మాత్రమే కాకుండా.. ఇతర రాష్ట్రాలలో, ఓవర్సీస్ లో విశేష స్పందన లభిస్తుంది. ముఖ్యంగా మలయాళంలో ఈ స్థాయి స్పందన ఊహించలేదు. మలయాళ వెర్షన్ విడుదల చేయకపోయినా.. అక్కడి ప్రేక్షకులు ఇంతటి ప్రేమ చూపించడం చాలా ఆనందంగా ఉంది.

ఇంతటి విజయం దక్కడంపై మీ స్పందన ఏంటి?

కెరీర్ ప్రారంభంలో సినిమా హిట్ అయితే సెలబ్రేట్ చేసుకోవాలనే ఆలోచన ఉండదు. ఎందుకంటే ఒక సినిమా హిట్ అయితే ఇంకో సినిమా చేసే అవకాశం వస్తుందని ఆశ ఉంటుంది. పెళ్లి చూపులు హిట్ అయినప్పుడు.. ఇంకొన్ని అవకాశాలు వస్తాయని ఆనందపడ్డాను. కానీ, ఇప్పుడు అలా కాదు. సినిమా హిట్ అయితే ఆనందం కంటే కూడా మరిన్ని



మంచి సినిమాలు చేయాలనే బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరికీ సినిమా విడుదలకు ముందు ఎంతో కొంత ఒత్తిడి ఉంటుంది. కింగ్‌డమ్ విడుదలకు ముందు మాక్కూడా అలాంటి ఒత్తిడి ఉంది. ఎప్పుడైతే మొదటి షో పూర్తయ్యి, పాజిటివ్ వచ్చిందో.. అప్పుడు చాలా సంతోషం కలిగింది.

దర్శకుడు గౌతమ్ తిన్ననూరి గురించి?

గౌతమ్ కుటుంబ బంధాలను, ఎమోషన్స్ ని డీల్ చేసే విధానం నాకు ఇష్టం. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామా అనే ఐడియా గౌతమ్ చెప్పినప్పుడు నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. జెర్సీ లాంటి ఎమోషనల్ జర్నీలో కూడా మనకు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. గౌతమ్ కి ప్రతి విషయం మీద పట్టు ఉంటుంది. హీరో పాత్ర, షాట్ కంపోజిషన్, మ్యూజిక్ ఇలా ప్రతిదాని మీద ఎంతో శ్రద్ధ తీసుకుంటాడు. కింగ్‌డమ్ కోసం ఆసక్తికర కథనం రాశాడు. ఇందులో ఏదో యాక్షన్ సన్నివేశం పెట్టాలి కదా అన్నట్టుగా ఎక్కడా పెట్టలేదు. దాని చుట్టూ బలమైన ఎమోషన్ ఉండేలా చూసుకున్నాడు.

## 'మిత్ర మండలి' నుంచి రెండవ గీతం

ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా.విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్. ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేం దర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'కత్తందుకో జానకి' గీతం ప్రేక్షకులను విశేషంగా



ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతంగా 'స్వేచ్ఛ స్టాండు' విడుదలైంది. 'మిత్ర మండలి' నుంచి మొదటి గీతంగా విడుదలైన 'కత్తందుకో జానకి' అందరూ సరదాగా పాడుకునేలా ఉండి, సోషల్ మీడియాలో ఒక ఊపు ఊపింది. ఇప్పుడు రెండవ గీతంగా వచ్చిన 'స్వేచ్ఛ స్టాండు' కూడా అంతే సరదాగా ఉంది. ఆర్.ఆర్. ధృవన్ స్వరపరిచిన ఈ పాటకు ఆర్.ఆర్. ధృవన్, విజయేందర్ ఎస్ సంయుక్తంగా సాహిత్యం అందించారు. తేలికైన ఇంగ్లీష్ పదాలతో సరదా సరదాగా ఈ గీత రచన ఉంది. 'వై దిస్ కొలవెరి' శైలిలో సాగిన 'స్వేచ్ఛ స్టాండు' గీతం.. ఆ పాట శైలిలోనే సోషల్ మీడియాలో సంచలనం సృష్టించేలా ఉంది.

## 'మదరాసి' సెలవిక కన్నమ్మా రిలీజ్



వెరీ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ ఇద్దరూ తొలిసారి కలిసి చేస్తున్న సినిమా మదరాసి. అద్భుతమైన థ్రిల్‌తో పాటు మాస్ ఎంటర్టైనర్స్‌కి కొత్త డైమెన్షన్ ఇచ్చేలా ఈ సినిమా తెరకెక్కుతోంది. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. టాలెంటెడ్ హీరోయిన్ రుక్మిణీ వసంత ఇందులో హీరోయిన్‌గా నటిస్తోంది. శివకార్తికేయన్ పుట్టినరోజున విడుదలైన టైటిల్ గ్లిమ్స్ భారీ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రానికి రాకింగ్ స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ కంపోజ్ చేశాడు. ఫస్ట్ సింగిల్ సెలవిక కన్నమ్మాతో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. టీజర్ యాక్షన్ ప్యాక్డ్‌గా ఉండగా, ఈ పాట మాత్రం వెరీ డిఫరెంట్‌గా వుంది. లవ్ ఫెయిల్యూర్ సాంగ్ అయినప్పటికీ, డ్యాన్స్ తో ప్రజెంట్ చేయడం ఆకట్టుకుంది. అనిరుధ్ కంపోజిషన్ డిఫరెంట్ వైబ్ ని క్రియేట్ చేసింది. శ్రీనివాస మౌళి లిరిక్స్ మరింతగా ఆకట్టుకున్నాయి. ధనుంజయ్ సీపాన వోకల్స్, గ్రూవీ మ్యూజిక్, శివకార్తికేయన్ ఎఫర్ట్‌లెస్ స్క్రీన్ ప్రెజెన్స్ ఇవన్నీ కలసి బ్రేకప్ జెనరేషన్‌కి ఇది లవ్ ఫెయిల్యూర్ యాంథమ్ గా మారిపోయింది.

## 'త్రిబాణధారి బార్బరిక్' నుంచి ఉదయభాను

వెర్సటైల్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. కొత్త పాయింట్, కాన్సెప్ట్‌తో రాబోతోన్న ఈ చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యులాయిడ్ బ్యానర్‌పై విజయ్‌పాల్ రెడ్డి అడిదాల నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు ఇప్పటికే ప్రేక్షకులను అలరించాయి. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఓ మాస్ నంబర్‌ను వదిలారు. ఈ స్పెషల్ సాంగ్‌లో ఉదయ భాను అందరినీ ఆకట్టుకున్నారు. "ఇస్కితడి ఉస్కితడి" అంటూ సాగే ఈ పాటను రఘు రామ్ రచించారు. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన ఈ పాట అందులోనూ ఉత్సాహాన్ని నింపేలా ఉంది. ఇంఫ్యూజన్ బ్యాండ్ ఇచ్చిన బాణీకి బీ, సీ సెంటర్లు ఊగిపోయేలా ఉన్నాయి. ఇక ఇందులో ఉదయ భాను స్టెప్పులు స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఇప్పటి వరకు వదిలిన 'నీ వల్లే నీ వల్లే', అనగనగా కథలా, బార్బరిక్ థీమ్ సాంగ్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తయ్యాయి. రిలీజ్ కోసం చిత్రయూనిట్ ప్రమోషన్ కార్యక్రమాల్ని నిర్వహిస్తోంది.



## సెప్టెంబర్ 12న "లిటిల్ హార్ట్స్"



"90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90 మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరిం చారు. ఈ సినిమా రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేశారు. "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విడుదల చేసిన ప్రోమోలో తండ్రీ కొడుకులుగా మౌళి తనూజ్, రాజీవ్ కనకాల నటించిన సరదా సన్నివేశం ఆకట్టుకుంటోంది. ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్ టైన్ మెంట్ తో రూపొందించిన ఈ సినిమా కంటెంట్ నచ్చి ప్రముఖ నిర్మాతలు బన్నీవాస్, వంశీ నందిపాటి "లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.